
ఆంధ్రసచిత్రవారపత్రిక

2-2-68






తప్పక చూడండి
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
బ్రహ్మచారి
నిర్మాత:
ఎ.వి.సుబ్బారావు
దర్శకుడు:
తాతినేని రామారావు
నవయుగ
NVKR
STUDIO

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 255/- విలువగల 'ఎస్కార్ట్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు



రు. 25/- వంతున వాయిదాలపై చెల్లించి పొందండి. మిలిటరీ పర్సనల్‌కు ప్రత్యేకమైన తగ్గింపు గలదు. నేడే వ్రాయండి.

JAPAN AGENCIES, (AP-77)
Post Box 1194, Delhi-6.

6 నెలలు ఉచిత బహుమతి



స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ చీరెలు. సరికొత్త ఆకర్షణీయ మైన నమూనాలలోను రంగులలోను యీ ఋతువుకు తగినట్లు మావద్ద గల పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 శిల్క్స్-చీరె రు. 11లు; 2 రు. 20లు; 3 కి రు. 28లు; 4 రు. 36/- రెండు లేక అంతకు పై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (APW-22)
P. B. 1408, Delhi-6.

అకాల మరణం ఎందుకు దీర్ఘకాలం జీవించండి?

మీరు బలహీనత, కీళ్ళనొప్పులు, నరాలదౌర్బల్యం, రక్తహీనతతో బాధపడుతున్నారా? శరీర పాటవం పోగొట్టుకున్నారా? బరువు తగ్గిపోతున్నట్లు, అతి అలసట, మానసికంగా అలసిపోయినట్లు, ఊంచుకు పోయినకళ్లు, ముడతలు పడ్డ ముఖం, పాలిపోయిన వర్చస్సుతో సగం చచ్చిపోయినట్లు, సగం జీవించియున్నట్లు మీకు అనిపిస్తున్నదా? శీఘ్రంగా వయస్సు పైబడుతున్నదా? జుట్టు తెల్లబడుతున్నదా? మీరు అజీర్ణం, మలబద్ధం, నిద్రలేమితో బాధపడుతూ యవ్వనపు చైతన్యం, చురుకు కోల్పోయి యుండవచ్చు.

అయితే జీవితంతో ఆటలాడి మీ ఆరోగ్యాన్ని ఉపేక్షచెయ్యకండి. "సుదీర్ఘ జీవితము యొక్క రహస్యము" అనే నవీనమైన ఉచిత పుస్తకానికి వెంటనే వ్రాయండి. ఇది మీకు తోడ్పడి మీ అనారోగ్యాల నన్నిటిని వదిల్చి నిర్దుష్టమైన ఆరోగ్య జీవితాన్ని తిరిగి పొందటానికి, పూర్వీకులవలె నిండు యవనత్వాలను, చైతన్యాన్ని పొందేందుకు మీకు దారిచూపుతుంది. నేడే వ్రాయండి.

BARRYS RESEARCH LABORATORIES
(A.S) Post Box No. 483 CALCUTTA-4

ఉత్తరాలు

'మూడుముళ్లు' సీరియల్ నవల రచయిత్రి శ్రీమతి అచ్యుతవల్లి పంపిన ఫోటో జీవిత వివరాలని దిగువ ప్రచురిస్తున్నాము
—సం॥

'చాల రోజులుగా కథానికలు వ్రాయుచున్నాను. అవి అన్నీ భారతి, పత్రిక, ప్రభ, జగతి మొదలగు పత్రికలలో ప్రచురింపబడినవి. అవి అన్నీ అయిదారు సంపుటాలుగా వివిధ ప్రచురణ సంస్థలచే ప్రచురించబడినవి. 'వర్షం వచ్చినరోజు,' అన్న కథానిక మొందర, ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడి, తర్వాత నాలుగు దక్షిణ భాషల్లోనికి హిందీలోనికి, అనువాదం కాబడినది. మూడు ముళ్ళు అనే నవల, నా తొలిప్రయత్నం. రచనాభిలాష నా మాతామహుల ఇంటనించి సంక్రమించింది. నా మాతామహులు కీ. శే. శ్రీ యం. వి. వి. కె. రంగాచార్యులుగారు (అడ్వొకేటు) చాలా వేదాంత గ్రంథములు ఇంగ్లీసులో రచించి ప్రచు



రించినారు. చిన్నప్పట్నుంచి, వారింట (కాకినాడలో) పెరగటంవల్లనించి, ఏవో చదువుకోవటం, వ్రాయుటం అలవాటు అయినది. 1964 జూన్ నెలలో శ్రీ జి. రాఘవాచార్యగారితో వివాహం జరిగినది. వారి వుద్యోగమువలన, ప్రస్తుతం శ్రీకాకుళంలో వుంటున్నాము. తొలి కథానిక 'జగతి'లో, తొలి వ్యాసము, ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురణ జరిగినది. రచయితలలో నాకు శ్రీమతి మాలతీ చందూర్ రచనలు, రచయితలలో స్వర్గీయ బుచ్చిబాబుగారి రచనలు మిక్కిలి ఇష్టము. నాకు సంస్కృతం, ఇంగ్లీష్, హిందీ భాషలు చదువుకోవటం వచ్చును.'

ప్రత్యేక సంచిక

నిర్మొహమాటంగా నా మనసులోని అభిప్రాయాన్ని నేను చెప్పేస్తున్నందుకు, మీరు నన్ను మెచ్చుకుంటారో, లేక మీరు నొచ్చుకుంటారో గాని, నేను నిజం వ్రాసేస్తున్నాను. ఈసారి ఆంధ్ర పత్రిక సంక్రాంతి సంచిక ఆశించినంత ఆకర్షణీయంగా లేదు. 'ప్రత్యేకత' అసలే లేదు. అందుకనేనేమో కవర్ పేజీ మీద 'సంక్రాంతి ప్రత్యేక సంచిక' అనిగాక 'సంక్రాంతి సంచిక' అని మాత్రమే అన్నారు. ఇదే సంచికలో బాలట్ పత్రంలో 'హాస్యకట' అనికూడా ఉండి ఉంటే బాగుండేది. గత (12—1—68) సంచికలో 'సంక్రాంతి ప్రత్యేక సంచిక'లో ఇంకా ఎన్నో ఇతర ఆకర్షణలుంటాయని అనికూడ మమ్మల్ని నిరాశపరిచారు.

ఎస్. వి. ఎస్. ఎన్. మూర్తి (బరంపురం)

కథలు

'చెట్టునీడ' కథ చాలా బాగుంది. ఆడది సీరియల్ కూడా ముగింపు చాలా బాగుంది. రచయిత్రి రామలక్ష్మి గారికి నా కృతజ్ఞతలు తెలుపండి. ముందు ముందు ఇటువంటి రచనలే వారి కలం నుండి వస్తాయని ఆశిస్తున్నాను.

యస్. వెంకటేశ్వరరావు (ద్రాక్షారామం)

* * *

12—1—68 వ తేది పత్రికలోని కథలు చాలా బాగున్నవి. ఇటువంటి కథలు ప్రచురించిన మీకు కృతజ్ఞతలు. 'ప్లాటినమ్' అను కథ ప్రత్యేకము ప్రశంసించదగినది. అయితే, ఈ సంచికలో హిందీ వ్యతిరేక ఆందోళనలను గురించిన నివేదికలో కొన్ని పొరపాట్లున్నవని మా అన్నయ్య, (బి. ఎస్.సి.) వంటి విద్యార్థులు అంటున్నారు నిజమేనా? ఆ గొడవ నా కెందుకు గానీ, కథలు మాత్రము చాలా బాగున్నవి.

వి. వెంకటసుబ్బలక్ష్మి (మద్రాసు.)

* * *

సంక్రాంతి (19—1—68) పత్రికలో వెలువడిన కథలన్నీ ఉత్తమంగా ఉన్నాయి. క్రొత్త సీరియల్ నూతనోత్సాహాన్ని కలుగచేస్తోంది. ముఖ్యంగా ఎర్రంశెట్టి వరలక్ష్మిగారు వ్రాసిన 'శృతి మించిన అపశృతి' కొంచెం వాస్తవానికి దూరంగా ఉన్నా మొత్తం మీద బావుంది. 'పేను తెలుపని కార్టూనిస్టు గారి 'మై ఫెయిర్ లేడీ' చక్కగా ఉంది. ఉన్నదాంట్లోనే పండుగ సంబరాన్ని నింపుకొచ్చిన మీ పత్రికే మాకు సంక్రాంతి కానుకగా అందిచ్చిన మీకు ధన్యవాదాలు.

యర్రంసెట్టి అమృతవల్లి (మచిలీపట్నం)

* * *


12—1—68 తేది సంచికలో ప్రచురింపబడిన "ప్లాటినమ్" ఎంతో బాగుంది. పేరుకి కథకు అక్షరాల సరిపోయింది. 'మాలతి'లాగ ప్రవర్తించిన వారు నాకు యిద్దరు ముగ్గురు తటస్థపడ్డారు. కథ వాస్తవానికి చాలా దగ్గరగా వుంది.

నీలగిరిరావు (హైదరాబాదు)

ఫాష్యన్లు


పలురకాలు చీరకట్టు విధానాలని వనితలకు బొమ్మలతో మీరు సంక్రాంతి పత్రికలో స్త్రీలు ఒక సొంపుగా వుంది. నేటి స్త్రీలు ఆభరణాలు వలనే స్త్రీలు చూచుటకు అందముగా వుంటారు అనుకోవడము కన్నా వివిధ రీతులలో చీరలు కట్టుకుంటే ఆభరణాలు లేకపోయినా ఎంతో సొంపుగా

ఆఫీసుకు ఆకర్షణ!




ఖీరావారి ఆఫీసు ఫర్నిచరు పెట్టుకొంటే మీ ఆఫీసు చూడ ముచ్చటగా ఉంటుంది. అక్కడ పని కూడ చురుకుగా జరుగుతుంది. పనిచేసుకొనుటలో ఎంతో అనువుగా ఉండేలా ప్రత్యేకమైన డిజైనులలో తయారైన యీ అందమైన ఫర్నిచరు, ఆఫీసులకు ఆకర్షణా, ఘనతా చేకూరుస్తుంది! అందుకనే నేడు ఆధునికమైన ఆఫీసు ఫర్నిచరు కావాలనే వారు ఖీరా ఫర్నిచరునే కొంటారు!

జూనియర్ ఎగ్జిక్యూటివులకు



అన్ని డెస్కులూ, టేబుల్లు హార్డ్ బోర్డ్ లేక ఆకర్షణీయమైన లేమినేటెడ్ పపరి భాగములు కలిగి లభిస్తున్నాయి.

అసిస్టెంటులకు మరియు టైపిస్టులకు




Khira

ఖీరా స్టీల్ వర్క్సు
ప్రైవేట్ లిమిటెడ్
స్వామి వివేకానంద రోడ్,
హౌరా బ్రిడ్జ్, కొలకాతా

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్‌సాల్
చికిత్సను పొందండి
— శస్త్రచికిత్స
అవసరం లేదు!

DOL-327 TEL

SPECIAL TREATMENT
Licenced under M. & T. P.
Act — Rule (83)
వీర్యస్తంభనము:- దౌర్బల్యం అవి తుంచి బలం పుష్టి కల్గించి, శీఘ్ర స్ఖలనం పోవుటకు పాలతో సేవించే TONIC PILLS.
1 సీసా రూ. 22/- పైకం పంపాలి.
డా. రత్నం సన్స్, (Estd 1904)
అజంపురా రైల్వే వంతెన వద్ద,
New Malakpet,
హైదరాబాద్ — 36 ఆం. ప్ర.

రు. 20 కి గడియారం పొందండి

మాచే క్రొత్తగా కనిపెట్ట బడిన స్కీము ద్వారా రు. 147 విలువగల మా రోమర్ పాపులర్ వాచీ రు. 20 లకే పొందండి
నేడే మీ ఆర్డరు పంపండి.
Romer Agencies, (AP 15)
Box 1441, DELHI-6.


బంగారు రేకు కవచంగు వేయబడిన
అతిత్త
నగలు
ధరించండి
లలిత గోల్డు కవరింగ్ వర్క్సు, బిజినెస్
గొలకలపూడి (అం.) • మచిలీపట్నం. 2.

ఉత్తరాలు

కనులకు ఎదుటవారికి ఎంతో ఉత్కృష్టమైయమంగా వుంటారు. ఫాషన్ల అను పేరుతో మీరు ఉంచుతున్న బొమ్మలను వేసినందుకు మీకు మా కృతజ్ఞత. ముఖచిత్రము సంక్రాంతి సంరంభం చూడ ముచ్చటగా వుంది.

మరిసెట్ల నాగేశ్వరరావు (పిఠాపురం).

పై వారం!
ఆకలి
గ్రహణం
★
రష్యన్ ఛలోక్తులు
చేతి కర్చులు
ఇతర ఆకర్షణలు!

ప్రపంచంలో అత్యద్భుతమైన
హోమ్ సినిమా ప్రొజెక్టరు


మీ అభిమాన సినితారలు సహజంగా సినిమాలోవలె తెరపై కదులుచూ, నృత్యంచేస్తూ సజీవంగా, ప్రేమ, హాస్య, పోరాట నటనచేయుట మీ ఇంటియందేనూవి ఆనందించండి. లేక ప్రదర్శనముల, నంతలంచు దీని సహాయంతో డబ్బు గడించండి. ఎ/సి లేక డి/సి కరెంటుతో లేక బ్యాటరి టార్చితో పనిచేయుటకు వీలుగా తయారైసిద్ధంగావుంది. మీకు తృప్తినిచ్చేవిషయంలో మా పూచీ ఇస్తాం. సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ ధర: రు 45. 6'×5' స్క్రీన్‌ఫిలిం 100 అ. ఉపకరణాలు ఉచితం. పోస్టేజి రు. 5. అదన ఫిలింరీలు రు. 10 చాలమంది కోరుచున్నారు—నేడే ఆర్డరు చేయండి.
Hollywood Cinema Corporation,
2194, Kalyanpura, (AP-) Delhi-6.

Pratap-HCC-9 68

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 2—2—'68
శ్రీప్లవంగనామ సం॥ మాఘమాః శుద్ధ చవితి
సంపుటము : 60 సంచిక : 22

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
6, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : అసాధ్యుడు లో
కె. ఆర్. విజయ


కాంగ్రెసు కార్యాచరణ సంఘం సభ్యుల జాబితా నుంచి మా పేర్లు తీసివేసింది మేము మిమ్మల్ని బలపరచడం వల్లేనా?
కాంగ్రెస్ కార్యాచరణ సంఘం సభ్యుల జాబితా
వీరే కామ్రేడ్ మావో!
కేరళ
మావో సూక్తుల
ఈ మందుతో బాటు ఆహార నియమాన్ని కూడా పాటించాలి తెలుసా?
విలువ తగ్గింపు
ఆహార నియమం
చర్చ...
ఎన్నిక సంబంధాలు
కమ్యూనిస్టులు
డి.ఎం.కె
కార్మికుల అలజడి
... అదుకు ఫలితం

ప్రభుత్వరంగం పరిస్థితి

వామపక్ష కాంగ్రెసునాయకుడు శ్రీ కె. డి. మాలవీయాని 'రాంచీ' హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్' (రష్యా కట్టి ఇచ్చినది) కి అధ్యక్షుడుగా వేస్తారనే వార్త వచ్చింది. కొన్ని విషయాలు గమనించాలి— శ్రీ మాలవీయాకి ప్రస్తుతం ఉద్యోగం ఏమీ లేదు. ఢిల్లీలో కూర్చుని శ్రీమతి గాంధీకి ఎదురుగ పనిచేస్తున్నాడు; ఈయన శ్రీ కామరాజు చెడు సావాసాలలో ఒకరు; ఈయన రాజకీయవేత్త, పరిపాలనా దక్షతకల వ్యక్తి కాదు.

శ్రీ మాలవీయా ప్రస్తుతం శాసనసభ సభ్యులుకూడా కాదు. 250 రూ. కోట్ల కంపెనీ చేతపడితే ఎంతో పలుకుబడి వస్తుంది. శ్రీకృష్ణమీనన్ రకం రాజకీయ వాది కాబట్టి రష్యాతో బాగానే పడుతుంది.

అయితే, 'నూనె' శాఖమంత్రిగా శ్రీ మాలవీయా కీర్తి అంత గొప్పగా లేదు. మనవుడి. బరవుని కర్మాగారాలపెట్టవాల ఎన్నికలో పొరపాట్లు చేశారు కొచిన్ లోని ఫిలిప్స్ రిఫయినరీ విషయంలోనూ సరయిన వప్పందం కుదర్చలేదు. ఇక కార్మిక సంబంధాల సంగతి—ఆయన బెంగాలు కార్మికమంత్రిని మించిపోవచ్చు. ఇటువంటి వ్యక్తి ఒక ప్రభుత్వరంగం కంపెనీ ఆధిపత్యం వహిస్తే చాలా ప్రమాదాలు రావచ్చు.

3000 మంది పనిని 21000 మంది

దుర్గాపూర్ ఉక్కుమిల్లు సంగతి చూస్తే కొన్ని విషయాలు తెలుస్తాయి. దీని తయారీ – శక్తి 16 లక్షల టన్నులు. 10 లక్షల తయారీకే దానిలో 21000 మంది పనివారు ఉన్నారు. జపానులో ఇదేరకం మిల్లుకి 4000కి పయిన ఉండరు. యూనియన్ వప్పందం ప్రకారం కార్మికులకి 30 రోజుల పనికి 40 రోజుల వేతనాలువస్తాయి. ఇక 'నిదానపు సమ్మె'వలన ప్రస్తుతం 6, 7 లక్షల టన్నులుమాత్రమే తయారీచేస్తోంది' ఈ మిల్లు. అంటే అసలే 21000 మంది 3000 మంది పనిచేస్తున్నారన్నమాట !

ఇంకా 1000 మంది!

ఇంకా ఉంది దీనికథ. 16 లక్షల టన్నులకి పెంచిన తయారీ – శక్తి అమలుపరచటానికి కార్మిక కల్లోలాలు అడ్డువస్తున్నాయి. యూనియన్ నాయకులు కార్మిక సిబ్బందికి మరొక 10,000 మందిని చేర్చమంటున్నారు. బెంగాలు యు. ఎఫ్. ప్రభుత్వం ఈ అల్లరులవెనుక ఉందని వేరే చెప్పనవసరంలేదు.

రూర్కేలా మిల్లు పరిస్థితి ఇలాగే ఉంది. ఈ మిల్లులో లాభాలురాలేదు. ఈ సంగతి తెలిసిన యూనియన్ నాయకులుమాత్రం బోనస్ వచ్చితీరాలంటున్నారు.

భిలాయ్ మాత్రం మెరుగుగా నడుస్తోంది. ఇది రష్యన్ మిల్లు. కమ్యూనిస్టులు దీనిని చెడగొట్టటానికి ఇష్టపడరు. అంతేకాక, మధ్యప్రదేష్ కార్మిక వర్గాలు అంత బలమయినవికావు, అక్కడి కాంగ్రెసేతరప్రభుత్వం కొంచెం బాధ్యత తెలిసినదీను.

బొకారో ప్రాజక్టు తొమ్మిదినెలలు వెనకపడింది. ఎందుకంటే, ప్రధాన మంత్రికి అనుభవజ్ఞులయిన పాతమనుషులంటే ఇష్టంలేదు గనుక. ఈ మిల్లు కట్టేది హిందుస్తాన్ స్టీల్ వర్క్స్ కన్ స్ట్రక్షన్ లిమిటెడ్. ఈ కంపెనీకి కొంతకాలంగా ఒక అధిపతి అంటూ లేడు. ఒకరిని ఎన్నుకుంటే, వయస్సయిపోయినదని శ్రీమతి గాంధీ తోసివేశారు.

మాలవీయా కర్తవ్యం

బొకారో పురోగమనం రాంచీ కర్మాగారంమీద ఆధారపడి ఉంటుందని గమనించాలి. శ్రీ మాలవీయా కార్మికుల విషయంలో సరిగ్గా నడుచుకోనకపోతే బొకారో ప్రాజక్టుకి కూడా ఇబ్బంది కలుగవచ్చు.

ప్రధాన, ఉపప్రధానమంత్రులని ఇరుకులో పెట్టటానికని శ్రీ మాలవీయా డబ్బులులేకపోయినా కొన్ని ప్రాజక్టుల కోసం తమ కంపెనీవద్ద ఆర్డర్లు ఇవ్వమని ప్రభుత్వాన్ని వత్తిడిచేస్తే? ఉదాహరణకి దక్షిణాది రాష్ట్రాలవారికి ఉక్కు మిల్లు ఇస్తానని మభ్యపెడితే?

సామర్థ్యం!

శ్రీ మాలవీయాకి కార్మికవర్గాలలో పలుకుబడి ఉంది. ఈ పలుకుబడిని ఆయన సద్వినియోగంచెయ్యాలి. రాంచీ కర్మాగారం పనివారికి నచ్చచెప్పి ఎగుమతులు పెంచాలి.

* * *

ఫిబ్రవరి 1వ తారీఖునుంచి అంతర్జాతీయ సమావేశం ఒకటి, అయిక్యరాజ్యసమితి అధ్వర్యాన, న్యూఢిల్లీలో ప్రారంభం అవుతుంది. ఈ సమావేశానికి భారతదేశం ఆతిథ్యం వహిస్తోంది. అంతేకాక, ప్రపంచాన్ని ఎదుర్కొనే కొన్ని ఆర్థికసమస్యలమీద అందరి శ్రద్ధనీ కేంద్రీకరింపచెయ్యటానికి ప్రయత్నింప

పోతున్నది మన దేశం. దీనికి నాందిగా ఇంతకిముందే కొన్ని ఇతర సమావేశాలు ఏర్పాటుచేశారు...

చీలికలు, వంటరితనం!

ఈ సమావేశంలో భారతదేశం ఎంత వంటరిదేశం అయిపోయిందో తెలుస్తుంది. అరబ్బుదేశాలు, అభివృద్ధి సాధించిన దేశాలు, ఆఫ్రికన్ దేశాలు, దక్షిణ అమెరికా దేశాలు వర్గాలుగా జట్టుకడితే ఆసియాలోని ఆగ్నేయప్రాంతం దేశాలు ఐకమత్యంలేకుండా ఉండటం అందరూ చూస్తారు.

కొన్ని సూచనలు

ఆర్థికపరిస్థితి, కొన్ని సూచనలు : (1) కస్టమ్స్, ఎక్సయిజు ఆదాయాలు అనుకున్నంత రాకపోవచ్చు, (2) దిగుమతులు, ఎగుమతులుకూడా ఎదురుచూసినంతగా లేవు (3) విదేశసహాయం నిరాశాజనకంగా ఉంది. (4) ప్రభుత్వరంగాల, రయిల్వేల లాభలు బాగాలేవు (5) ఆహారధాన్యాల దిగుమతుల అంచనాలుతే లేదు.

ఉపమంత్రులనివేసి కార్యదర్శుల నియమాలలో మిగిల్చిన కర్చుని తిరిగి పెంచేశారు.


అప్పులు

రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లు అప్పులు తీసుకుంటున్నాయి. తమ కర్చులని తగ్గించే యత్నాలు చెయ్యటం లేదు. కాని, కేంద్రం దారి చూపిస్తేనేగాని ఇవి దారిలోకి రావు.

సంస్కరణలు

ఒకొక్క మంత్రిత్వపుశాఖ ఒకొక్క సామ్రాజ్యంగా తయారయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల వేతనాలలో చాలా తేడాలు ఉన్నాయి; దీనితో అసంతృప్తి, అశాంతి పెరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాల భారం అధికం అవుతోంది. కాని, శ్రీ మొరార్జిదేశాయి మాత్రం ఈ విషయంలో ప్రశంసనీయంగా ప్రవర్తిస్తున్నారు. అతికష్టం మీద రాష్ట్రాల అప్పులని తగ్గిస్తూ వచ్చారు. ఆయన ఏర్పాట్లు నెగ్గితే వయి సంవత్సరం అప్పులే ఉండకపోవచ్చు.

ప్రభుత్వం అయిదవ ఆర్థిక కమిషన్‌ని నిర్మించ పోతున్నది. ఆర్థిక క్రమశిక్షణని పెంపొందించే ప్రణాళికలని ఈ కమిషన్ తయారు చేస్తుంది. కాని, వాటిని అమలు పరచటం కదా ముఖ్యం! ●



గౌతముడు

గోహత్యా పాతక నివారణ కోసం, నాడు దివినుండి భువికి నేను దింపిన పవిత్ర గంగామతల్లి, నేడు గోదావరీ జీవనదీ ప్రవాహమై, భూమాతను సస్యశ్యామలం చేస్తున్నది.
కొన్ని జీవితాలు శిథిలంగానిదే మానవాభ్యుదయం సాధ్యంగాదనడానికి తార్కాణమైన నా జీవితగాథ మీకు ఆదర్శప్రాయమై నిలుస్తుంది.—
—గుమ్మడి.

నవరస మూవీటోన్ సమర్పించు కె.ఎ.పిక్చర్స్ వారి
సతీ అరుంధతి
దర్శకత్వం: జి.కృష్ణారెడ్డి * నిర్మాత కె.వి.నందనరావు
కథ-మాటలు: టి.వి.మహారథి

అరుణోదయ రిలీజ్



కాంగ్రెస్ నూతన అధ్యక్షుని ఊరేగింపులో ఒక దృశ్యం.

హైదరాబాద్ కాంగ్రెసు మహాసభలు

ఆంధ్ర రాజధానీ నగరం హైదరాబాద్‌లో అఖిలభారత కాంగ్రెసు 71 వ మహాసభలు ఐదురోజులపాటు అత్యంత వైభవోపేతంగా, అట్టహాసంగా జరిగాయి.

ఈ మహాసభల సందర్భంగా ఏర్పాట్లకు గాను లక్షలు ఖర్చు అయినాయి. అయితే కేవలం మూడువారాల స్వల్ప వ్యవధిలో మహాసభకు పెద్దఎత్తున యీ ఏర్పాట్లు జరుపవలసివచ్చినందున యింత ఖర్చు, కొంత దుబారా అనివార్యమేనని అందరూ అంగీకరిస్తున్నారు.

ఈ మహాసభలు సాధించిందేమిటి? అని ప్రశ్నించినప్పుడు, గుంటూరు జిల్లాలో బహుళ వ్యాప్తిలో వున్న ఒక సామెత గుర్తుకు వస్తుంది. 'సింగడు అద్దంకి వెళ్లనూ వెళ్లాడు; తిరిగి రానూవచ్చాడు!' కాంగ్రెసు మహాసభలను సమీక్షించినప్పుడు, 'కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు' ఫలితం ప్రత్యక్షం అవుతుంది.

ఐదురోజులపాటు జరిగిన కాంగ్రెసు మహాసభలో ఒకేఒక తీర్మానం- దేశంలో రాజకీయ పరిస్థితిని గురించి చేయడ మాత్రమే జరిగింది. ఒకే తీర్మానం చేసిన ఘనత హైదరాబాద్ కాంగ్రెసు సభలదే నన్న విషయం యదార్థం.

మహాసభలకు ముందు నాయకులంతా 'చారిత్రాత్మక హైదరాబాద్ కాంగ్రెసు సభలు చర్చించవలసిన బ్రహ్మాండమైన సమస్యలను గురించి' ఘనమైన సందేశాలు యిచ్చారు. తీరా చూస్తే మహాసభల ఫలితం 'కరిమింగిన వెలగపండు' చందంగా తయారైంది. హళ్లికి హళ్లి; సున్నక సున్న.

రాజకీయ తీర్మానం కూడా కాంగ్రెస నాయకత్వపు రాజకీయ దివాళాకోరుతనాని చిహ్నంగా వున్నదేగాని, సాధారణ కాంగ్రెస కార్యకర్తలను, సామాన్య ప్రజానీకాని ఉత్సాహపరచేదిగా లేదు. కాంగ్రెసేత ప్రభుత్వాలను నిర్వహిస్తున్న పార్టీల దేశంలో 'అరాచకత్వాన్ని' అల్లర్లను కుల, మత, ప్రాంతీయ తత్వాలన ప్రోత్సహిస్తున్నారంటూ తీర్మానంల పేర్కొని, వీటిని ప్రతిఘటించటాని కాంగ్రెసువాదులు నడుం బిగించాలని ఉద్బోధించటం, అందుకు చతుస్సూత్రప్రణ ళిక నొకదానిని ప్రతిపాదించటం జరిగింది

ఈ తీర్మానంపై చర్చ జరిగినప్పుడు

ప్రతినిధులు ఒకరి తర్వాత ఒకరు వరుసగా నాయకత్వాన్ని దుయ్యబట్టారు. 70 సంవత్సరాల జాతీయోద్యమం చరిత్ర, రెండు దశాబ్దాల పరిపాలనానుభవం వున్నా, యీనాటికీ కాంగ్రెసులో నాయకులు మొదలు సాధారణ కార్యకర్తలవరకు 'రాజకీయ గంద్రగోళం'లో వున్నారనీ, కాంగ్రెసు సిద్ధాంతాలంటే అందరికీ అగమ్యగోచరంగాను, అయోమయంగాను వున్నదనీ యీ ప్రతినిధులు విమర్శించారు. ఏ విమర్శ చేస్తే ఏమిలాభం? నాయకులకు చీమ కుట్టినట్లయినా లేదు. తీర్మానం ప్రతిపాదించిన శ్రీ ఎస్. కె. పాటిల్ వాదనా పటిమ, వాక్చాతుర్యంతో విషయనిర్ణయసభ ఈ తీర్మానాన్ని, ఏకగ్రీవంగానే ఆమోదించింది.

రాజకీయ తీర్మానంపైనా, సంస్థాగత వ్యవహారాలను గురించి ఏ. ఐ. సి. సి రహస్య సమావేశం జరగాలని శ్రీ జి. సి. కొండయ్య ప్రతిపాదించిన అనధికార తీర్మానం పైనా జరిగిన చర్చలు సమీక్షిస్తే, నాయకత్వం శక్తిసామర్థ్యాల పట్ల అనుచరులకు ఆట్టే విశ్వాసం లేదని, యిద్దరి మధ్య అగాధం అంతకంతకూ పెరుగుతూ వున్నదనీ స్పష్టం అవుతుంది. కాంగ్రెసు చరమావస్థను హైదరాబాద్ కాంగ్రెసు మహాసభలు ప్రతిబింబించాయంటే అతిశయోక్తి కానేరదు.

ప్రధాన నిర్ణయం

హైద్రాబద్ మహాసభల సందర్భంగా ప్రత్యేకించి పేర్కొనదగింది, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో కాంగ్రెసు ప్రవేశానికి అనుమతి యిస్తూ 'పార్లమెంటరీ బోర్డు' చేసిన నిర్ణయం. ఈ నిర్ణయం యొక్క రాజకీయ ప్రభావం ఉత్తరోత్రా ఎంతో వుండగలదు. ఇన్నాళ్ళూ ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన కాంగ్రెసు స్వీయ దోషాలవల్ల యీనాటికి ఏస్థితికి వచ్చిందో యిప్పుడు బహిర్గతమైంది. 'చేసుకొన్నవారికి చేసుకొన్నంత మహాదేవా!'

'బ్రహ్మానందం'

ఏతావాతా యీ మహాసభల వల్ల జరిగిన మంచి ఫలితం అంటూ ఏదైనా వుంటే, అది రాష్ట్రంలో కాంగ్రెసు నాయకత్వం ప్రతిష్ఠ యినుమడించడమే. శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వానికి తిరుగు లేదనీ, ఆయన మాటకు ఎదురు లేదనీ యీ మహాసభలు నిరూపించాయి. ఈ సత్యాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ప్రధాని, ఉపప్రధాని మొదలు మామూలు ప్రతినిధులు వరకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. శుభం!

మనలో మాట: హైద్రాబాద్ కాంగ్రెసు మహాసభలకు మున్నెన్నడూ రానంత మంది ప్రతినిధులు హాజరైనారు. మొత్తం 600 పైచిలుకుగాను, 570 మంది వరకు ప్రతినిధులు హాజరైనారు. హైదరాబాద్ 'వెట్ ఏరియా' కావటం యిందుకు ఒక కారణం అని కొందరు వ్యాఖ్యానించక పోలేదు! హతోస్మి. –రవ్వ ●

న్యూశోరక్ (శోరక్) అహమదాబాద్, న్యూశోరక్, నడియాద్ . స్టాండర్, బొంబాయి స్టాండర్డ్ (న్యూచైనా), బొంబాయి స్టాండర్డ్, దేవాస్. సాస్సూన్ బొంబాయి . సాస్సూన్ (న్యూయూనియన్), బొంబాయి . సూరత్ కాటన్, సూరత్ . మఫత్‌లాల్ ఫైన్, నవసారి. మిహిర్ టెక్స్‌టైల్స్, అహమదాబాద్.

MAFATLAL GROUP

మఫత్‌లాల్ గ్రూప్ సూటింగులు

'టెరీన్'/'కాటన్', 'టెరీన్'/ఎక్రిలిక్, 'టెరీన్'/విస్కోజ్, 'టెరిలైజ్' మరియు 'మేఫినైజ్డ్' రకములు.




మెదడుకి మేత



డాక్టర్ మహీధర నళినీమోహన్

నూనె కొలతలు



(క) నూనె కొలతలు:

12 శేర్ల పాత్ర నిండుగా నువ్వుల నూనె ఉంది. దానిని రెండు సమాన భాగాలుగా విడదీయాలి. దగ్గరలో 9 శేర్లు, 5 శేర్లు పట్టే పాత్రలు మాత్రమే ఉన్నాయి ఈ మూడు పాత్రలను మాత్రమే ఉపయోగించి ఆ నూనెను సమభాగాలు చేయడం ఎల్లాగ?

* * *

అనుమానపు మొగుళ్ళు



(చ) అనుమానపు మొగుళ్ళు:

16వ శతాబ్దంలో 'తర్తాలియా' అనే ఇటాలియన్ గణిత శాస్త్రజ్ఞుడు ఈ సమస్యను తయారు చేశాడని చెప్తారు. ఒక రైతు తోడేలును, మేకను, అరటి గెలను రేవు దాటించిన సమస్య వంటిదే ఇదీనూ. కాని, అంతకన్న రవ్వంత క్లిష్టమైనది. మీ మనస్సుకి మంచి పనిచెప్పే సమస్య ఇది.

ముగ్గురు మగవాళ్ళు, వారి భార్యలు —మొత్తం ఆరుగురు — ఒక చోట రేవు దాటవలసి వచ్చింది. రేవులో చిన్న పడవ ఒక్కటే ఉంది. అందులో ఇద్దరు పడతారు. అదృష్టవశాత్తూ ఆడవాళ్ళకీ, మగవాళ్ళకీ కూడా పడవ నడపడం వచ్చును. దురదృష్టవశాత్తూ ఆ మగవాళ్ళు ముగ్గురూ వట్టి అనుమానస్తులు! రేవుకి ఈ వైపునగాని, అద్దరినిగాని, పడవలోగాని తాను లేకుండా ఇతర మగవాళ్ళు (ఒక్కడుగాని, ఇద్దరుగాని) ఉన్నప్పుడు అక్కడ తన భార్య ఉండడం ఏ ఒక్క భర్తకీ ఇష్టం లేదు. ఉంటే ఆడవాళ్ళతో మాత్రమే ఉండాలి. లేదా తాను ఉన్న చోట ఉండాలి. ఈ నిబంధనలను అనుసరించి వారు ఆరుగురు రేవు దాటడం ఎల్లాగ? సౌలభ్యం కోసం ఆ జంటలకు 'కామేశ్వరరావు — కమల'; 'విశ్వనాథం—విమల'; 'రామమూర్తి—రాధ' అని తెలుగు పేర్లు పెడదాం. లేక పేక ముక్కలలో మూడు రకాల రాజు — రాణి బొమ్మలనైనా ఉపయోగించవచ్చు. మీకిది సాధ్యమవుతుందేమో ప్రయత్నించండి.

* * *

సాలీళ్ళూ-బొద్దెంకలూ




(ట) సాలీళ్ళూ—బొద్దెంకలూ:

ఒక జాడీలో కొన్ని సాలీళ్ళూ, కొన్ని బొద్దెంకలూ కాపరం ఉంటున్నాయి. ఒక రోజున ఆ జాడీలోకి ఒక బల్లి ప్రవేశించి, వాటనన్నింటినీ గుటకాయ స్వాహా చేసేసింది. కాని, ఆ బల్లికి వాటి కాళ్ళు సహించక వదిలి పెట్టేసింది. కొన్నాళ్ళు పోయాక ఆ జాడీ అవసరమై బోర్లించి చూతునుకదా దాని నిండా బోలెడన్ని కాళ్ళు! చాలా అసహ్యం వేసింది. మళ్ళీ అంతలో సరదాపుట్టి మొత్తం ఎన్ని కాళ్ళున్నాయో లెక్క పెట్టేను. అవి 54 ఉన్నాయి.

అసలు ఆ జాడీలో సాలీళ్ళు, బొద్దెంకలు ఎన్నెన్ని ఉండేవో చెప్పగలరా?

(జవాబులు 14 వ పేజీలో)



ఆల్బో-సాంగ్




అన్ని వయసుల
వారికి ఆదర్శక బలవర్థకం

మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో-సాంగ్ అవసరం. వృద్ధులకు, యువకులకు కూడా పటిష్టమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని సంపాదించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు మొదలుకొని ఆల్బో-సాంగ్ తీసుకొంటున్నట్లైతే మీరు ఆరోగ్యంగా వుంటారు



జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).

ఇదిగో!
ఈ క్రొత్త
సాటిలేని
బుష్
బారన్



పోర్టబుల్
ట్రాన్సిస్టర్

మీ యింటికి ఒక గొప్ప అవసరం!

మీ యింట్లో ఒక రేడియో ఉన్నా ఇంకొక గదిలో, భార్య, పిల్లలు, సంతోషంగా వినడానికి, ప్రయాణాలకు, కరెంటు లేని సమయాలల్లో వాడటాన్కి, విహారయాత్రలకు, బహుమతులుగా యిచ్చుటకు, పుచ్చుకొనుటకు, ఆలోచిస్తే, ఈ ముచ్చటైన చక్కటి రేడియో అవసరం ఎంతైనావుంది.

అన్నిస్టేషన్లను బాగా అందుకొనే చక్కని శబ్దం! చౌకధర!! ఇతర రకముల అన్నిరేడియోలకంటే హెచ్చుగా కొనబడుచున్న ట్రాన్సిస్టర్! ఈ రోజుననే మీకు దగ్గరగానున్న బుష్ డీలరువద్ద చూచి కొనండి!

ఆంధ్రజిల్లాల డిస్ట్రిబ్యూటర్లు
నారాయణ్ రేడియో స్టోర్సు
విజయటాకీసు సెంటర్ - ఫోను 6489 - విజయవాడ-2


మూన్ రేకర్ -18 జేమ్సుబాండ్ బొమ్మల సీరియల్



తాత్కాలికంగా సురక్షితంగా ఉన్న నేనూ గాలా ఒకరి కవుగిలిలో ఒకరు పడిపోయాము. అలిసి పోయి...

బయట, ప్రయోగించే చోటువద్ద, మూన్ రేకర్ రాకెట ఎగిరిపోవటం చూడటానికి పెద్ద గుంపు గుమిగూడింది.


కాని, డ్రాక్స్ ఉపన్యాసం కోసం ప్రయోగాన్ని కొంతకాలం ఆపిపెట్టారు. ఆ జర్మన్‌వాడికి నిజంగా ఎంత దమ్ముంది.



డ్రాక్స్ పథకాలు సాగుతున్నాయి. సగం మంత్రివర్గం సమావేశమయి ఉండగా ప్రయోగించే చోటు దగ్గర ఒక రష్యన్ జలాంతర్గామి నీటి మీదికి తేలింది. అతని సాంకేతిక నిపుణులు అక్కడ వరుసగా ఎక్కుతున్నారు..

— ఇంగ్లాండు చరిత్రనే మార్చబోతున్నాను... ఈ 'పగబాణం' నా దేశం శత్రువులకి హెచ్చరిక అవుతుంది....

డ్రాక్స్ తన వ్యంగ్యం ఉట్టిపడే ఈ ఉపన్యాసాన్ని ఇచ్చాడు.



బయట నావికాదళంవారి గస్తీ పడవలు లక్ష్య ప్రాంతం పరిసరాలలో కాచుకుని ఉన్నాయి. రాకెట్‌కి అణ్వస్త్రం మొన ఉందని వారికి తెలియదు......

డ్రాక్స్‌కి తెలుసు......

అతని జర్మన్ సాంకేతిక నిపుణులకీ, రష్యన్ మిత్రులకి తెలుసు........

గాలాకీ, నాకూ తెలుసు— మేము చెయ్యాల్సింది చేశాము. కనీసం లండన్ సురక్షితంగా ఉంది....




డ్రాక్స్ ఆ మారణాస్త్రాన్ని వదిలేందుకు సిద్ధంగా ఉన్నాడు.......

— పది, తొమ్మిది.....

ఒకడు 'కిందలెక్క' మొదలుపెట్టాడు.... నేను గాలాని డ్రాక్స్ ఆఫీసు పక్క స్నానాల గదిలోకి లాక్కుపోయాను.


— మూన్‌రేకర్‌ని వదిలినప్పుడు వేడి విపరీతంగా ఉంటుంది. ఇక్కడ పరవాలేదేమో.....



డ్రాక్స్ మూన్‌రేకర్‌ని ప్రయోగించే మీటని నొక్కాడు

డోమ్ లోపల ఒక చక్రం తిరిగింది. ద్రవ్య రూపంలో ఉన్న ఇంధనం రాకెట్‌లోకి పారింది. దాని మోటార్ తిరగటం మొదలుపెట్టింది. టర్బయిన్ పంపులు తిరగటం ప్రారంభించాయి.

ఎంతో నిబ్బరంగా సర్ హ్యూగో డ్రాక్స్ ప్రయోగ స్థలాన్ని వదలి, హాయిస్ట్ ద్వారా దిగి రష్యన్ సబ్మెరైన్‌ని చేరుకున్నాడు......



సర్ హ్యూగో డ్రాక్స్ రష్యన్ జలాంతర్గామితో సముద్రంలోకి, దూరంగా, వెళ్ళిపోయాడు.

అతని మారణాస్త్ర ప్రయోగం అయిపోయింది

(ఇంకా వుంది)

మెదడుకి మేత

(10వ పేజీ తరువాయి)

జవాబులు

(క) ఈ సమస్యను రకరకాలుగా సాధించవచ్చును. అన్నింటికన్న తక్కువ మార్పులతో (8 మార్పులతో) ఈ క్రిందివిధంగా సాధించవచ్చును.

12 శేర్లు	12	7	7	2	2	11	11	6	6
9 శేర్లు	0	0	5	5	9	0	1	1	6
5 శేర్లు	0	5	0	5	1	1	0	5	0

దీనినే 9 మార్పులతో ఈ క్రిందివిధంగా సాధించవచ్చు.

12 శేర్లు	12	7	0	5	5	10	10	1	1	6
9 శేర్లు	0	0	7	7	2	2	0	9	6	6
5 శేర్లు	0	5	5	0	5	0	2	2	5	0

దీనినే 18 మార్పులతో ఈ క్రిందవిధంగా సాధించవచ్చు.

12 శేర్లు	12	3	3	8	8	0	4	4	9	9	0	0	5	5	10	10	1	1	6
9 శేర్లు	0	9	4	4	0	8	8	3	3	0	9	7	7	2	2	0	9	6	6
5 శేర్లు	0	0	5	0	4	4	0	5	0	3	3	5	0	5	0	2	2	5	0

(రెండు, మూడు పద్ధతులలో చివరి 8 మార్పులూ సమానంగా ఉండడం గమనించే ఉంటారు.)

* * *

(చ) ముందర కమల, విమల పడవలో ఎక్కి అవతలి రేవుకు చేరుకుంటారు. విమలను అద్దరిని దిగవిడిచి, కమల తిరిగి ఇద్దరికి వస్తుంది.

రెండవసారి కమల, రాధ కలిసి రేవు దాటుతారు. రాధను అక్కడే దిగవిడిచి, కమల పడవను ఇవతలి రేవుకు తీసుకు వచ్చి, తన ప్రాణనాథుడు కామేశ్వరరావు దగ్గరకు వచ్చేస్తుంది.

మూడవసారి విశ్వనాథం, రామమూర్తి అవతలి రేవుకి చేరుకుంటారు. అద్దరిని ఒకజంట (రామమూర్తి, రాధ) ఉండి పోతుంది. రెండవజంట (విశ్వనాథం, విమల) ఇవతలి రేవుకి వచ్చేస్తారు. ఇప్పటికి ఒక్కజంట అవతలి రేవుకు చేరినట్లు అయింది.


తరువాత తమ భార్యలను ఇవతలి రేవులో ఉంచి విశ్వనాథం, కామేశ్వరరావు అవతలిరేవు చేరుతారు. ఇప్పుడు ఇద్దరిని ముగ్గురు మగవాళ్లు, రాధ ఉన్నారు. ఇవతలి రేవులో కమల, విమల ఉన్నారు. ఇప్పుడు రాధ పడవను నడుపుకుని ఇవతలి రేవుకివచ్చి ముందర కమలను రేవు దాటిస్తుంది. తిరిగివచ్చి, విమలను తీసుకుని వెడుతుంది.

మొత్తంమీద అందరూ అనుకున్నట్లుగా రేవు దాటడానికి 6 సార్లు అవతలిరేవుకీ, 5 సార్లు ఇవతలిరేవుకీ పడవ తిరుగవలసి వచ్చింది.

నాలుగు జంటలు కనుక ఉంటే ఈ నియమాలకు లోబడి రేవు దాటడం సాధ్యమేకాదు. పడవలో ముగ్గురు ఎక్కవచ్చునని నియమం పెట్టుకుంటే నాలుగు జంటలు రేవుదాటడం సాధ్యమే. ఎన్ని జంటలు ఉంటే అంతకు ఒకటి తక్కువ సంఖ్యలో మనుష్యులు ఎక్కడానికి పడవ అనువుగా ఉన్నట్లయితే సమస్య సాధ్యమే. నాలుగు జంటలతో ఈ సమస్యను (పడవలో ముగ్గురు ఎక్కవచ్చు) సాధించి చూడండి. (దీనికి 5 సార్లు అవతలిరేవుకీ, 4 సార్లు ఇవతలిరేవుకీ తిరిగితే చాలును.)

* * *

(ట) ఈ సమస్యను సాధించేముందు ఏ పురుగుకి ఎన్నేసి కాళ్లు ఉంటాయో తెలుసుకోవాలి. సాలీడుకి 8 కాళ్లు, బొద్దింకకి 6 కాళ్లు ఉంటాయి. కొద్దిపాటి ప్రయత్నంతో 3 సాలీళ్లు, 5 బొద్దింకలు ఆ జాడిలో ఉండిఉండాలని తెలుసుకోవచ్చు. $3 \times 8 + 5 \times 6 = 54$.



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. ఎస్, గూడూరు

మనముందు ఎంతో స్నేహంగా ఉన్నట్టు నటించి, మన విషయాన్ని నెమ్మదిగా ఆరాతీసి వెనుక గోతులు తీసే వారి నేమనాలి?

గోముఖ వ్యాఘ్రాలన్న మాట ఎప్పుడూ వినలేదా?

కె. వి. ఎస్. ఎమ్, రాజమండ్రి

తన భార్యను సరిగా చూడక ఎవరు చెప్పినా వినక రాత్రి ఒంటి గంటకు, రెండు గంటలకు ఇంటికి వచ్చే మనిషిని ఏ విధంగా దారికి తేవాలి?

మధ్య మీరెందుకు కలుగ చేసుకోవాలి? ఈ సమస్యలు పూర్తిగా వ్యక్తిగతమైనవి. భార్యాభర్తలు తేల్చుకోవలసినది. మీరు తల దూర్చడంలో అసలు అర్థంలేదు.

యం. ఎస్. జి, రామవరం

కథలు వ్రాయాలంటే ఏ ఇంకు వాడాలి ?

ఏదైనా సరే కంటికి కనిపించేది.

డిటెక్టివ్ కథలు వ్రాస్తే ప్రింటు చేయడానికి లైసెన్సు కావాలా ?

అక్కరలేదు. అందులో హీరోలా పిస్తోలు కొనుక్కోవాలంటే తప్ప.

కథలు వ్రాసేటప్పుడు ఏ నియమాలు పాటించాలి ?

ఇదేం మడివంటా!?

పాత్రలను ఎలా సృష్టించాలి?

ఊహాశక్తి వినియోగించి!

పేరు ఆధారంగా కథ వ్రాయాలా ? కథ ఆధారంగా పేరు పెట్టాలా?

వెనుకటికి పరమానందయ్య శిష్యులకీ వచ్చిందట యీ అవస్థ... కుండకి నీరు ఆధారమా? నీటికి కుండి ఆధారమా? అని. ఏది ముందైనా ఏది వెనకైనా ఫరవాలేదు — రెండింటికీ సంబంధం ఉన్నంత వరకూ.

ఎట్టి సమయంలో కథలు వ్రాయాలి?

వ్రాయాలని తోచినప్పుడు–సమయా సమయాలతో పని లేదు.

మేము కథ వ్రాస్తే మీరు ఏమైనా సహాయం చేస్తారా?

తప్పకుండాను— చదువుతాను. సరేనా అర్థి ప్రభూ.

ఎం. ఎం, కరీంనగరు

మంచినే సిరిసంపదలుగా భావించుకున్న నేను యీ లోకంలో నిలువలేక పోతున్నాను.

మంచికి మించినవి కొన్ని అవసరానికి కావాలిగా బ్రతకడానికి.

వి. ఆర్, కరీంనగరు

దేవుడున్నాడని మీరు నమ్ముతారా ?

నమ్ముతాను.

ఎ. ఎల్. ఎన్, టిట్లాఘర్

లేత హృదయంతో ఈ లోకంలో జీవించడమే కష్టమేమో.

అలాంటి లేత హృదయాలే ముదిరి కరడు గట్టడం చూస్తుంటే మహారాజులాగా బ్రతుకుతాయి అనిపిస్తుంది నాకు.

వి. ఎల్, వరంగల్లు

మీరు ఇచ్చే సమాధానాలు నాలో అసూయను పుట్టిస్తున్నాయి...

ఈర్ష్య అసూయలను జయించాలి గురూ, అది జీవన మార్గం సుగమం చేస్తుంది.

జి. బి. ఆర్, వరంగల్లు

మీకు నచ్చిన ప్రశ్నకి బహుమానం ఇస్తే బాగుంటుందేమో?

నాకు నచ్చని ప్రశ్నలు లేవు— సమాధానం ఇవ్వలేనివి ఉండచ్చుగాని.

జి. ఏ, మహబూబ్‌నగరు

స్త్రీలును ఉద్యోగము చేయుచో నిరుద్యోగ సమస్య యింకను పెరుగుననియు చదువుకొన్న భార్యలు భర్త మాటలు వినరనియు, భార్యాభర్తలు ఉద్యోగమునకు బోవుచో కుటుంబవుపొందిక చెడుననియు కొందరందురు. మీరేమందురు?

అనడానికేముంది— (1) స్త్రీలు ఉద్యోగాలు మానేసినంత మాత్రాన నిరుద్యోగసమస్య తీరదు. (2) మాట వినక పోడానికీ చదువుకీ సంబంధం లేదు. (3) కుటుంబపు పొందిక చెడడానికి కారణాలు కోకొల్లలు— ఒక్క భార్య ఉద్యోగం కాదు.

ఎల్. ఎం. ఆర్, పిఠాపురం

ధర్మమార్గాన్ని కర్మమార్గాన్ని ఒకేసారి అవలంబించడానికి మానవునికి సాధ్యమవుతుందాండీ?

సామాన్యమానవుడిప్పుడు చేస్తున్నది అదే కదండీ.

యు. బి ఆర్. జి, విజయవాడ

...కాని నన్నిప్పుడు మోసంచేసింది... నేనామెకు ప్రతీకారంచేసి తీరుతాను?

కక్ష సాధించాలని తహతహలాడేది ప్రేమ కాదు బాబూ.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

నానాటికీ వెర్రి వ్యామోహంలో పడుతున్న నేటి స్త్రీల అలంకరణ వస్త్రధారణలపై మీ నిష్పాక్షిక అభిప్రాయం ఏమిటి?

కాలపు పోకడలో వచ్చిపోయే అలంకరణలని గురించి పెద్ద నిష్పాక్షికమైన అభిప్రాయాలు దేనికి దండుగ.

ఎ. ఆర్. బి, జడ్చెర్ల

నేడు విరివిగా వెలువడుతున్న వచన కవితకు ఛందస్సు ఉంటుందా?

నేను చదువుతాను— కాని నాకూ తెలియదు. దిగంబర కవులనో అడిగి చూడండి.

కె. ఎస్. ఎన్, ఇంగ్లీషుపాలెం

కథలను ఎన్నుకోవడంలో కుల, మత, వివక్షణ వుంటుందంటారా ?

'ఇంకా లేదు' అని అనుకుంటున్నాను బ్రదర్.

వి. ఏ. ఎస్. ఎల్, బాదిలి

ఆడదానికి సిగ్గే సింగారం అన్నారు. ఈనాడు సిగ్గువిడిచి స్త్రీలు ప్రవర్తిస్తున్నారెందుచేత ?

మీ ఉద్దేశం స్త్రీలు ధైర్యంగా బయట తిరుగుతున్నారెందుకని?

ఎం. ఆర్, వడ్డెచెర్ల నవాబుపేట

మానవుడు సుఖంగా ఉన్నప్పుడు భగవంతుని ప్రార్థించడు. కష్టాలలో ప్రార్థిస్తాడు ఎందుచేత?

బాగుంది. సుఖంలోనూ కష్టంలోనూ ఒకదేవుణ్ణే పిడిస్తే, ఏంబాగుంటుంది చెప్పండి?

వి. ఆర్, భీమవరం

వేగంగా పరుగెత్తడం గుర్రంమీదా ? లేక నడిపించే రౌతుమీదా ఆధారపడి ఉంటుంది?!

రౌతుమీదే. రౌతు మెతకదైతే గుర్రం మూడు కాళ్ళమీద నడుస్తుంది.

అమెరికాలో పిల్లల పెంపకం

అమెరికాలో పిల్లల్ని పెంచే విధానం, పుట్టినదగ్గరనుండి పెరిగి పెద్దయేవరకు ప్రతి విషయంలోను వీరు పిల్లలయెడల తీసికొనే శ్రద్ధాసక్తులు నన్నెంతగానో ఆకర్షించాయి. వంటిపాపల్ని, పెంపుడు జంతువులనీ ప్రేమించి పెంచడంలో వీరికి వీరే సాటి అనిపిస్తుంది. పిల్లలు లేనివారు కుక్కల్నీ, పిల్లులనీ, మొసళ్ళనీ, తాబేళ్లనీ - పందులని సహితం పెంచుకుంటారు. వంటిపిల్లలు ఎక్కడ కనిపించినాసరే రకరకాల పేర్లు పెట్టి పిలుస్తూ ముద్దులాడకుండా వెళ్లరు.

పిల్లలగురించి ప్లానింగు పెళ్లితో ప్రారంభమవుతుందిక్కడ. పెళ్ళికాగానే నైనాసరే, వివాహానికి ముందైనాసరే, క్రొత్త దంపతులు వారికి పిల్లలెంత మందివుంటే బాగుంటుందో, ఆ పిల్లలు ఎప్పుడెప్పుడు పుడితే బాగుంటుందో అంతా ఆలోచించి ఒక ఒప్పందానికి వస్తారు (ఒక్క కేథలిక్ మతస్తులు తప్ప — వీరు కుటుంబనియంత్రణం ఒక పాపంగా పరిగణిస్తారు). పెళ్లి అయిన తర్వాత రెండు మూడు ఏళ్లు పిల్లలు లేకుండా వుంటే బాగుంటుందని అనుకుంటారు. అలాగే ప్రయత్నిస్తారు కూడ. ఈ రెండుమూడేళ్లు ఉత్తరోత్తరా పుట్టబోయే పిల్లల ముద్దుముచ్చట్లు తీర్చడానికైతేనేమి, పురిటి ఖర్చులకైతేనేమి కావలసిన డబ్బు గడించడంలో యిద్దరూ గడుపుతారు.

చెబితే ఆశ్చర్యపోతారుగాని, చాలమంది ఆడపిల్లలు మొదటిసారి గర్భవతి అయేలోగా 'జర్మన్ మీసల్స్' (German Measles) అనే పొంగువంటి వ్యాధి రావాలని కోరుకొంటారు. ఈ వ్యాధి చిన్నతనంలో ఎప్పుడో సహజంగా రాకపోతే, ఆ జబ్బులో వున్నవాళ్ల చుట్టుప్రక్కలకు వెళ్లి కృత్రిమంగా అంటించుకుని మరీ వస్తారు. ఆశ్చర్యంగా వుంది కదూ? భోగట్టా చేయగా తెలిసినదేమిటంటే, యీ జర్మన్ మీసల్స్ గర్భం ధరించిన మొదటి అయిదారు వారాలలోగాని వస్తే, నూటికి తొంభయి పాళ్లు ఆ తల్లికి పుట్టబోయే పిల్ల అంగవైకల్యంతో పుడుతుందిట. ఒకసారి వస్తే మరి యీ వ్యాధి రెండోసారి రాదు.

పాపాయి కడుపులో పడ్డదన్న సంగతి తెలిసిన దగ్గరనుండే ఆ పాప యెడల తల్లిదండ్రు లెంతో శ్రద్ధ తీసికొంటారు. సాధ్యమైనంత త్వరలోనే డాక్టరుని చూసి, తర్వాత నెలకొకసారైనా పరీక్ష చేయించుకొంటారు. తొమ్మిది నెలలూ నిండిన తర్వాత ఒక్క పురిటికి వెళ్లినా, నెలనెలా పరీక్ష చేయించుకొని పురిటికి వెళ్లినా—ఏవిధంగానైనా ఫీజు దరిదాపు ఒకటే! కనీసం యిందువల్లనైనా అశ్రద్ధ చేయకుండా పరీక్ష చేయించుకొంటారు. డాక్టర్లు కూడ ఒక్క వైటమిన్ మాత్రలు తప్పించి యితరమైన మందులు వాడడానికి అంతలా యిష్టపడరు. ఎందుచేతనంటే, నాలుగేళ్ల క్రితం, యూరపులో వేవిళ్లబాధ పడలేని స్త్రీలకి 'థలిడోమైడ్' (Thalidomide) అనే మందు యిచ్చేవారట. ఆ తర్వాత ఆమందు వాడిన తల్లుల పిల్లలంతా అనేకమైన అంగవైకల్యాలతో పుట్టడం, యీ ప్రమాదానికి కారణం యీ థలిడోమైడ్ అనే మందేనని తేలింది. ఆ భయంవల్ల అసలు మందులు వాడడానికే వీరు అంతగా యిష్టపడరు.


పిల్లలు పుట్టబోయే ముందు, డాక్టరు పరీక్షలతోపాటు చాల హాస్పిటల్సులో కాబోయే తల్లిదండ్రులకని ప్రత్యేకంగా కొన్ని క్లాసులు వుంటాయి. వీటిలో పిల్లలు పుట్టడం, వారిని పెంచడంలో వున్న కష్టసుఖాలు మొదలగు విషయాలపై లెక్చర్లు, సినిమాలు వుంటాయి. ఇవి పురుడంటే వున్న భయం పోగొట్టడమే కాకుండా, అజ్ఞానంతో వచ్చిన అనేకమైన పిచ్చి నమ్మకాలకి మనస్సులో తావు లేకుండా చేస్తాయి. కాబోయే తల్లిదండ్రులు తప్పకుండా యీ క్లాసులన్నిటికి హాజరు అవుతారు. క్లాసు ఆఖరురోజున అందరికీ ఒక 'గైడెడ్ టూరు' లేదా 'మార్గదర్శక యాత్ర' వుంటుంది. అప్పుడు డెలివరీ రూము, లేబర్‌రూమ్, పుట్టగానే పిల్లలను పడుకోబెట్టే స్థలము, ఏయే పరిస్థితులలో ఏయే పరికరాలు వుపయోగిస్తారో అన్నీ చూపిస్తారు. అందువల్ల పురిటిలో ఏమైనా యిబ్బంది కలిగినా తల్లి కంగారు పడడానికి ఆస్కారం వుండదు.


ప్రసవంలో కూడ తల్లికీ, పిల్లకి ఏమీ కష్టంలేకుండా చూస్తారు. సందర్భోచితంగా మత్తుమందు వాడుతూ నొప్పి అన్నది లేకుండా చూస్తారు. ఎప్పుడెప్పుడు ఏయే మందులిస్తున్నారో, వాటివల్ల శరీరంలో ఏయేమార్పులు జరుగుతాయో అన్నీ మనకి చెప్పి మరీ చేస్తారు. ఇన్ని సౌకర్యాలు వున్నా కొంతమంది స్త్రీలు ఏ మందులూ



బ్రిల్ క్రీమ్

మీ శిరోజములను ఆరోగ్యవంతంగా, మెరయుచూ నున్నగా మరియు నల్లగా వుంచును






బ్రిల్ క్రీమ్ మాత్రమే

- మీ శిరోజములను నూనెగాను, చెదురుగాను లేక జిడ్డుగాను వుండునట్లు చేయకుండా పరిపూర్ణంగా అణచియుంచును.
- అది చాల ఖర్చుతక్కువ-ఒక్క సారి రాస్తే మీ శిరోజాలను రోజల్లా సహజంగా చెక్కుచెదరనీయక అణచియుంచును.
- నిజంగా పుష్టిని పోషించి, ఆరోగ్యవంతమైన శిరోజ పెంపును వృద్ధిపరచేటటువంటి అసమాన సూత్రానుసారం తయారైనది.

బ్రిల్‌క్రీమ్‌నే వాడండి-ఆరోగ్యవంతమైన, మెరయుచుండే నున్నటి, నల్లని శిరోజాలనిమిత్తం.

B-1-P-I-67 TL

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి



"మేల్‌మాయిల్ మందు"

తెల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దుర్లు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వివిధ పుట్టించు రణములు మొదలగు


దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

పెద డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.


ఓవల్‌టీన్ తయారీదారులతో మరియొక్క ఉత్తమ ఆహార పానీయము



మిల్కోటీన్ను సేవింప ప్రారంభించే ప్రొటీనులతో కలిసింది!

మిల్కోటిన్ కుటుంబమునకు అత్యావశ్యకమైన ఆహార పానీయము. ప్రతియొక్కరికి ఆవశ్యకమైన ఆహారాంశములతో నిండినది. ఆరోగ్యకరమైన మిల్కోటిన్‌లో బార్లీ మాల్ట్ ఎక్స్‌ట్రాక్ట్, ఫుల్ మిల్క్, క్రీమ్ పౌడరు, పిస్టాచియొ, స్యాఫ్‌రాన్-కార్టమమ్, మరియు నయాసినెమైడ్, ఐరన్, క్యాల్షియమ్, భాస్వరము మొదలగు విటమినులు ఖనిజలవణ రూపములలో నుండును. మరియు ప్రొటీనలు! మిల్కోటిన్ మీ కుటుంబములో నందరు ఇష్టపడుదురు. దానియొక్క రుచి మరి సువాసన మీకు క్రొత్త అనుభవమును ఇచ్చును.

మిల్కోటిన్



శక్తిదాయక ఆహార పానీయము

తయారీదారులు

ఫుడ్ ఫ్యాట్స్ & ఫర్టిలైజర్స్ లిమిటెడ్.,

తాడేపల్లిగూడెం, A.P

వ్యాపార నిర్వహణము: 115-B ఎన్. ఎస్. సి. బోసురోడ్, మద్రాసు-1

...పిల్లల పెంపకం

గంటలకొకసారి పాలు పడతారు. ఈ మధ్యలో ఎంత ఏడ్చినా, ఎత్తుకోడం, పాలుపట్టడం మొదలగునవి డాక్టరు సలహా లేనిదే చెయ్యరు.

పాపాయికి రెండుమూడు నెలలు నిండగానే పాలు, పళ్లరసాలతో పాటు గోధుమనూక, బార్లీ, గియ్యం మొదలయినవి కూడా అలవాటు చేస్తారు. ఇవి చిన్న పిల్లలకోసం ప్రత్యేకంగా తయారు చేసి అమ్ముతారు. వాటి చప్పరించ కూడదు. రెండు మూడు నెలలు నిండేసరికల్లా మాంసాహారాలు అలవాటు చేస్తారు. ఆరు నెలలు వచ్చేసరికల్లా పాప తనంతతానే పాల సీసాతో పాలు త్రాగడం మొదలు పెడుతుంది. చిన్నప్పటినుండీ ఇంతమంచి ఆహారం ఇవ్వడం వల్ల, జాగ్రత్తలు తీసికోవడం వల్ల, ఇక్కడి పిల్లలు ఎంతో ఆరోగ్యంగాను, పుష్టిగాను వుంటారు. ఏడుపు చిరాకు అనేవి పిల్లలలో చాలా అరుదు.

పిల్లల నిద్ర విషయంలో కూడా చాలా జాగ్రత్తగా వుంటారు. చిన్నప్పటినుండీ నిద్రపోవడానికి పాపకి వేరే ఒక గది వుంటుంది. ఆ గదిలో ఎన్ని రకాల ఫర్నిచరు వుంటుందో చెప్పలేము. పాప పడుకునేందుకు ఉయ్యాల మంచం, మేలుకుని వున్నప్పుడు ఆడుకుంటానికి కంచె వేసిన ప్రదేశం, బట్టలు పెట్టుకునేందుకు డ్రెస్సర్, బట్టలు మార్చేందుకు డ్రెస్సింగ్ టేబుల్, ఇలాగ ఎన్నోరకాల సామానువుంటుంది. క్రొత్తవి కొనడానికి తాహతు లేనివాళ్ళయితే పాత ఫర్నిచరు కొనడంగాని, ఎవరినైనా అడిగి తెచ్చుకోడంగాని చేస్తారు. పిల్లల బట్టలు చూడముచ్చటగాను, తొడగడానికి, తీయడానికి ఎంతో వీలుగాను వుంటాయి. ఎంతో గర్భవతులు తప్ప మిగిలిన వారంతా స్నేహితుల దగ్గరనుండిగాని, చుట్టాల దగ్గరనుండి గాని వాళ్ళ పిల్లలకు వాడిన బట్టలు తెచ్చుకొంటారు. అందువల్ల క్రొత్త బట్టలు ఎక్కువగా కొనరు. ఇలా ఒకరు వాడిన బట్టలు వాడటానికి ఎవరూ ఏ మాత్రం నామోషీ పడరు.

సాయంత్రం ఆరు దాటిన తర్వాత పిల్లలు నిద్రగా పడుకోవలసిందే. ఆరులోపున భోజనం పెట్టేసి తొట్టెలో పడుకోబెట్టి, ఆ గది తలుపులు వేసేస్తారు. ఆ తర్వాత ఎంత ఏడ్చినా ఎత్తుకోడం, జోకొట్టడం లాంటివి జరగవు. అందుకనే పిల్లలు పెద్దయ్యాక, తల్లిదండ్రులకి "గుడ్‌నైట్" చెప్పేసి ఎవరి గదుల్లోవారు పడుకుంటారు.

ఇక్కడ పాపకి వాడే డయపర్లు ఎంతో శుభ్రంగాను, పదునుగాను వుంటాయి. డయపరు అంటే మరేమీకాదు. గజంపొడుగు, అరగజంగాని, మూడు అంగుళాల వెడల్పువున్న మెత్తటి గుడ్డకాని, మల్లు గుడ్డకాని డయపరులా వాడవచ్చు. బట్ట కొలతని బట్టి, పాప సైజుని బట్టి, ఈ బట్టని రెండు మూడు మడతలు పెట్టి, పాపకి అడుగున రెండు పిన్నులతో కడతారు. పైన ప్లాస్టిక్ లాగు వేస్తారు. పిల్లలోపల తడిచేసుకున్నా పక్కమాత్రం శుభ్రంగా, పొడిగా వుంటుంది. ఈ డయపర్లు, ప్లాస్టిక్ లాగులు అన్నీ పెద్ద బజారులో దొరుకుతాయి. మురికివన్నీ ఒకసారి మిషన్లో వేసి వుతుక్కోవచ్చు. దూరప్రయాణాలు చేసేటప్పుడు కా

కంతో చేసిన డయువర్లు నాడీ, తర్వాత పారేస్తారు.

ఇరవై నాలుగు గంటలూ పిల్లలతో సతమతమైన తల్లిదండ్రులు సినిమాకిగాని, షికారుకిగాని వెళ్ళాలంటే పాపని 'బేబీ సిట్టరు' దగ్గర వదిలి వెళతారు. సాధారణంగా యిక్కడ చాలామంది స్త్రీలు బేబీ సిట్టింగు చేస్తారు. ఎంతగొప్పవాళ్ళయినాసరే, డబ్బుపుచ్చుకొని యితరుల పిల్లల్ని యిలా చూడడానికి నామోషీ పడరు. పెద్దవాళ్ళు బయటకు వెళ్ళి వచ్చినప్పుడు, ఇంట్లో పిల్లలదగ్గర "సిట్టరు"ని పెట్టి వెళతారు తప్ప, పిల్లలను తమతో తీసుకొని వెళ్ళరు. సాధారణంగా టీనేజి యువతీ యువకులు పిల్లలు యీ పని చేస్తూ వుంటారు. గంటకి ఏభైసెంట్లు పుచ్చుకుంటారు. అంతగా డబ్బు యిచ్చుకోలేనివాళ్ళు "ఎక్స్చేంజ్ బేబీ సిట్టింగు" ఏర్పాటుచేసికొంటారు-- అంటే ప్రక్కింటివారు సినిమాకి వెళ్ళినప్పుడు వాళ్ళపిల్లల్ని మనం చూడడం, మనం సినిమాకు వెళ్ళినప్పుడు మన పిల్లల్ని వాళ్ళు చూడడం. బేబీ సిటింగు ఏజన్సీలు కూడా వుంటాయి. ఇలా చేయడంవల్ల పిల్లలకి బయట ప్రపంచం అంటూ ఒకటి తెలియకుండా పోతుం దనుకునేరు. పిల్లలకి పార్టీలు విడిగా ఏర్పాటు చేస్తారు. చిన్నపిల్లలకని ప్రత్యేకంగా తీసిన సినిమాలకి వాళ్ళని పంపుతారు. ఈ సినిమాలు సాధారణంగా శనివారం వేస్తారు.

పిల్లలకి చిన్నప్పటినుంచీ ఎదుటివారిని, యింటికి వచ్చిన అతిథులను మర్యాదగా సంబోధించడం, గౌరవంగా మాట్లాడడం అలవాటు చేస్తారు. పిల్లలలో నోటి దురుసుతనం చాలా తక్కువ. ఎవరైనా ఏదైనా యిస్తే వెంటనే "థాంక్సు" చెబుతారు. ఇంటికి వచ్చిన వాళ్ళని చూసి సిగ్గుపడి పారిపోకుండా, పలకరిస్తారు— చిన్నపిల్లలు సహితం, భయపడకుండా, చక్కగా, సరదాగా కబుర్లు చెబుతారు. ఇక్కడ పిల్లల్ని కొట్టకూడదని ఒక చట్టం వుంది. ఏకారణంవల్లనేను, పిల్లల్ని కొట్టకుండ సన్మార్గంలో పెట్టడానికి ప్రయత్నిస్తూ వుంటారు. పిల్లల్ని మందలించవలసివస్తే, యింటికి వచ్చిన స్నేహితులు, బంధువులు అంతా వెళ్ళిపోయిన తర్వాత మందలిస్తారు గాని, నలుగురి ఎదుటా వారిని తిట్టి చెప్పరు. ఇక్కడికి వచ్చి నేను, పది పదిహేను ఏళ్ళ నిండేవరకూ కాఫీగాని, టీగాని, త్రాగే పిల్లల్ని నేను చూడలేదు.

పైన చెప్పినవిధంగా పెంచడంవల్ల అమెరికాలోని పిల్లలంతా సన్మార్గులుగాను, విద్యావంతులుగాను తయారవుతున్నారనుకోకండి. ఇక్కడ కూడా బాల నేరస్థులు చాలమంది వున్నారు-- మన దేశంలోకంటే ఎక్కువేమో కూడా. ఈ సంఘంలో వున్న అనేకమైన దురాచారాలు పిల్లలు వివిధంగా పాడవడానికి దారితీస్తున్నాయి. కనుక మనదేశంలో పిల్లల్ని పెంచేపద్ధతి మంచిదా, అమెరికన్లు పెంచేవిధానం మంచిదా అని తర్కిస్తే, సమాధానం చెప్పడం కష్టం. కాని అమెరికన్సులోవున్న మంచి అలవాట్లని కొన్ని మనం అవలంబించి ఆచరణలో పెడితే బాగుంటుందని నాకనిపించింది

— వేమూరి ఉమ

బందిపోటు దొంగ రక్తాభిషేకం

'దేవుడా! నీకు దయలేదు! నాకీ ఆపద లెందుకు తెచ్చిపెట్టావు? నేనీ చెడ్డ వెలా పోషించాలి? ఈ బుద్ధిమాలినవాడికి కనీసం నా ఎముక లయినా వండిపెట్టగలిగితే బాగుండును!' అంవఢేవ్ గ్రామంలోని నాగనాథాలయం ముందు నుంచుని ఇలా మొరపెట్టుకుంది ఒక యువ వితంతువు ఆమె బిడ్డకి రెండేళ్లు ఉండవచ్చు. ఇక బాధపట్టలేక వాడిని కొట్టటం మొదలుపెట్టింది.

అది 13 వ శతాబ్దం. ఈ సంఘటన ప్రాతఃకాలంలో జరిగింది. లోపల పూజారి హారతి ఇవ్వటం ముగించి దేవుడికి ప్రసాదం అర్పిస్తున్నాడు, బయటి దీనదృశ్యం చూసి అతని గుండె కరిగిపోయింది. ఆమె వంక తిరిగి 'తల్లీ! ఎందు కిలా కొడుతున్నావు ఈపాపాయిని?' అనిఅడిగాడు.

'ఏమిటేం చెయ్యమంటారు బాబూ! మీ చేతిలోని ప్రసాదంకోసం మారాం పెడుతూంటేనూ? కొన్ని రోజుల ముందే ఆ గజదొంగ నామ్‌దేవ్ నా మొగుడు ప్రాణాలని మింగేశాడు. నా మొగుడు ఒక రాజభటుడు. నామ్‌దేవ్‌ని పట్టుకొమ్మని దళాన్ని పంపిస్తే ఇలా జరిగింది! అప్పటి నుంచి ఇద్దరం పస్తులుంటున్నాము. అంతటితో పోయినా సరే. కాని ప్రసాదంకూడా కావాలంటే ఎలాగూ?' అని జవాబు చెప్పింది ఆ అమ్మాయి.

ఈ మాటలు విన్న అక్కడివారు మరి కొందరూ కూడా చలించారు. వారిలో ఒక యువకుడు చాలా ఠీవిగా ఉన్నాడు. మంచి పట్టుబట్టలు వేసుకుని ఉన్నాడు. చక్కటి గుర్రంమీద ఎక్కొచ్చాడు. అతని తల సిగ్గుతో వాలిపోయింది. కళ్ళ వెంబడి నీరు కారాయి. అరచేతితో నుదుటినికొట్టుకున్నాడు. ఒక్క ఉదుటున గర్భగుడిలోని లింగాన్ని సమీపించి, కత్తిని బయటికి లాగి తలమీద పొడుచుకున్నాడు! తర్వాత ఆ రక్తంతోనే లింగానికి అభిషేకం చేశాడు.


ప్రేక్షకులు ఈ దృశ్యాన్ని చూసి అదిరిపోయారు. అతని చేతిలోని కత్తిని లాగేసుకున్నారు కొందరు. 'అయ్యలారా! నేను మహాపాపిని! ఈ పరిహారం చాలదు! నన్ను రాజుగారి ముందుకి ఈడ్చుకుపొండి! తగిన శిక్ష ఉరికంబంమీదనే దొరవాలి నాకు! దుష్ట చోరుడు నామదేవ్‌ని నేనే... ఎందరి ప్రాణాలని తీశాను! ఎందరికి దుఃఖం కలిగించాను!' అని వాపోయాడు ఆ యువకుడు. ఇంతలో రక్తస్రావం అధికం అయి అతను స్పృహ కోల్పోయాడు. అర్చకుడు, మరి కొందరు అతని గాయానికి కట్టుకట్టి ఉపచారాలు చేశారు. తెలివి వచ్చినతర్వాత నామదేవ్‌ని పంఢర్‌పూర్ వెళ్ళమన్నారు. విఠోబా సేవచేసి పాపాలని కడిగివేసుకోమన్నారు. నామ్‌దేవ్‌వారు చెప్పినట్లే పండరీపురానికి వెళ్ళిపోయాడు...

నామ్‌దేవ్ ఒక దర్జీ కుటుంబంలో జన్మించాడు. చెడు సావాసాలు చేసి చిన్నప్పుడే బందిపోటు దొంగ అయిపోయాడు. కాని, చివరికి గొప్ప భక్తుడయిపోయాడు. ఇతను జ్ఞానేశ్వర్ సమకాలీనుడు. అతను కూడా తను ఎప్పుడు తీర్థయాత్రలకివెళ్ళినా నామ్‌దేవ్‌ని వెంట తీసుకుపోయేవాడు. 1270 లో జన్మించిన నామ్‌దేవ్ తన ఎనభయ్యవయేట చనిపోయాడు.

నామదేవ్ మహారాష్ట్రీయుడు. కాని, 20 సంవత్సరాలు పంజాబులో ఉండి అక్కడ తన భాగవత ధర్మ ప్రచారం చేశాడు. గురునానక్, కబీర్, రోహిదాస్ -- వీరందరూ నామ్‌దేవ్‌ని తమకే గురుతుల్యుడన్నారు. గ్రంథసాహెబ్‌లో నామ్‌దేవ్‌పద్యాలు అరవయి ఒకటి ఉన్నాయి. పంజాబులో నామ్‌దేవ్‌పేర ఎన్నో దేవాలయాలు కట్టారు...

—ఎస్.

నువార్ ఎలియా–హక్గలా



ఫొటోలు, వ్యాసం: ఎన్. రామకృష్ణ

నువార్ ఎలియాలోని విక్టోరియా వనంలో ఒక దృశ్యం,


భారతదేశానికి ఉదకమండలం ఎలాగో 'నువార్ ఎలియా సిలోన్‌కి అలాగ. ఇది సుమారు 1200 అడుగుల ఎత్తున ఉంటుంది. పయికి వెళ్ళటానికి రయిలూ, రోడ్డూ రెండూ ఉన్నాయి. దారివెంబడే పక్కని జలపాతాలు ఎన్నో చూడవచ్చు; లోయలనిండా అందమయిన సరస్సులు!

నువార్ ఎలియాలో విక్టోరియా పార్కు చాలా అందంగా ఉంటుంది. దీనిని 1863 లో వేశారు. పువ్వులు పూసేకాలం మార్చినుంచి మేనెల దాకా. ఇక్కడ ఉష్ణోగ్రత 70 డిగ్రీలు (ఫా) దాటదు, 55 డి. కి తగ్గదు. సాలుకి 60 అంగుళాలు వాన పడుతుంది.

నువార్ ఎలియా దగ్గరే హక్గలా తోటలు ఉన్నాయి. ఇది లోక ప్రసిద్ధి పొందిన వృక్షనిధి.

ఇక్కడ వృక్ష శాస్త్రానికి సంబంధించిన పరిశోధన ఎంతో జరిగింది, జరుగుతోంది. సీతాదేవిని రావణాసురుడు నిర్బంధించినది ఈ తోటలోనే అంటారు. అశోకవనం ఇంకా ఉంది. సీతారామలక్ష్మణుల గుడి కూడా ఉంది.

ఈ రెండు ఉద్యాన వనాలూ సింకోనా మొదలయిన చెట్ల అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయి.



హక్గలా ఉద్యానవనం దృశ్యం.



ఉత్తరదక్షిణ బాంధవ్యాలు

ఉత్తరాదివారికీ, దక్షిణాదివారికీ యుగయుగాలనుంచి సంబంధ బాంధవ్యాలు ఉన్నవి.

అర్జునుడు తీర్థయాత్రలు చేస్తూ దక్షిణదేశం వచ్చి పాండ్యదేశ ప్రభుని పుత్రిక చిత్రాంగదను వివాహమాడినట్లు తెలుస్తున్నది, మహాభారత కథనుబట్టి.

దశరథమహారాజు అంతకు ముందు యుగంలోనే దక్షిణదేశీయుల కన్యను వివాహం చేసుకున్నాడు.

ఈ సంగతి చాలామందికి తెలియకపోవచ్చును.

భారతదేశంలోని సనాతన సంప్రదాయం ప్రకారం వివాహాదులు సమాన ప్రవరగలవారితో చేసుకోకూడదు. ఆ విధంగానే సగోత్రీకులతోనూ, సమానంగా ఉన్న ఇంటిపేర్లు కల కుటుంబాలతోనూ వివాహాలు జరపడం కూడదు.

ఏ దేశపురాజులు ఆ దేశపు రాజకుమార్తెలనే పెండ్లి చేసుకోవడమూ కుదరదు

దశరథమహారాజు అయోధ్యానగరం ముఖ్యపట్టణంగా కోసలదేశాన్ని పరిపాలిస్తూ వుండేవాడు గదా!

ఈ విషయం రామాయణ కథ విన్నవారందరికీ—బాలులు మొదలుకొని వృద్ధులవరకూ—పండితులకే కాకుండా పామరులకూ తెలియును.

అంటే ఆయన కోసలదేశానికి ప్రభువన్నమాట!

ఆయన భార్యలు ముగ్గురిలోనూ కౌసల్య కోసలదేశపు రాజకుమార్తె, శ్రీరామచంద్రుని జనని!

ఇక్కడ ఒక సందేహం కలగవచ్చును—

కోసలదేశపు రాజయిన దశరథమహారాజు కోసల రాజపుత్రికనే యెలా వివాహం చేసుకున్నాడు?

ఇది ధర్మవిరుద్ధంకాదా? వసిష్ఠాది మహామునులందరూ దీని కెలా సమ్మతించారు?—అని.

నిజమే! కోసల దేశాధీశ్వరుడైన దశరథుడు వివాహం చేసుకున్నది కోసల రాజు కుమార్తెనే! కాని, తాను రాజ్యం చేస్తున్న కోసలదేశానికి సంబంధించిన కన్యకను పెండ్లాడలేదు.

కోసలదేశాలు రెండున్నాయి; ఉత్తర కోసలమనీ, దక్షిణకోసలమనీన్నీ, దశరథుడు పాలించిన దేశం ఉత్తరకోసలం; కాళిదాసు రఘువంశంలో తొమ్మిదో సర్గ మొదట

'పితురనంతర ముత్తరకోసలాం
సమధిగమ్య సమాధిజితేంద్రియః,
దశరథః ప్రశశాస...'

అని యీ విషయాన్నే చెప్పి ఉన్నాడు.

కౌసల్యాదేవి దక్షిణ కోసలదేశపు రాజకుమార్తె. అది యిప్పటి మధ్యప్రదేశ రాష్ట్రానికి చెందిన బస్తరు ప్రాంతం. దక్షిణ కోసలదేశపురాజు ఆంధ్రుడనీ, శ్రీరాముడు ఆంధ్రరాజుల దౌహిత్రుడనీ కొందరు చరిత్రకారులంటారు.


దక్షిణ కోసలదేశంతో ఉత్తర కోసలరాజు సంబంధం చేసుకోవడంవల్ల ఉత్తర, దక్షిణ దేశస్థులకు సంబంధ బాంధవ్యాలు అతిప్రాచీనకాలంనుంచి వస్తున్నవని గట్టిగా చెప్పవచ్చును.

దక్షిణ కోసలదేశంలో ఆంధ్రులు చాల కొలది సంవత్సరాల క్రిందటివరకే నివసిస్తూ ఉండేవారు. ఆంధ్ర బ్రాహ్మణులలో 'కాసలనాటి' శాఖ వున్నది. అది కోసలనాడు క్రమంగా కాసలనాడుగా మారింది. శ్రీనాథ మహాకవి కాలానికి 'కాసలనాటి' వ్యవహారమే స్థిరపడిపోయింది అతడు 'కాసలనాటివారి కన కాంగిని చూచితి సీళ్ళరేవునన్' అని చెప్పియున్నాడు.

ఈ కాసలనాటి వారి ప్రాచీనులు దక్షిణ కోసలదేశంలో నివసించినవారే!

చారిత్రకదృష్ట్యా ఆ దేశం ఆంధ్రప్రాంతమే! రాజకీయంగా యిప్పుడు మధ్యప్రదేశంలో చేరిపోయింది గాని.

ఆ కాలంలో భాషాభేదం గురించి తెలియదుగాని, సంబంధ బాంధవ్యాలకు భాషాభేదం యేమాత్రమూ అడ్డు తగడం లేదని తెలుస్తూ ఉన్నది. ●



మనిమల్లె

అచ్యుతవల్లి

జరిగిన కథ

కవిరాజ ధన్వంతరీ నిలయం వరసయ్యగారికి ఇద్దరు కవలలు ఇద్దరు కొడుకులు పెద్దపిల్ల కామేశ్వరి పెళ్ళికి ఎదిగి వుంది తర్వాత వాడు చిట్టిబాబు కాలేజీలో చదువుతున్నాడు తర్వాతది సుభద్ర. చిన్నవాడు జగ్గూ సెకండ్‌ఫారం చదువుతున్నాడు భాగ్య, జగదాంబ, పిల్లలా అంతా ఆయన సంపాదన మీదే ఆధారపడి వున్నారు కామేశ్వరి కంటె సుభద్ర అందంగా వుంటుంది కామేశ్వరికి రెండు సంవత్సరాలు వెదికినా ఏ ఒక్క సంబంధమూ స్థిరపడడం లేదు వస్తోతా వున్నట్టుగానే, ఆ రోజు కూడా ఒక సంబంధం వచ్చింది. దాని చెడగొట్టడానికి గవర్రాజు చేసిన ప్రయత్నం విఫలమైనట్టుంది పెళ్ళికి పిల్ల నచ్చిందని కట్నం కానుకలు ఎక్కువ యిస్తే చేసుకుంటా రని ఉత్తరం వచ్చింది

3

తాతయ్యగారికి, వరసయ్య వ్యవహారం ఏమీ నచ్చలేదు. ఆయన మధ్యవర్తి వ్రాసిన లేఖ చూసి ధాంధూం అంటూ చిరాకుపడుతున్నాడు. రామనాథంకు చిన్నప్పుడే తల్లీతండ్రీ చనిపోయేరు తాతయ్య, రామనాథం తండ్రి అన్నదమ్ముల పిల్లలు రామనాథాన్ని, తల్లీ తండ్రీ పోగానే దయగా తనతో తీసుక వచ్చేడు అప్పటికి రామనాథానికి ఆరేళ్లుండేవి వీధిబళ్లో పుస్తకంపట్టి చదువుకునేవాడు అప్పటికి తాతయ్య దేవమ్మల కింకా సంతు కలగ లేదు. అన్నగారు పోయేరని పరామర్శకి వెళ్లిన తాతయ్య, ఆరేళ్ల రామనాథాన్ని వెంట పెట్టుకుని వొచ్చాడు దేవమ్మ ఆ అనాథ బాలుణ్ని చూసి ముఖం చిట్లించింది

'ఇంటికి వెళ్తే వాకు పరామర్శించ టానికి వీడు తప్ప ఇంకెవళ్లూ కనపళ్లేదు! అప్పుడే చీనయ్య భార్య పోయి సంవత్సరం అయింది! మాట కైనా మనకి వ్రాసేడు కాదు పాపం! సంవత్సరంలోగే తనూ భార్యని కలుసుకున్నాడు!' అన్నాడు సామభూతిగా తాతయ్య.

'ఏమిటో! ఎవళ్లెలాపోతే మనకేం వచ్చింది? నానిలేని వరదా, పిల్లలేని పెంటా ఎవళ్లు భరాయిస్తారు? హాయిగా పిల్లలు లేనందుకు కులాసాగా కాలం గడపక ఎందుకొచ్చిన రంధి ఇది! ఈ రోజుల్లో కడుపున పుట్టి పెరిగిన వాళ్లే, పెరిగి పెద్దయినాక కన్న వాళ్లని కాళ్ల రాస్తున్నారు! అల్లాంటిది దత్తునాళ్లు చూస్తారా, చేస్తారా! వేలన పోయేది నెత్తికి రాసుకోటం కాని!' అని సాగతీసింది దేవమ్మ.

దేవమ్మ దృష్టిలో తాతయ్యది అమాయికపు బంధుప్రీతి! నిజానికి తాతయ్య దేవమ్మ అనుకున్నంత అనాథ రక్షకుడు కాడు! తాతయ్యకి ఆ వూళ్లో పదెకరాల వరకూ పొలం వుంది. రామనాథం తండ్రి చీనయ్యకు కూడా నాలుగెకరాల పొలం, తాతయ్య పొలం ప్రక్కనే వుంది. అన్నదమ్ముల పంపకాల్లో రాగా, రాగా, తాతయ్యకీ, చీనయ్యకీ ప్రక్క ప్రక్క పొలాలు వొచ్చాయి. చీనయ్య పొలం బాగా పల్లంగా వుంటుంది. తాతయ్య పొలం మెరక! నీటివంతులు కూడా ముందు చీనయ్యకి వచ్చాక, తర్వాత తాతయ్యకి వస్తాయి. మెరక అవటం వించి పొలానికి చప్పున నీరు ఎక్కదు. తాతయ్య పొలంలో మెరక తీయించి పల్లం చేయించాలంటే చాలా సొమ్ము ఖర్చు అవుతుంది. బోదె చీనయ్య పొలంలోంచి వున్నందున చీనయ్య పొలానికి ఏమీ బలం చేయక పోయినా, పొలు తిరిగేసరికి ఎల్లాలేన్నా నాలుగె రాలకీ, నలభయిబస్తాల గింజలూ రాలేవి! తాతయ్య చేను పేరుకి పదెకరాల ఖండిక కానీ, పంటకి పెద్దమ్మే వుండేది. ఎంత సత్తువచేసినా ఎకరాకి పాలుగియిదు బస్తాలకంటే ఎక్కువ ధాన్యం దిగుబడి అయ్యేదికాదు

తాతయ్య, ఆ వూరి ఎలిమెంటరీ స్కూలులో ప్రధానోపాధ్యాయ పదవి నిర్వహిస్తూ వుండేవాడు అదీకాక, పోస్టాఫీస్‌లో పోస్టుమాస్టరు పనికూడా చేసేవాడు. దానా దీనా ఏరుకున్న రూపాయలతో, తాతయ్య జీవితం తాపీగా గాలి వాలుగా వున్న పడవప్రయాణంలా జరిగిపోతూంది. దేవమ్మ అయినా స్వతహా పిసినారి కాదు. ఆ గ్రామంలో ఎవళ్లు నీళ్లాడినా, పాత బియ్యం, పాతబెల్లం, నువ్వులనూనె, కాయపు సామానూ ఇవ్వకుండా వుండేదికాదు. రామనాథానికి తల్లి వెంపు ఇద్దరు మేనమామలున్నారు. కాని, చీనయ్యభార్య పోయినప్పుడు వచ్చికూడా, వాళ్లు రామనాథం పెంపు విషయంలో ఏమీ శ్రద్ధ తీసుకోలేదు అభిమానానికి చీనయ్య 'నా బిడ్డ నాకు పెంచుకోవటానికి బరువు కాదు ' అనుకున్నాడు కాని, పెంచి, రామనాథంవల్ల తన అక్కర తీర్చుకోకుండానే చీనయ్యని మృత్యుదేవత ఆహ్వానించింది. రామనాథం మేనమామలు దూరంగా ఎక్కడో ఉత్తరదేశాన్న ఉద్యోగాల్లో

వున్నారు. అంచేత చినయ్య చనిపోయిన వార్త అందినా, ఈ కసుగాయని ఏమని పరామర్శించుతాం? అన్నట్లుగా ఇంటి ఛాయలకైనా రాలేదు. ఇంక ఒక్క తాతయ్యకే అన్నివిధాలా రామనాధంని పెంచవలసిన బాధ్యత కన్పించింది. వూరి కరణంగారూ కొంతమంది పెద్ద మనుష్యులుకూడా ఆ సవరణవే ప్రతిపాదించారు.

పయివాళ్ళ ఎవరన్నా రామనాధాన్ని పెంచితే తాతయ్య పొలం మరింత బీడు పడిపోతుంది. పయివాళ్ళ చినయ్య అంత ఉదారంగా తాతయ్య పొలానికి నీటి సరఫరా చేస్తారా? తమకా నడివయసు దాటి పోతూంది. ఇంక జీవితంలో సంతు కలుగుతుందన్న ఆసక్తి మూడువంతులు నీళ్ళ వదులుకోవచ్చును! తమ వంశంలోనివాడు, తమ ఇంటిపేరిటవాడు! పెంచితే తప్పేముంది! వాడు పెద్దవాడై వుద్యోగస్థుడైనదాకా నాలుగెకరాల పంట తనదేకదా! ఆరేళ్ల పసివాడు నలభయి బస్తాల ధాన్యాన్ని నెమరువేయలేడు కదా! ఆ పంట డబ్బుతో ఈలోగా తమ పొలంలో మెరకతీయించి పల్లం భూమిగా చేసుకోవచ్చును! అనుకొని ఇవన్నీ క్రింద మీదా ఆలోచించి వూళ్లో పెద్దవాళ్లని సంప్రదించి రామనాధాన్ని స్వంతం చేసుకున్నాడు తాతయ్య.

దేవమ్మ ముందురోజుల్లో, 'అభాగ్యపు సంత వచ్చిపడింది' అని సణుగుకున్నా రానురానూ, రామనాధం బుద్ధిమంతతనానికి కట్టుబడిపోయింది. రామనాధం చాలా నెమ్మదైనవాడు. చదువులో మంచి చురుకుగా వుండేవాడు. దేవమ్మ అంటే వినయ విధేయతలతో మసలుకునేవాడు సహజంగా పిల్లల్లో వుండే నిర్లక్ష్యం, అల్లరితనం, రామనాధంలో మచ్చుకైనా కనపడేవికావు! ఒక్కొక్కప్పుడు దేవమ్మ అనుకునేది.

'పిచ్చి వెధవ! పుట్టు మేధకుడు! స్వంత తల్లితండ్రులవద్ద ఎలావుండునో పాపం!' అని జాలిపడేది. రామనాధం వచ్చిన సంవత్సరానికి, ఎవరూ అనుకోకుండా దేవమ్మకి గర్భం వచ్చింది.

'బిడ్డ వొచ్చిన వేళా, గొడ్డు వొచ్చిన వేళా! అంటారు దేవమ్మో! రామయ్య కాళ్ల చలవ!' అన్నారు గ్రామస్థులు.

దేవమ్మకి, రామనాధం, అనాధబాలుడులా కన్పించలేదు. వరప్రసాదిలా కన్పించాడు. ఇంక దేవమ్మకి రామనాధం పంచప్రాణాలూ అయిపోయేడు.

'ఈ వయసులో ఇంకా ఇంకా, కనగలమా, పెంచగలమా! కొడుకంటూ వున్నాడు కనుక, ఆడపిల్ల కలిగితే బాగుండును.' అనుకుంది దేవమ్మ. కాని, దేవమ్మకి కొడుకే కలిగాడు.



'చూసిరే! ఇద్దరూ, నాకు రెండు కళ్ళలా వుంటారు.' అనుకొంటుంది దేవమ్మ. 'మాధవ' కూడా రామనాథంలాగే, అణకువగా వుండేవాడు. తల్లిదండ్రుల మాటలకి ఎదురు చెప్పేవాడు కాదు అన్నని చూసి తమ్ముడూ కూడా కుదురుగా వుంటాడు, అనుకునేవారు. తాతయ్యగారిల్లు సిరిసంపదా పెరిగిపోయింది. రామనాథం పొలంమీద వచ్చే డబ్బుపెట్టి తాతయ్య తమ పొలంలోని మెరక అంతా తీయించారు. చక్కని పాటిమట్టి రిబ్బర్ని కొని పొలం అంతా పాటిమట్టి వేయించారు. దేశంలో వున్న ఆహారలోపంవల్ల ప్రభుత్వం వ్యవసాయదారులందరికీ, ఏటికి రెండుపంటలు పండించటానికి అనుమతి యిస్తోంది!

తెరంటే సాలు గిర్రుమని తిరిగేసరికి, రెండు పంటలవల్లా మూడు వందల బస్తాల గింజలు దాకా ఇంటోకి కళ్ళకి కనపడుతోంది. తాతయ్యగారు, పెద్దవాళ్ళు అయిపోయాడు. రామనాథం పొలానికి వస్తాలు కూడా ఈ 'పేరు'నే కట్టేవాడు తాతయ్య! అంచేత రామనాథానికి తనకి నాలుగెకరాల పొలం వున్నట్లు కూడా తెలియదు. రామనాథం, బి. ఎ. బి ఇడి. చేసి, పట్నంలోవున్న ఒక హైస్కూల్లో లెఖ్ఖల టీచరుగా పనిచేస్తున్నాడు. మాధవ కూడా ఆ పట్నంలోనే ఒక కాలేజీలో, బి. యస్ సి. చదువుతున్నాడు. రామనాథం, తాతయ్యగారు దానధర్మ హృదయం వల్ల, తన్ని పెంచి పెద్దచేసి, చదువు చెప్పించి, ఉన్నత వ్యక్తిగా సంఘంలో నిలబెట్టారని భావించేవాడు. ఆయన పట్ల ఒక కృతజ్ఞతా భావంతో రామనాథం మనస్సునిండి వుండేది. తన మాటకు ఎన్నడూ ఏ విధంగానూ ఎదురు చెప్పని రామనాథం అంటే 'తాతయ్య' గారికి సద్భావంగానే వుండేది. కాని, 'మాధవ'తో సమానంగా, చేసి చూడగలగటం అతనికి చేతనయ్యేది కాదు దేవమ్మకి మటుకు, 'పెద్దాడు' అంటే, 'మాధవ' కన్నా ఎక్కువ ప్రేమగా వుండేది. తమని కొలిచారి పాలాలనుంచి తప్పించిన దేవుడు మాతలా ఆమె కళ్ళకి రామనాథం కన్పించేవాడు. [illegible]

మంటూ, చాలామంది బంధువులు ముందుకు వచ్చేరు.

'అబ్బాయి పెద్దవాడివయ్యావోయ్! నీ కోసం సంబంధాలు వస్తున్నాయి! ఏదో వకటి నచ్చిందనిపించు! మీ అమ్మకి కోడలితో దెబ్బలాడాలని వకటే ముచ్చటగా వుందట!' అన్నాడు తాతయ్య.

'మీ ఇష్టం!' అన్నాడు రామనాథం.

పిల్లనిస్తామంటూ వచ్చిన వాళ్ళ ఇళ్ళకు, పెళ్ళి చూపులకి వెళ్ళటం మొదలెట్టారు రామనాథం ఇంట్లో వాళ్ళు. రామనాథానికి, ఆ స్టేజి ఫేషన్సు నచ్చవు! కాలేజీలో చదివే రోజుల్లో కూడా, అతను, ఆడపిల్లల జోలికి పోయేవాడు కాదు. కొంతమంది క్లాసుమేట్స్, అతనికి ఋష్యశృంగుడని పేరుపెట్టి ఏడిపించే వాళ్ళు కూడా! అతను ఏమీ అనకుండా నవ్వి వూరుకునేవాడు. రామనాథానికి ఈ పెళ్ళి చూపుల తతంగం కూడా నచ్చేది కాదు. కాని, పిల్లని చూడకుండా, ఎలా, వప్పుకోవటం జరుగుతుంది? అందుకని తప్పనిసరిగా, ఈ పెళ్ళి చూపులకి వెళ్ళే వాళ్ళు.

ఒకసారి, ఒక చిన్న వూరు పెళ్ళి చూపులకని వెళ్ళాడు. కూడా తల్లి దేవమ్మ, తమ్ముడు మాధవ కూడా వున్నారు.

'మినప సున్ని, జంతికలూ' ఫలహారం పెట్టేరు. కంచుగ్లాసుల నిండా చిక్కటి కాఫీలు ఇచ్చారు. కాఫీ ఫలహారములు సేవించటం అయినాక, పిల్లని తీసుకవచ్చి చాపమీద కూర్చోబెట్టారు. ఆ పిల్ల తలని భూమిలోకి పాతేసింది! ఎంతకీ తల ఎత్తదు.! తల్లో ముద్దబంతి పూల చెండుమీద అరచేయంత నాగరం, గట్టిగా బిగించివేసిన జడ క్రింద జడగంటలూ! మెళ్ళో ఇత్తడివాటెల్లా పాతబడిన గొలుసులూ! పెద్ద పట్టు చీరతో పదిలంగా చుట్టబడిన ఆ పిల్ల పదిహేనేళ్ళ వయస్సూ, రామనాథానికి అపరపంచవేళ, సింహాచలం కొండమీద నించుని క్రింద లోయలోనికి చూస్తే కనబడే చిక్కని చీకటిలా కనపడింది. [illegible]

డగా, అప్పుడు చటుక్కున జ్ఞాపకానికొచ్చింది, తమ పిల్ల సంగీత జ్ఞానము ఆ పిల్ల అన్నయ్యకి!

'ఉండండి! మా పిల్ల పెట్టె వేస్తుంటోంది! పాడుతుంది వినండి!' అని బలవంతపెట్టాడు రామనాథం వాళ్ళని పెళ్ళికూతురు అన్నయ్య!

'అవశ్యం! శ్రవణీయం!' అనుకుంటూ కూర్చున్నారు మళ్ళీను.

హార్మోనియం తెచ్చి ఆ పిల్లముందు పెట్టారు. ఆ పిల్ల కాసేపు గునిసించుకుని గునిసించుకుని హార్మోనియం వాయించటం మొదలెట్టింది.

'గొంతుతో పాడు!' అని ఆడపెళ్ళి వారి బంధువుల్లో ఒకరు హెచ్చరించారు.

ఆ స్వరాలు ఒక స్థాయిలో వుంటే, ఈ పిల్ల ఇంకో స్థాయిలో ఆరుస్తూ స్వరాలు వాయించటం మొదలెట్టింది.

'ఏదన్నా కీర్తన పాడు!' అన్నారు — ఆ పిల్ల తల్లిదండ్రులు.

'నీవు లేక వీణా పలకలే నన్నది!' అంటూ మొదలెట్టింది. వాళ్ళకి అదే కీర్తన! రామనాథంకు చెప్పలేనంత నవ్వు వొచ్చింది పాడటం పూర్తి అయినాక మాధవ అడిగాడు,

'బాగా పాడింది. ఎక్కడ నేర్పించారు?'


'ప్రక్కవూరినుంచి వొస్తాడు పాట పంతులు. నెలకి ఇరవయి రూపాయిలిచ్చి చెప్పిస్తున్నాము. ఇరవయి కీర్తనలొచ్చాయి!' అన్నాడు పెళ్ళికూతురి అన్నయ్య.

'బాగుంది! మంచి శ్రద్ధగా నేర్పిస్తున్నారు!' అన్నాడు మాధవ.

'నేర్పించకపోతే ఎలా! బస్తీల్లో వుద్యోగాలు చేసేవాళ్ళకే ఇచ్చిచేయాలని, మా నాయన మాచేత చేతిలో చేయి వేయించుకుని మరీ ప్రాణం వొదిలాడు. మరి మాలా, నేల దున్నుకుని బతికే వాళ్ళకి ఎలావున్నా ఫరవాలేదు కాని, వుద్యోగస్థులకి చదువు సంగీతం లేకపోతే నచ్చుతుందా?' అన్నాడు పెళ్ళికూతురు అన్నయ్య. 'ఇంకో కీర్తన పాడు' అని హెచ్చరించాడు చెల్లెల్ని. ఆ పిల్ల హెచ్చుస్థాయిలో హార్మోనియం

క్రొత్త


టినోపాల్ యొక్క మితవ్యయ ప్యాక్



టినోపాల్ యిపుడు కొత్త మితవ్యయ ప్యాకులో కూడా దొరుకుతుంది. ఇప్పుడు బట్టలను యిది వకటి కంటె తక్కువ ధరలో తెలుపు చేయ వచ్చును—టినోపాల్ యొక్క కొత్త మితవ్యయ ప్యాకుతో—నేడే కొనండి. ఒక ప్యాక్ చాలా రోజులు వచ్చును—చాలా పొదుపుచేయును మీ కుటుంబము యొక్క బట్టలను ఎప్పుడునూ టినోపాల్‌తోనే తెలుపుచేయుడు. శాస్త్రయుక్తమైన తెలుపుచేయువస్తువు. చంచాలో నాల్గవవంతు ఒక బాల్టీడు బట్టలను తెలుపు చేయును.

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్

ఏరుకొనుటకు మూడు టినోపాల్ ప్యాకులు:



బాల్టీకి సరిపోయే పొట్లము — రెగ్యులర్ ప్యాక్ — కొత్త మితవ్యయ ప్యాక్


® 'టినోపాల్' జె. ఆర్. గైగీ, ఎస్. ఎ. బాసెల్, స్విట్జర్లెండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

సుహృద్ గైగీ లిమిటెడ్, పోస్టు బాక్సు నంబరు 965 బొంబాయి.1 (బి ఆర్.)

shilpi sgt 27a/67 tel

ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు
ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది
లోధ్ర
60 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది

కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ సికిందరాబాదు - మధుర.
బరహంపురం బెంగుళూరు

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్
నెలకు రు. 10/
వంతున సులభముగ
చెల్లించి రు. 320
విలగల 'టిలి క్వీన్'


పోర్టబుల్ 3 బ్యాండ్సు ఆల్ వరల్డ్ 8
వ్రాసిన రేటు పొందండి వివరములకు
ATLAS CO, (AP 22)
Box No. 1329, Delhi-6.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!
తెల్లమచ్చలు
"శ్విత్ర మోచన్" అన్నింటికన్నా మంచైన తెల్ల మచ్చలను, ఎరుపు మచ్చలను అతి త్వరలో పోగొట్టును. వ్యాధి యెంత కాలంగా యెంత తీవ్రంగా వున్నా పరవాలేదు. ఒక దఫా వాడి లాభం పొందండి. రోగి ఒకరికి ఒక సీ. వం॥ 1000కి ఉచితంగా ఇవ్వబడును. వ్రాయండి.
KAMLA PHARMACY - 25
P.O. Katri Sarai (Gaya)

ప:హాడుపుముళ్లా

వాయిస్తూ, 'సరవరా, కురువరా!' అంటూ కీచుగొంతుతో పాడటం మొదలెట్టింది. ఆ సంగీతంతో రామనాథానికీ, మాధవకీ కూడా చెవులు గింగుర్లెత్తిపోయాయి. వచ్చేస్తూ మాధవ అన్నాడు.

'తప్పక ఒప్పుకో అన్నయ్యా! ఆ పిల్లకి విచిత్రవేషధారణకి ఒక ప్రయిజ్ ఇవ్వచ్చును!'

'పాపం! అమాయకులు!' అంది దేవమ్మ.

ఇంకో సంబంధానికి వెళ్లారు. ఈసారి తాతయ్యగారు కూడా వచ్చాడు. ఇల్లంతా మాడరన్ స్టయిల్‌లో సర్ది వుంది. ఆ పిల్ల తల్లికి, తండ్రికి ఒక్కర్తే కూతురట! వెనకా ముందూలేని కుర్రవాడికిచ్చి పెళ్లిచేసి ఆ పిల్లాణ్ణి ఇల్లరికం తెచ్చుకోవాలని కోరికట! ఆడపెళ్లివారు, నిమ్మనీరూ, రెండేసి బిస్కట్లూ ఇచ్చి మగపెళ్లివారిని సత్కరించారు. మాధవ తన కిచ్చిన ప్లేటులోని రెండు బిస్కట్లలో ఒకటి, తెల్లని బొచ్చుకుక్కపిల్ల అతని మోకాళ్లమీదకు ఎగబ్రాకుతోంటే, దానికి ప్రజంట్ చేశాడు. పెళ్లికూతురు నాస్పెంట్‌లో ఎయిత్ స్టాండర్డ్ చదివిందట! పిల్లని తీసుకువచ్చి ఎదురుగా వున్న సోఫాలో కూర్చుండబెట్టారు. ఆ అమ్మాయి నల్లగా, పొడుగ్గా వుంది. కొంచెం ముందున్న రెండు పళ్లూ ఎత్తుగా వున్నాయి. చెవులకి పెద్ద పెద్ద బంగారపు రింగులు పెట్టుకుంది. తెల్లని స్లీవ్‌లెస్ బ్లవుజ్, తెల్లటి టెరిలిన్ చీరా ధరించింది. లేత గులాబీరంగు లిప్‌స్టిక్ పెదాలకు వేసింది. మెడలో బొడ్డుదాకా వుండే పొడుగాటి ముత్యాల హారం ధరించింది. ఆ హారం మధ్యన అరచేయియంత రాళ్లు పొదగబడిన లాకెట్టు వుంది. ఒకచేతికి పది పన్నెండు రాళ్లగాజులు, ఇంకొకచేతికి రెండువేళ్ల వెడల్పున్న నల్లటి స్ట్రాపుతోటి స్క్వేర్ వాచీ పెట్టుకుంది. ఆ అమ్మాయి కుర్చీలో కూర్చోబోతూ రామనాథాన్ని విష్ చేసి మరీ కూర్చుంది. రామనాథం ఇబ్బందిగా ఫీలయ్యాడు.

'మీరు బి. ఎ. లో క్లాసు వచ్చినట్లుంది! యం. ఏ చదవకుండా, ఈ టీచర్ ట్రయినింగ్ ఎందుకయ్యా?' అని సూటిగా రామనాథాన్ని అడిగింది.

రామనాథం తెల్లబోయి చూశాడు ఆమె వైపు! మాధవ ఆమె చొరవకి ఆనందించాడు.

'వాడికి చదవాలనే వుంది. కొన్నాళ్లు జాలీగా ఉద్యోగం చేసాక చదువుతాడు!' అని అన్నగారుగా చెప్పాడు.

'ఆర్థికంగాకూడా కలిసివస్తుంది లెండి! మీరేం చేస్తున్నారు?' అని మాధవ నడిగింది. ఒక అర్ధగంటసేపు కాలేజీలూ, అమ్మాయిలూ, అబ్బాయిల చుట్టూ వాళ్ల సంభాషణ భ్రమణం చేసింది! తాతయ్యా, దేవమ్మకీ ఆ పిల్ల అలా సదురూ, బెదురూ లేకుండా మాట్లాడెయ్యటం చోద్యంగా అనిపించింది.

తాతయ్య, దేవమ్మ అలా వింతగా చూస్తున్నా ఆ అమ్మాయి లక్ష్యపెట్టలేదు. ప్రేమలూ, కథలూ, సినిమాలూ, నూతన సాహిత్య రీతులూ, ఫేషన్లూ, ఖండాంతర్యాలూ అన్నీ సెపరేటు కాగలాడుతూ మాట్లాడేసింది. అప్పుడప్పుడు పత్రికల్లో పడుతూ వున్న ఒకట్రెండు కూడా చెప్పి, ఘళ్లు ఘళ్లు మని నవ్వింది.

రామనాథానికి, ఆ అల్ట్రా మాడర్నిటీ గొంతుపట్టేసినట్లు అనిపించింది.

'హైలీ కల్చర్డ్ ఫామిలీ!' అన్నాడు మాధవ.

'ఏమిటో! ఆ పిల్ల అలా మగాళ్ల మీదకు ఎగబడి మాట్లాడుతూంటే, ఆ తల్లీ తండ్రీ మురిసిపోవటం తప్ప కొంచెం మెచ్చగించనన్నా మెచ్చరించరు! ప్రకృతి వెట్టింత ఆడది వున్నదన్న ధ్యాసమన్నా లేదు వాళ్లకి!' అంది దేవమ్మ.

'వీళ్ల బ్రతుకులు బండలైనా! ఇంటికి 'హా' అన్న పెద్దమనుష్యులవస్తే, ఇన్ని పంచదార నీళ్లైనా, కుర్రాళ్లకిచ్చినట్లు రెండు బిస్కట్లు ముక్కలైనా ఇచ్చేది? అందుకే లక్షలకి పడగలెత్తారు! పిల్లను కాపాడబెట్టుకుంటున్నారు వీళ్లు!' అన్నాడు తాతయ్య.

'అవును మరి! వచ్చిన వాళ్లందరికీ

తెగమేస్తుతా రనుకున్నారా లేకపోతే !' అంది దేవమ్మ.

'అమ్మా ! అది అలాంటి వేడుకున్న వాళ్లు చేస్తారు కనుక మోడరన్ స్టయిల్ క్రింద వస్తుంది. అదే మనలాంటివాళ్లం చేస్తే.'

'ఛ ! వాళ్లింట్లో ఫలహారాలకే గతి లేదు !' అని చీదరిస్తారు. అన్నాడు రామనాథం.

ఏమయితేనేం ! ఏ సంబంధానికైనా ఏవో వంకలు వచ్చి పురిట్లోనే సంధి కొట్టుతూ వచ్చాయి. నచ్చటం దాకా ఏ సంబంధమూ రానే లేదు ! కామేశ్వరి ఛాయ తక్కువగా వున్నా, ఏదో సంసారపు రీతిలో వుండి, చక్కని సౌజన్యంతో కన్పించింది రామనాథానికి. ఆదివారం వచ్చి వెళ్లిపోతూన్న రామనాథాన్ని తాతయ్య ఆపేడు.

'ఈ సంగతి విన్నావా ?' అన్నాడు.

'ఏమిటన్నట్లు' చూశాడు రామనాథం. మాధవ తండ్రి ధోరణికి వింతబడ్డాడు.

'ఈ నరసయ్యకి బాగా గర్వం బలిసింది ! పోనీ, చిన్ననాటి స్నేహితుడు పించి పిల్లనిస్తానన్నాడు కదా అని చూసి రమ్మన్నాను. సరే చూసి వచ్చారు. ఏరా ! రామా ! ఎవర్ని చూసావన్నావ్ ! ఎవర్ని నచ్చానని చెప్పావ్ !' అన్నాడు.

దేవమ్మ భర్త గట్టిగా మాట్లాడటం విని, వంటింట్లోంచి అంగట్లోకి వచ్చి నిలబడింది.

'పెద్దమ్మాయిని చూసాను నాన్నగారూ ! ఆ అమ్మాయే నచ్చింది కూడా!' అన్నాడు రామనాథం.

'ఏం! అల్లా అన్నావా! మన మధ్యవర్తి నారాయుడు వ్రాసేడు చూడు ! పెద్దమ్మాయికి వేరే సంబంధం కుదిరిందట! అలలవాళ్లు కట్నం లేకుండానే చేసుకుందుకు, వొప్పుకున్నారట! కాని మనం చిన్నప్పటించి తెలిసిన వాళ్లు అవటం వించీ, మనకే ఫస్ట్ ప్రెఫరెన్స్ యిస్తారట! అంచేత తను మొదట ఇచ్చే కట్నంతో రెండో అమ్మాయి నిస్తాడట! నచ్చేమాటయితే వచ్చి చూడాల్సిందని, రెండు పెళ్లిళ్లూ ఒకసారే జరిపిస్తే తనకి ఖర్చులు కలిసివస్తాయని వ్రాసేడు. పాపం! ఈనగారు దయతలిచి, మనకు పిల్లనియ్యకపోతే, మనకు పెళ్లిళ్లు కావుకాబోలు! మనల్ని ఉద్ధరించటానికే కన్నాడా తను ఆడపిల్లల్ని!' అంటూ కోపంగా కేకలేసాడు.


'ఇంతోటి అవసరవనీ, కట్నం లేకుండా ఎవరెత్తుకు పోతున్నారు బాబూ!' అన్నాడు మాధవ! రామనాథం మనసు చివుక్కుమంది.

'నేనూ కట్నం లేకుండా చేసుకుంటాను; పెద్దమ్మాయె నాకూ నచ్చింది' అని చెప్దామనుకున్నాడు రామనాథం. కాని ఏదో తెలియని అస్వతంత్రత అతని గొంతును నొక్కిపెట్టింది.

'అసలు అన్నాయికి పెద్దపిల్లే నచ్చింది! ఆ ఇచ్చే ప్రెఫరెన్స్ ఏదో పెద్దమ్మాయిని ఇచ్చి చేయటంలో చూపితేనే బాగుండేది!' అన్నాడు. మాధవ వెంపు మెచ్చికోలుగా చూసాడు రామనాథం.

'బాగుందిరా వొరస! అసలు పెద్దపిల్ల కాటిక్కాయలా వుంటుందిట ! నారాయుడు చెప్పేడు. దానివే, కట్నం లేకుండా ఎగరెత్తుకు పోయి పెళ్లాడేవాడుంటే, ఇంక రెండో పిల్లది భూలోక రంభట! దాన్ని పెళ్లాడటం కోసం ఉభయఖర్చులూ భరించి పెళ్లాడుతామంటూ క్యూలో నిలబడి వుంటారీ పాటికి పెళ్లికొడుకులు! అన్నమాట. తిరగ వేసిన వాళ్లతో మనకేమిటి! ఇంక వాడికీ మనకి సంబంధ స్నేహాలు ఈనాటితో సరి! ఇంక వాడికేం జాబు వ్రాయను!' కోపంతో అన్నాడు తాతయ్య.

'నాన్నతో వాదించి లాభంలేదు. నువ్వు స్వతంత్రుడివి! నువ్వు ఏమీ అనకుండా వుంటే ఎల్లా!' అన్నాడు రామనాథంతో మాధవ.



'దేనిగురించి!' విస్మయంగా అడిగాడు రామనాథం

'అదేంటన్నాయ్! నీకు పెళ్లికూతురు నచ్చలేదూ!' ఆశ్చర్యంగా అన్నాడు మాధవ.

'నచ్చలేదన్నానా! నేను మటుకు!' అన్నాడు.

'అయితే నాన్నతో చెప్పు! ఆ అమ్మాయినే పెళ్లి చేసుకుంటానని' అన్నాడు.

'అదెలా! ఆమెకేదో సంబంధం కుదిరిందన్నారుటగా!' అన్నాడు నీరసంగా రామనాథం.

'కుదిరితే మటుకు! నీకు నచ్చింది! నాన్నగారు కట్నంలో మడత పేచీ పెట్టారు! దానితో వాళ్లు ఇంకేదో సంబంధం చూసుకున్నారు! ఆ కట్నం అక్కర్లేదని నీవే చేసుకుంటానంటే నీకెందుకు ఇయ్యరు? నాన్నదంతా అతిశయం! పెద్దవాళ్ల అతిశయానికి చిన్న వాళ్ల కోర్కెలు బలయిపోవాలా! కేవలం పెంచి పెద్దచేసిన వారి మాట మన్నన కోసరం, నీ మనసుకి నచ్చిన జీవన సహచరిని వదులుకుంటావా! నీవు స్వతంత్రుడివి! అర్జున పరుడివి అయి కూడా నీ మనసుని మసి చేసుకుందుకే తల వొంచావా !' తీవ్రంగా ఆవేశంగా అన్నాడు.

రామనాథం తేలిగ్గా నవ్వాడు.

'నేను ఆ అమ్మాయిని తప్ప ఇంకెవర్నీ పెళ్లి చేసుకోనని ప్రతిన పట్టానా! యిప్పటివరకు చూచిన వాళ్లల్లో ఆపిల్ల నచ్చిం దన్నాను. వాళ్లు ఇష్టపడితే పిలిచారు. మనం చేసుకోదలిచి వెళ్లాము. చూసి నచ్చిందన్నాము. ఈ లోగా వాళ్లకి ఇంకో మంచి సంబంధం లాయకీగా దొరికింది చేసుకుంటున్నారు మనం వెళ్లి అడ్డుపడడం ఎందుకు? మనకి అంతకన్నా మంచి సంబంధం దొరికే యోగం వుందేమో !' నిర్లిప్తతగా అన్నాడు.


'ఏం వెట్టి వేదాంతము చెబుతా వన్నయ్యా ! చూసీ చూడగానే, ఆమె నీకు ఎంతగానో నచ్చింది. కాని నాన్న మాట గౌరవం కోసరం ఇల్లా అంటున్నావు' ఆవేదనగా అన్నాడు మాధవ.


'మొత్తానికి భావుకుణ్ణనిపించుకున్నావు!' నవ్వాడు రామనాథం.

(ఇంకా ఉంది)



పరమానందయ్య కథ!
బ్రహ్మ కష్టాలభూతాన్ని సృష్టించాడు
పొమ్ము! భూలోకమున వసింపుము
పరిమిత కుటుంబం
సుఖ సంతోషాలకు మూలం
పరమానందయ్యది కూడ
పరిమిత కుటుంబమే!
ఆయన బడిపంతులని వేరే చెప్పాలా?
కేకలే!
కేక!
అబ్బాయిలూ! నావయస్సు ఇప్పుడు ఇరవై ఐదు.
నేను ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఐదేళ్లవుతున్నాయ్... ఐదేళ్ల క్రిందట నేను తీయించుకున్న ఫోటో చూడండి!
1962
పరమానందయ్య శిష్యుడు.
మేష్టారంటే వీడికి వల్లమాలిన భక్తి!
మేష్టాగూ! ఎందుకు మీకీ కష్టాలు?
జీతం చాలదు నాయనా!
అయ్యవారికి చాలు
"+ఐదు వరహాలు!"


శిష్యుడు అడవికి వెళ్ళాడు -
ఘోరంగా తపస్సు చేశాడు
దేవుడు ప్రత్యక్ష మైనాడు-
వరం కోరు కోమ్మన్నాడు.
మేష్టారికి జీతం హెచ్చించు.
ఐదు రూప్యములు హెచ్చించు చున్నాను- పొమ్ము! ఇక రాకుము!
దేవుడు అంతర్ధానమైనాడు-
శిష్యుడు ఇంటికి పరుగు తీశాడు...
మేష్టారూ! బాపున్నారా? ఐదు రూపాయలు ఇస్తున్నారా?
ఐదు రూపాయలు ఎక్కువైందన్న మాటే గానీ- ధరలు ఆకాశాన్నంటేశాయి!... నా జీతం హెచ్చిందా- తగ్గిందా- ఏమీ బోధపడటం లేదు నాయనా!
ధరలు
పరమానందయ్య
పాత జీతం
సమాప్తం...



ఎప్పుడో మెల్లగా మూతలుపడిన జయలక్ష్మి కళ్ళు తెరచుకున్నాయి. తిరిగి కళ్ళు మూసుకుందామని ప్రయత్నించింది జయలక్ష్మి. కాని చంటిది రెండు కాళ్ళూ బాబు ముఖంమీద వేసిపడుకున్న దృశ్యం కళ్ళకు ఎదురుగా కనబడింది. లేచి తీద్దామా అనుకుంది. 'దాన్ని కదిపితే కందిరీగల తుట్టె. రాత్రంతా ఇంటి కప్పెగిరిపోయేలా దాని కంఠం పోయేవరకూ ఏడ్చిఏడ్చి పడుకుంది. పాడు దగ్గొకటి నాలుగురోజుల నుంచి దాని ప్రాణం తీస్తోంది దాంతోటి తనకే నిద్ర ఉండటంలేదు. కళ్ళు భగ్గుమంటలు. ఏ పనీ తోచకుండా తలనొప్పి. నిద్రపోదామని ప్రయత్నిస్తే అది అసలు రావటంలేదు. ఎప్పుడు కళ్ళు మూతలు పడ్డాయో తెలియదు. గడియారం గంటలకు మెలకువవచ్చేసింది. టైమెంతయిందో ...ఇప్పుడది లేచిందంటే తను మూసెలా ఉన్నా పక్కవాళ్ళు కూడా లేచి కూర్చుంటారు.' జయలక్ష్మి పాపను కదపడానికి సాహసించలేదు. తిరిగి కళ్ళు మూసుకుంది. కొద్దిగా దాహం వేస్తున్నట్లనిపించింది. లేవడానికి బద్ధకం.

జీరోవాట్ బల్బు చుట్టూ రెండు దీపం పురుగులు ఆడుకుంటున్నాయి. చిట్టెలుక ఒకటి గోడవారే పరిగెత్తుకొచ్చి దారిలో రెండుచోట్ల ఆగి ఉడుతలా కూర్చొని ఎవరైనా చూస్తున్నారేమోనన్నట్లు చూసి టేబిల్ కింద ఉన్న బూట్లచుట్టూ రెండు ప్రదక్షిణాలు చేసి ఓ బూటులో దూరింది.

జయలక్ష్మికి దాహం ఎక్కువవుతూన్నట్లనిపించింది. అయినా లేవ బుద్ధి కావడంలేదు. వంటింట్లో కుళాయిలోంచి ఆగాగిపడుతూన్న నీటి చుక్కల చప్పుడు మరోపరిస్థితులో ఆమె చెవుల్లో దూరేది కాదేమోగాని ఇప్పుడది క్రమంగా అంతంత చెవులపక్కనే సుత్తితో కొడుతూన్నంత చప్పుడుగా వినిపిస్తూంది. తలుపు పక్కగా పెట్టిన మంచినీళ్ళగిన్నె, ప్రక్కనే గ్లాసు లైటు వెలుతురులో మెరుస్తున్నాయి.

రోడ్డుమీద దూరంగా చెప్పుల చప్పుడు వినవస్తూంది. క్రమంగా అది దగ్గరవుతూంది. వాళ్ళ మాటలు. మధ్యలో పకపకలు బాగా దగ్గరై ఆమె గుండెలమీంచి పోతూన్నట్లుగా అనిపించింది. ఆ శబ్దాలు పూర్తిగా వినబడకుండా దృష్టి మరల్చుకో లేకపోయింది జయలక్ష్మి.

బూటులో చిట్టెలుక కిచకిచమంది. మరో ఎలుకవచ్చి కాపలా కాస్తూన్నట్లు బయట నిల్చుంది జీరోవాట్ బల్బు వెనుకనున్న దూపంనీడ నాటకాల్లో విష్ణుచక్రం ఆకారంలో పెద్దదిగా వెనుకగోడమీద పడుతూంది. ఆ నీడ బయట ఒక బల్లిగోడ నంటిపెట్టుకొని ఉబికిన కళ్ళతో దీపంవైపు చూస్తూంది. దీపం చుట్టూ ఇంకా ఒక పురుగు తిరుగుతూంది.

జయలక్ష్మి దాహం ఇంకా బద్ధకాన్ని

కలుంచలేదు.

నిద్రలో దాహంవేస్తే జీవుడే వెళ్లి దాహం తీర్చుకోడానికి ప్రయత్నిస్తుందిట అని చిన్నప్పుడు నాయనమ్మ చెప్పినమాట సడెన్‌గా గుర్తుకు వచ్చింది జయలక్ష్మికి. అందుకనే జయలక్ష్మి చిన్నప్పటినుంచీ పడుక్కోటప్పుడు ఓ గ్లాసుడు మంచినీళ్లు తాగి పడుక్కోవడం అలవాటు చేసుకుంది. ఈ వేళ తాగినా మళ్లీ దాహం వేస్తూంది. అది గుర్తుకు రాగానే ఇంక లేవడం తప్పనిసరనిపించింది జయలక్ష్మికి.

లేవబోతూ జయలక్ష్మి తల పక్కకు తిప్పింది. ఆమెకు ఎంతో ఆశ్చర్యం కలిగింది. వెల్లకిలా పడుక్కొని రెండు కళ్లూ పూర్తిగా తెరచి సోమయాజులు ఇంటి కప్పు వైపు చూస్తున్నాడు. రెండు చేతులూ ముడుచుకొని తలక్రింద పెట్టుకున్నాడు.

జయలక్ష్మి తాత్కాలికంగా దాహం మాట మరచిపోయింది. అతనివైపు తిరిగి తనతల అతని చేయిమీద పెట్టుకొని దగ్గరగా జరిగింది. ఒకచేయి అతనిమీద వేసింది. కాని సోమయాజులు దృష్టి మరల్చలేదు. జయలక్ష్మి అతని ముఖంలోకి చూసింది.

'నిద్రపోలే లేదా ?'

సోమయాజులు ఉలిక్కిపడ్డట్టుగా కళ్లు రెపరెప లాడించేడు.

'ఊహూఁ!'

'టైమెంతవుతుంది?'

'ఇప్పుడే పక్క వాళ్ల గడియారం కొట్టింది పన్నెండైయుండాలి.'

జయలక్ష్మి కొంచెం విస్మయంతో అలాగే చూసింది కొంచెంసేపు.

'ఈ ఆలోచన అంతా కథలగురించే?'

'ఊఁ!' పరాకుగా సాగదీశాడు సోమయాజులు.

'ఎందుకొచ్చిన కథలండీ పగలూ రాత్రీ లేక ? అన్నెల్లకో ఏడాదికో ఓ కథ అచ్చవుతుంది. పది తిరిగొస్తాయి. వాళ్లిచ్చే పదికీ పదిహేనుకు జవాబులు రాని పదుత్తరాలు...'

చాలన్నట్లు చూసేడు సోమయాజులు.

'వాటిని గురించి మాట్లాడొద్దని నీ కెన్నిసార్లు చెప్పేను. నాపిచ్చి నాది. నువ్వు హాయిగా పడుకోరాదూ ?'

'నేనుమాత్రం ఏమన్నానండీ?'

'ఇంకా అనేదేమిటి? అన్నావు చాలు.'

'బాగుందండీ. అన్నీ మీరే అనుకుంటున్నారు.' అంటూ లేచి జయలక్ష్మి మంచి నీళ్లు తాగివచ్చింది. 'మంచి పనిలో ఉన్నప్పుడు పిలిచి మీరు కథ వినమంటారు. నాకు తీరిక ఉండదు ఇప్పుడు చెప్పండి కథ నాకూ నిద్రరావటంలేదు.' అంటూ జయలక్ష్మి మళ్లీ పడుకుంది అతనివైపు తిరిగి.

'ఏదో సామెత చెప్పినట్లుంది...' అన్నాడు సోమయాజులు ఆమెవైపు చూడకుండానే.

సోమయాజులు రెండు నిమిషాలు మాట్లాడలేదు. ఉన్నట్లుండి హఠాత్తుగా జయలక్ష్మి వైపు చూసి 'కథ చెప్పమన్నావా?' అన్నాడు కుతూహలంగా

'చెప్పండి.' అంది జయలక్ష్మి నిర్లిప్తతతో.

'చివరిదాకా వినగలవా?'

'ఏం? కథ బాగా పెద్దదా?'

'పెద్ద పెద్దదేం కాదు. కాని నువ్వు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి...' అని ఆగి 'కథ కొంచెం...' అనేసరికి 'మీరు చెప్పండీ! కథ కంటే ఉపోద్ఘాతం ఎక్కువయేటట్లుంది' అంది జయలక్ష్మి

సోమయాజులు మూతిబిగించిచూసేడు మళ్లీ ఒక్కక్షణం కళ్లు మూసుకొని పెద్దగా ఊపిరి పీల్చి కళ్లు తెరచి ఊపిరి విడిచేడు. 'సరే!' అని కనుబొమ లెగరేసి సవాలు చేస్తున్నట్లుగా మొదలుపెట్టేడు

'ఒకతనుఉంటాడు.. అతనెలా ఉంటాడో ఒడ్డూ, పొడుగూ, రంగూ ఇవేమీ నీకక్కర్లేదు.. ఎందుకంటే కథలో అతని మనస్సుకేకాని రూపానికి ప్రాముఖ్యం లేదు. సరిగా చెప్పాలంటే కథ జరిగింది అతని మనస్సులోనే. కథ మధ్యలో ఎక్కడో మొదలుపెట్టి తరువాత ముందూ వెనుకా ఏదో చెప్తామనుకో వ్రాసేటప్పుడు...నీకు మాత్రం డైరెక్టుగా చెప్పేస్తాను. ఏం! ...ఒకతను ఉంటాడు ... ఇంకోటి! అతని సాంఘికపరిస్థితి మాత్రం నీ మనసులో కథ చిత్రించుకోడానికి కొంత అవసరం. అతనెక్కడైనా...అంటే ఏ గవర్నమెంటుఆఫీసులోనో, ఏ బ్యాంకులోనో, లేకపోతే ఏదో ప్రైవేట్ కంపెనీలోనో పనిచేస్తూంటాడు వయస్సు ఏదో ముప్పైరెండుంటుందనుకో. పెళ్లాం, ఒకళ్లిద్దరు పిల్లలూ ఉన్నవాడు. అతనిలో పెద్ద ప్రత్యేకమయిన ఇదేమీ ఉండదు. సామాన్యమైన అనుభవాలు కలవాడు. అంటే బ్రతుకులో వెలుగునీడలు ఓమాదిరిగా చవిచూసి ఉంటాడు. కొత్త మెరుగులు మాసిపోయి సంసారం కొంచెం బాధ్యతాయుతమైనదే అనే భావానికివచ్చేడు. నీకు వెంటనే ఓ సందేహం కలగాలి... అతను సంసారంలో పూర్తిగా సంతృప్తి పొందేడా లేదా అని. అంటే ఒకప్పుడు పూర్తిగా సంతృప్తి పొందుతున్నాననే అనుకున్నాడు. కాని కథ జరిగే సమయానికి మాత్రం పొందవల్సినంత పొందలేదేమో ననుకుంటూ ఉంటాడు. అర్థమయిందా? ఇదంతా బ్యాక్‌గ్రౌండు...'

'అతని పెళ్లాం చాలా బాగుంటుందా?'

'మొదలు పెట్టేవు చొప్పదంటు ప్రశ్నలు. కథలో నీ కెక్కడయినా అర్థం కాక అనుమానమొస్తేనే అడుగుతూండు చెప్పవలసిన వివరాలు నేను చెప్తూంటాను అసలు అతని పెళ్లాం పిల్లలు కథలోకి రారు.'

'సరే చెప్పండి.'

'కథ ఇక్కడే హైదరాబాదులో జరిగిందనుకో అతను రోజూ ఆఫీసు వెళ్లాలంటే సిటీ బస్‌మీద ఆరేడుమైళ్ళదూరం వెళ్లవలసిఉంటుంది. ఇంక జాగ్రత్తగా విను. కథ మొదలవుతూంది.........అతను ఒకరోజు ఉదయం తను బయలుదేరే బస్ స్టాప్‌లో ఒక అమ్మాయిని చూసేడు చూసీ చూడగానే ఏదో మంత్రం వేసినట్లుగా అలాగే నిల్చుండిపోయాడు. ఆ అమ్మాయికి పదహారు పదిహేడేళ్ల వయస్సు ఉండొచ్చు. తోపు రంగు పరికిణీ, అదే రంగు వోణీ, తెల్లని బ్లౌజు ... స్కూలు యూనిఫారంలో ఉంటుంది. చామనచాయగా ఉంటుంది. అయినా అంత అందమయిన అమ్మాయిని అతని జీవితంలో అప్పటిదాకా చూడలేదనిపిస్తుందతనికి. ఇదివరకు నా కథల్లోలా చక్రాల్లాంటి కళ్లూ చిన్న ముక్కూ, అద్దాల్లాంటి చెక్కిళ్లూ అంటూ వర్ణించదలచను ఆమెను. ఎందుకంటే ఇవన్నీ ఉన్నా మనిషి అందంగా ఉండాలని లేదు ఏమిటో అదో అద్భుతమయిన అపురూపమయిన సొగస్సు. అప్పటికప్పుడు పరిసరాలను మరపింపజేసేటంత అందం ఆమెది...'

'చిన్న సందేహం' జయలక్ష్మి అడ్డు వచ్చింది.

సోమయాజులు కనుబొమలుముడిచి చికాగ్గా

ఆమెవైపు చూసేడు.

'అతను ఆలోచించేడు అన్నారు. వర్ణిం చాల్సిన అవసరం ఎందుకొస్తుంది? అదంతా అతని మనసులో జరిగిందేగా? అతనే మయినా రచయితా?'

సోమయాజులు కొంచెంసేపు ఆలో చించేడు.

'ఏ సందేహం బాగానే ఉంది కాని...ఏడ్పి పట్నుంది. ఎందుకు బాగుందంటే ఇది పిబుర్రకు రావలసిన సందేహంకాదు. అదీ కాక నువ్వు అడిగినవెంటనే నాకూ అను మాన మొచ్చింది. అతను రచయిత కావాలా అక్కర్లేదా అని...ఎందుకు ఏడ్చినట్లుం దంటే అతను రచయిత కాకపోయినా కథ వ్రాసేటప్పుడు నేను అతని మనస్సు వ్రాయా లిగా! అందుకని ఎలాగైనా వ్రాయాల్సి ఉంటుంది. అంచేత ఆ ప్రశ్న దండుగ. అదీ కాక అతను రచయిత అయినా ఫరవాలేదు కాని...అతను రచయిత కానక్కర్లేదు. ఎందు కంటే ప్రతి కథా పాఠకుడిలోనూ అన్ కామన్ టేలెంట్సు పెడితే కథ వాస్తవానికి దూరంగా కనబడుతుంది...'

జయలక్ష్మి ఏదో అడగబోయి మానేసి 'సరే చెప్పండి' అంది.

'.. ఆమె చాలా నిరాడంబరంగా ఉంటుంది. మ్కూలు యూనిఫారంలో ఉందని చెప్పే మగా. ఇంకా రెండుచేతులకూ వాలుగేసి

వేసవివ:బ్రె

జిలిబి రంగుల గాజులు, మెడలో ఒంటిపేట గొలుసు, నుదుట చిన్న తిలకం బొట్టు, వెనకాల జడలో ఓ గులాబిపువ్వు, చేతుల్లో చేతులు పట్టనన్ని పుస్తకాలు...ఆ అమ్మాయి తలతిప్పి తనవైపు చూడడం మాని బాగుండ దని అతను ఇటూ అటూ చూస్తాడు ఇంతలో బస్సువస్తుంది. హంసలాంటి నడ కతో ఆ అమ్మాయి బస్సుఎక్కి వెళ్లి పోయింది.

కాని అతను తరువాత వచ్చిన బస్సులో ఎక్కి కూర్చున్నా ఆ అమ్మాయిని మరచి పోలేక పోయాడు. ఆఫీసు కెళ్లేవరకూ ఆమెనుగురించే ఆలోచించేడు అతను. ఆ అమ్మాయిపేరు 'మాలతి' అయితే బాగుం టుందను కన్నాడు. మాలతి అన్న పేరుకు అతని మనసులో అవ్యక్తంగా మెదిలే రూపా నికి ఆమె సజీవచిత్రం అనిపిస్తుంది అందు కనే అతను ఆమెను తన ఆలోచనలో మాలతి గానే అనుకుంటూంటాడు. ఆఫీసు కెళ్ళ గానే పనిలో ఆమెను మరచిపోయాడు కాని ఆఫీసు వదలి ఇంటికి వచ్చేటప్పుడు ఆమె మళ్లీ గుర్తుకువచ్చింది. యథాలాపంగా బస్సు దిగేక ఇటూ అటు చూసేడు ఆమె కన బడుతుందేమోననే ఆశ లేకపోలే దందులో, అతనికి వెంటనే గుర్తుకువచ్చింది స్కూల్సు ఆఫీసులకంటె తొందరగా విడుస్తారని.


తరువాత రెండు మూడురోజులు మాలతి అతనికి కనబడలేదు.


శనివారం వచ్చింది బస్ స్టాపులో ఒక యువతి, ఒక ముసలాయన, ఇద్దరు స్కూలు విద్యార్థులూ ఉన్నారు అతను మాలతి ఎటునుంచి వస్తుందో తెలియక రోజూ లాగే నాలుగు వైపులా చూస్తాడు. తిరిగి తల తిప్పేసరికి బస్ స్టాపులో ఉన్న అమ్మాయి తల ఇటు తిప్పింది. అతను ఆశ్చర్యపోయాడు. ఆమె మాలతే! యూని ఫారంలో కాకుండా ఎర్రని పూలున్న గులాబిరంగుచీర కట్టుకొచ్చింది తలంటి పోసుకుంది. వెంటనే అతనికి శనివారం సంగతి గుర్తుకొచ్చింది. యూనిఫారంతో అందమూ అనాకారితనమూ అంతగా కన బడవు. అందులో ఉన్న వాళ్లందరూ ఒక జాతిగా కనబడతారు. అయినా మాలతి యూనిఫారంలో కూడా ఎంతో అందంగా కనబడింది. ఇంక ఈ రోజు సంగతి వేరే చెప్పనక్కర్లేదు. అతని మనసు సంతో షంతో నిండిపోయింది. ఆమెను పరిశీలనగా చూస్తాడు. ఆమె ధరించిన ప్రతి వస్తువు లోనూ ... అంటే ఆమెచీర కొంగులోంచి బయటికొచ్చి గాలికి రెపరెపలాడుతూన్న దారం పోగులో కూడా ఏదో ప్రత్యేకమైన సౌందర్యం కనబడుతుందతనికి

ఆరోజు ఆఫీసులో అతనేదో డిపార్టు మెంటల్ టెస్టు పాసయినట్లు తెలుస్తుంది. తనకు ఆరోజు మళ్లీ మాలతి దర్శనం కావ డమే దానికి కారణం అనుకుంటాడతను.

'అదేమిటండీ! ఆమె కనబడకపోతే అతను పాసు కాకపోయేవాడా?'

'అబ్బబ్బ! అదికాదు. పరీక్షకు బాగా చదివేనని, బాగా వ్రాసేనని, అందుకే పాసయ్యేనని అతనికి తెలుసు. కాని ఆమె కనబడడం మూలాన ఆరోజు పాసయినట్లు తెలిసిందనుకోవడంలో అతనికో ఆనందం. మనం దేవుడి దయవలన ఎన్నో జరిగేయని అనుకోమూ? అన్నీ లాజికల్‌గా ఆలో చిస్తామా? నీ తెలివితేటలు కాస్సేపు పక్కకు పెట్టి అతని సెంటిమెంట్ అర్థం చేసుకో డానికి ప్రయత్నించు......ఏం!......తరువాత అప్పుడప్పుడు ఆమె అతనికి బస్ స్టాపులో కనబడుతూనే ఉంటుంది. రోజు రోజుకీ ఆమె అంటే అతనికి అభిమానం





మీ చికాకులన్నిటినీ భరిస్తుంది ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

నేడే యీ బ్యాంకులో ఒక కరెంట్ అక్కౌంటును ప్రారంభించండి

మీరు ప్రొద్దున్న లేచినది మొదలు ఎంతో హడావిడిగా ఉంటారు. ఆఫీసు పని, ఇంటి సమస్యలు, వ్యాపారమునకై ప్రయాణములు, నలుగురూ వచ్చే పోయే వారితో మాటలూ మొదలైన వెయ్యి వ్యాపకాలతో సతమతమౌతూ ఉంటారు. ఇంక భీమా ప్రీమియములు, యింటి అద్దె, క్లబ్బు బిల్లులు, పిల్లల స్కూలు జీతములు మొదలైనవి కట్టడము లేక డివిడెండ్లు, యితరత్రా రావలసిన డబ్బును వసూలుచేసుకోవడము వంటి స్వంత పనులకు తీరుబడే ఉండదు.

చిన్న చికాకులే అనుకోండి. కాని వాటిని బ్యాంక్ ఆఫ్ బరోడాకు అప్పగించండి. ఈ బ్యాంకులో ఒక కరెంటు అక్కౌంటును ప్రారంభించి హాయిగా ఉండండి.

మీకో చెక్కుబుక్కు వస్తుంది. చెక్కు ద్వారా డబ్బు చెల్లించడము ఎంతో మంచి పద్ధతి. ఎందుకంటే, దానితో మీరు చెల్లించిన బిల్లులకు నిదర్శనముంటుంది, దినసరి ఖర్చులకు ఒక రికార్డు ఉంటుంది.

సిరి సంపదలకు అక్షయపాత్ర

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితం : 1908) రిజిస్టర్డ్ ఆఫీసు: మాండ్వి, బరోడా
భారతదేశములో మరియు విదేశాలలో 300 పైగా బ్రాంచిలు కలవు.

"దయచేయండి మీకు సాయపడతాం" అనే కరపత్రం ఉచిత కాపీ కోరండి, మా సేవలగురించి పూర్తి వివరాలు దొరుకుతాయి.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేటు లిమిటెడ్
మదరాసు 17

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50
(1) కొక్కోకశాస్త్రం (2) మహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS.
(WAT 7) Beat No. 13 Aligarh.

టెరిలిన్ వస్త్రములు



టెరిలిన్ ప్యాంటు మరియు షర్టు వస్త్రములు (1.25 & 2.25 మీ.) రెండున్ను క్లియరెన్సు ధర రు. 28 50 లకే అమ్మబడును. V.P.P ఛార్జీలు రు 2 50 అదనం
ARVIND AGENCIES (APW-40).
P. O. Box 1403, Delhi-6

ఎలెక్ట్రిక్ & రేడియో గైడ్
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్ మెకానిజం, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరీ, వైరింగ్ వగైరాల పూర్తికోర్సు నేర్చుకోవండి రు. 50 లకు ట్రాన్సిస్టరు రేడియో రుచేయుట కూడా నేర్చుకొనండి. మరియు ఎలెక్ట్రికల్ వర్క్ షాప్ ప్రారంభించండి. (800 బొమ్మలు) రు 12-50 వి పి. పోస్టేజి రు 2
Mahalaxmi Book Depot,
G B Road, (A E) Delhi 6.

వేసవి మబ్బు

పెరుగుతూనే ఉంటుంది.

ఇక్కడ ఆమెమీద అతనికున్న దృష్టిని నువ్వు తప్పుగా అర్థం చేసుకొనే ప్రమాదం ఉంది. అతనిదృష్టి పూర్తిగా శృంగార సంబంధమైనది అనుకోకు. అలా అని అది పూర్తిగా లేదనను. ఎందుకంటే తనకు వరుస కానటువంటి దగ్గర బంధువులైన స్త్రీలతో తప్ప, స్త్రీపై పురుషుడి దృష్టిలో అది ఎప్పుడూ కొంత శాతం ఉంటుంది. కాని ఇక్కడ అతని అభిమానం దానికంటే అతీతమైనది. ఇంకా ఆ మాటకొస్తే శృంగార సంబంధమైన భావాన్ని నెగ్లెక్టు చేసినా ఫరవా లేదు ఎందుకంటే అతను ఉన్న పరిస్థితిని బట్టి అతనికా ఆశలెన్నడూ కలుగలేదు. కాని ఆమెదర్శనం అతని కళ్లకు పూలజల్లు లాంటిది అంతే!

ఇంకా వివరంగా చెప్పాలంటే అతనికళ్లకు ఆమెలో అతను వ్యక్తం చేయలేని పాటిరని అందం కనబడుతుంది. ఆమె అందాన్ని గురించి ఎవరితోనూ వాదించి వాళ్లకు నచ్చ చెప్పాలని ప్రయత్నించడు. అంతకంటే అందమైన వాళ్లను ఎవరైనా చూపిస్తానంటే అతనికి చూడాలనిపించదు. ఎందుకంటే ఆమె కంటె అందమైనవాళ్లు ఇంకొకళ్లు ఉన్నారను కోవడం అతనికి బాగుండదు. ఆమెపై అతనికెంతో ఆత్మీయత, జాలి కలుగుతుంది....

'జాలెందుకు? ఆమె ఏమైనా కష్టాల్లో ఉందా ?'

'నీది బొత్తిగా మట్టిబుర్ర సుమా ! కొడుకు పట్నవాసంలో ఉద్యోగం చేస్తున్నాడనుకో. అంతకంటె కష్టాలుపడుతూ పల్లెలో ఉన్న తండ్రి ఏమనుకుంటాడు ? 'పాపం మావాడు ఆపట్నంలో ఏం కష్టపడుతున్నాడో' అనుకుంటాడు. అక్కడ నిజంగా కష్టపడుతున్నాడా లేదా అన్నదికాదు. అతనిలో ఇతనికున్న అనుబంధం అటువంటిది. ఇక్కడ అటువంటి ప్రేమ కాదనుకో! అసలు ఉదాహరణకు చెప్పేను...'

'కథ చెప్పండి! ఏమిటో ఊరికే చెప్పినవే చెప్తున్నారు.'

'అసలు కథలో జీవం వీటిల్లోనే ఉంది. కథ పూర్తయేలోపల ముగ్గురువచ్చి పలుగురు జైలు కెడితేనేగాని నీకు కథ విన్నట్టుండదు'

'ఏమిటి కొంపతీసి కథయిపోయిందేమిటి?'

'లేదులే!...కథ ఇలాగే నడుస్తుంది నాలుగైదు నెలలు.

ఆమె బస్సులో తోటివాళ్లతో మాట్లాడుతూంటే ఆమె సైన్సు పాఠం చదువుతూందనీ, ఆమె పరీక్ష నెంబరూ తెలుస్తాయి.

'ఇన్ని తెలిసి ఆమెపేరు తెలీదా?'

'మాటి మాటికీ అడ్డు పెట్టకు. తెలిస్తే నేను చెప్పనూ?'

'అది కాదండీ! కథలో అదికూడా తెలిసి నట్లు రాయొచ్చుగా! లేకపోతే చూడండి. చదివిన తరువాత పేరు తెలీకపోడం అసంభవం అని చాలామంది ఉత్తరాలు రాస్తారు'

సోమయాజులు కొంచెంసేపు ఆలోచించేడు.

'సరే తెలియాలని ఏముంది? తెలీలేదు. నీ సలహాలు జాగ్రత్తగా అట్టిపెట్టు. కథంతా అయిపోయేక చెబుదువుగాని. .

...ఎంతవరకూ వచ్చింది? ఆ! ఆమె పరీక్షనెంబరు తెలుస్తుంది. అతను మాలతి రిజల్ట్సు వచ్చినప్పుడు పేపరు చూసేడు. ఎంతో ఆత్రుతగా. మాలతి సెకండుక్లాసులో పాసయింది. ఆరోజు అతని సంతోషానికి పట్టపగ్గాలు లేవు. ఎంత సంతోషమంటే ఆఫీసులో పనిచేస్తూండగా ఆమెను గురించి ఆలోచిస్తూంటే ఎందుకో కళ్లల్లోకి నీళ్లు కూడా వచ్చేయి.

సాయంత్రం ఇంటి కొచ్చేటప్పుడు స్వీట్సు కొనితెచ్చి ఇంట్లో అందరికి పెట్టేడు. పెళ్లాం అడిగింది ఇదేమిటని. ఈవేళ తేవాలనిపించింది, తెచ్చేను అన్నాడు.

తరువాత ఇంచుమించుగా ఓ ఏడాది మాలతి కనబడలేదు కాని అతనిమనస్సులో ఆమె స్మృతులు మాసిపోలేదు. ఆమె ఎప్పుడో తిరిగి కనబడవచ్చుననే ఆశపోలేదు.

అలాగే మాలతి తిరిగి కనబడింది. కాని బస్సు స్టాపులోకాదు. ఒకరోజు అతను ఆఫీసుకు వెడుతూంటే ఆమె రిక్షాలో అటువైపే వెడుతూంది అలాను తల తిప్పి వెనక్కు చూసేడు. ఆమె రోత ఉదారంగ చీర కట్టుకొనిఉంది. ఆమె శరీరంలో కొంత మార్పు వచ్చింది. అది మార్పు

వచ్చేనయున్నా. కొంచెం ఒళ్ళు చేసింది. ఒక్క క్షణం అతను ప్రపంచాన్నే మరచి పోయేడు ఆమె కంటికి కనిపించేంతవరకూ అలాగే చూసేడు. ఆమె మాత్రం అతన్ని చూడలేదు.

నాలుగురోజుల తరువాత అతను బస్ ఎక్కేసరికి అప్పటికే అందులో ఉంది మాలతి. తను పరిచయం గుర్తుకు వచ్చినట్టు చూసిందామె అతని వైపు. అతని కెంతో సంతృప్తి కలిగింది. ఆమె బస్సు దిగి ఓ గవర్నమెంటు ఆఫీసులోకి వెళ్ళింది. ఆమె అందులో పని చేస్తూందేమో ననుకున్నాడతను.

రోజూ ఒకే బస్సులో వెళ్ళడంమూలాన ఆమెను గురించి అతని కెన్నో వివరాలు తెలిసేయి ఎటువంటివంటే ఆమెకు మొత్తం ఎనిమిది చీరలున్నాయనీ, రెండు జతల చెప్పులున్నాయనీ, ప్రతి శనివారం తలంటి పోసుకుంటుందనీ... వగైరా వగైరాలు కాని మొదటినుంచీ ఇప్పటివరకూ ఆమె స్వభావంలో అతని కేమీ మార్పు కనిపించదు. అంటే ఇప్పటికీ చాలా నిరాడంబరంగా ఉంటుంది......' సోమయాజులు ఆగేడు.

జయలక్ష్మి రెండు కళ్ళూ మూసుకొని ఉంది. ఒక అరనిమిషం సోమయాజులు మాట్లాడలేదు. అయినా జయలక్ష్మి కళ్ళు తెరవలేదు. ఉన్నట్టుండి 'ఎక్కడివరకూ చెప్పేను' అన్నాడు. ఆమె ఉలిక్కిపడి కళ్ళు తెరచి 'ఆఁ?' అంది.

'ఎక్కడివరకూ చెప్పేను?' సోమయాజులు మళ్ళీ అడిగాడు.

'ఊఁ!......నిరాడంబరంగా ఉంటుంది. వింటున్నాను చెప్పండి!' అంటూ జయలక్ష్మి మళ్ళీ కళ్ళు మూసుకుంది. సోమయాజులు మొదలు పెట్టేడు.

'..... ఆమె బంధువు లెవరితోనైనా ఉంటుందేమో తెలీదు కాని అతనికిమాత్రం ఆమె ఏకాకి అనిపిస్తుంది......ఆమె ఓ కొత్తచీర కొనుకున్నా, ఓ టిఫిన్ డబ్బా కొనుక్కున్నా, ఓ రిస్టువాచ్ గాని మరో హేండ్ బ్యాగ్ కాని కొనుక్కున్నా అందులో ఆమె ఎంతో జాగ్రత్తగా ఆలోచించి కొంటూన్నట్లనిపిస్తుంది దతనికి తనే ఏదో కష్టపడి కావలసింది కొనుక్కున్నంత సంతృప్తి కలుగుతుందనికి ఆమె ఏది కొనుక్కోవడం చూసినా......'

జయలక్ష్మి ఆవులిస్తూ కళ్ళు మత్తుగా తెరచింది. సోమయాజులు కొంచెం ఆగేడు ఆమెవైపు చూస్తూ.

'ఎలా తోస్తాయండీ మీకీ కథలూ? వాళ్ళోళ్ళకళ్లకొకళ్ళు తెలియరట. ఎప్పుడూ మాట్లాడుకోరట. అయినా ఏమిటేమిటో చెప్పేస్తున్నారు. మీ రేమైనా అనుకోండి కానీ ఇటువంటి హరికథలు రాస్తే......'

'చాల్లే! వెర్రాడికి మొగలిపువ్విస్తే ఏదో చేశాట్ట! కాకపోతే నేను నీకు కథ చెప్పడ మేమిటీ?'

'ఆహాఁ! చెప్పండి. నా కంతగా నచ్చటం లేదు. కొంచెం మారుస్తే బాగుంటుందేమో నని సరే! చెప్పండి చెప్పండి.'

మళ్ళీ జయలక్ష్మి కళ్ళు మూసుకుంది. సోమయాజులు ఆమె కళ్ళు మూసుకోవడం చూస్తే కథ చెప్పడం మానేద్దా మన్నంత కోపం వచ్చింది. అయినా చెప్పకుండా ఉండలేకపోయాడు.

'......మాలతి రెండు నెలలు మళ్ళీ కనబడలేదు.'

జయలక్ష్మి కళ్ళు తెరువకుండానే చిన్నగా నవ్వింది.

'ఎందుకు నవ్వుతావ్?'

'మీ కథకు చక్కనిపేరు తోచింది నాకు'

జయలక్ష్మి కళ్ళు తెరవడంలేదు.

'ఇంకా పూర్తిగా చెప్పకుండానే'

'ఏమో ఇప్పటికి తోచింది నాకు.'

'ఏమిటది?'


'దాగుడు మూతలు.'

'ఛీ! నోర్మూయ్.. అవును కానీ మాట్లాడేటప్పుడు కూడా గుడ్డిదానిలా ఆ కళ్ళు మూసుకోవడ మేమిటి? చూడలేవ్వూ?'

'చెప్పండీ! ఇలా వింటే ఇంకా బాగా అర్థం అవుతుంది.'

'......మాలతి రెండు నెలల తరువాత ఒక సినిమాహాలుదగ్గర కనబడింది. ఆమెను చూసి అతను ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరయిపోతాడు,

ఆమె చాలా ఖరీదయిన కనకాంబరం రంగుచీర, అదే రంగు బ్లౌజూ ధరించింది ఇదివరకుకంటె పెద్ద కుంకుమబొట్టు, ముక్కుకు పుడక, చెవులకు ధగధగలాడుతూన్న ఒంటి నీలిరంగురాయి ఉన్న నక్షత్రం లాంటి దుద్దులు, వాటికి వ్రేలాడుతూన్న పొట్టి జూకాలు..... అతను ఆమె వైపు చూస్తూ దృష్టి మరల్చుకోలేకపోతాడు. రెండోవైపు భుజంమీంచి పైట కొంగు ముందుకు తీసుకొని నిల్చున్న ఆమెను



చూస్తే...ఆమె ఎన్నో సంవత్సరాలు పెరిగిపోయినట్లనిపిస్తుందతనికి. ఇక్కడ మన హీరోకి పేరు పెట్టడం అవసరం.. సరే! అతని పేరు రామమూర్తి అనుకో. ఆమె రామమూర్తి వైపు గతంలో పరిచయాన్ని స్ఫురింపజేసేట్లు చూస్తుంది కాని కోపంగా చూడదు. ఆమె తన ఒక్కడికే ఇస్తున్న ప్రివిలేజ్‌గా రామమూర్తి దాన్ని ఫీలవుతాడు.

రామమూర్తికి వార్నింగ్‌లా కనిపించిన ఒక చూపు చూసి ఆమె రెండు టిక్కెట్లు తీసుకొని వస్తున్న ఒక యువకుని వైపు నడచి నవ్వుతూ మాట్లాడుతూ అతనితో చేయి కలిపి లోపలకు వెళ్లిపోతుంది.

రామమూర్తికి సినిమా హాలులో వాళ్లెక్కడ కూర్చున్నారో కనిపించలేదు. అతని కళ్లు సినిమాను చూస్తున్నా అక్కడక్కడ కొన్ని భాగాలు అతని మెదడు చేరనేలేదు.

అతని మనస్సంతా మాలతిమీదే ఉంది. ఆమె యువకునితో మాట్లాడడంలో కనిపించిన సాన్నిహిత్యం పదే పదే అతని కళ్ల ముందు నిలుస్తోంది. 'బహుశా మాలతి పెళ్లి చేసుకొని ఉంటుంది.'

ఆ ఆలోచన అతని మనసులో ఎన్నో రకాల భావాలను రేకెత్తించింది. ప్రియమైన స్నేహితురాలు పెళ్లి చేసుకొని వెళ్లిపోతే ఆమె అంతరంగంలో మనకంటే ఎన్నో రెట్లు ముఖ్యమైనవాళ్లుగా మరొకళ్లు చోటు చేసుకున్నారనే అసూయలాంటిది—లేదా అంతకంటె...తన పరిచయం గడ్డిపోచపాటి విలువ చెయ్యనిదని గుర్తుకు రావడం— ఈ సుకుమార పుష్పాన్ని అతను ఎలా చూసుకుంటాడోననే ఆందోళన—ఆ యువకుడు కూడా రూపసి పచ్చని ఛాయ, బాగా పొడుగు.. స్నేహభావాన్ని పురికొల్పే ముఖం ... సంస్కారం ఉన్నవాడిలాగే కనబడ్డాడు...అందుచేత అతనిమీద కొంత విశ్వాసం.

ఇంటర్వెల్‌లో రామమూర్తి వాళ్లకోసం చూసేడు. కనబడలేదు వాళ్లు. బయటికొచ్చేడు. బయట ఇద్దరూ మాట్లాడుకుంటూ నిలబడ్డారు. అతను సిగరెట్ కాలుస్తున్నాడు. సరిగా రామమూర్తి బయటకు చూస్తున్నప్పుడు ఆమె గేటువైపు చూస్తూ పైట సర్దుకుంది. మంగళసూత్రం ఒకసారి లైటు వెలుగుతో తళుక్కుమని తిరిగి పైటలో దాక్కుంది. తన ముఖంలో ఆశ్చర్యాన్ని గమనించి తనకు తెలియాలనే ఆమె అలా చేసిందనుకున్నాడు రామమూర్తి.

సినిమా అయిన తరువాత వాళ్లిద్దరూ ఒకే రిక్షాలో ఎక్కి వెళ్లిపోయారు. రామ్మూర్తి ఇంటికి వచ్చేటప్పుడు మామూలుగా ఉందామని ఎంత ప్రయత్నించినా ఉండలేకపోయాడు. అతనికి తెలియకనే అతని హృదయం బరువెక్కింది.

కొన్నిరోజులకు మాలతి వివాహిత అనే సత్యానికి అలవాటు పడ్డాడు రామ్మూర్తి.

మాలతి ఉద్యోగం మారినట్లుంది. రామ్మూర్తి బస్సులో రావడం మానేసింది. అయినా అప్పటినుంచీ ఆమె, భర్త రోజూ ఒకే బస్సులో వెడుతూ కనిపించేవారు. వాళ్లు వెళ్లే బస్సు రామ్మూర్తి ఆఫీసు మీదుగా కాక ఒక ఫర్లాంగు ముందునుంచి మలుపు తిరిగి మరోదారిని వెడుతుంది. అయినా, వాళ్లను మిస్ కావడం ఇష్టంలేక రామ్మూర్తి తన బస్సు విడిచి ఆ బస్సులోనే వెళ్లేవాడు బస్ దిగాక ఫర్లాంగు దూరం తన ఆఫీసుకు నడచివెళ్లేవాడు...'

సోమయాజులు మళ్లీ ఆపేడు.

'వింటున్నావా?'

జయలక్ష్మి మాటాడలేదు.

'నిన్నే!' జయలక్ష్మి భుజం పట్టుకొని కదిపేడు సోమయాజులు.

'ఆఁ!' అంటూ ఉలిక్కిపడి ఏ పాపం ఎరుగనట్లు చూసింది జయలక్ష్మి.

సోమయాజులు ఆమె నిర్లిప్తతకు నిరసన తెలియ జేసే లోపల పాపకు దగ్గు వచ్చింది. బాబు ముఖాన్ని తన్నేసి రెండోవైపు తిరిగి దగ్గడం మొదలు పెట్టింది. జయలక్ష్మి వెంటనే మంచం దిగి పాప గుండెలపై మెల్లగా రాసింది. రెండు నిముషాలు పాపను జోకొట్టి తిరిగి వచ్చింది జయలక్ష్మి.

'ఊఁ!...సినిమాహాల్లో కనబడింది...... పెద్ద కుంకుమబొట్టు ... చెప్పండి...' తనకు నిద్రపట్టి కొంత వినలేదేమోననే అనుమానంతోనే అంది జయలక్ష్మి. సోమయాజులుకు చాలా కోపం వచ్చిందిగాని అది చూపించడంవలన ప్రయోజనం లేదనిపించి అక్కడివరకూ చెప్పింతే మళ్లీ చెప్పేడు.

తరువాత '......బస్సులో వాళ్లిద్దరికీ టిక్కెట్లు ఎవరో ఒకరే తీసుకొనేవారు. ఆమె దిగే చోటుకంటే ఆమె భర్త దిగే చోటు నాలుగైదు స్టాపుల దూరం.

మాలతి చాలా కొత్త చీరలు కొనుక్కుంది. ఎప్పుడో అప్పుడప్పుడు కాని పెళ్లికి ముందు కట్టుకున్న చీరల్లో కనబడేదికాదు. ఆమె భర్త టిప్‌టాప్‌గా ఉండేవాడు. అతను సినిమా యాక్టర్‌లా హావభావాలు చూపిస్తూ ఎప్పుడూ సిగరెట్ తాగుతూ ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉండేవాడు. మాలతి ఊరికే వింటూనే ఉండేది. చాలా తక్కువ మాట్లాడేది.

ఒకరోజు ఇద్దరూ బస్సెక్కేరు. అతను ముందువచ్చి సీటులో కిటికీ వైపు కూర్చున్నాడు. మాలతి అతని వెనకాలేవచ్చి అతని ప్రక్కనే కూర్చుంది. ఆ రోజు రామ్మూర్తికి వాళ్ల ప్రవర్తన వింతగా కనబడింది. ఆమె భర్త రోజూలా మాట్లాడడంలేదు. సిగరెట్ తాగుతూ కిటికీలోంచి బయటకు చూస్తూ కూర్చున్నాడు. మాలతి తల వంచుకొని కూర్చుంది.

కండక్టర్ తమ దగ్గరకు రాగానే ఆమె భర్త తన కొక్కడికే టికెట్ తీసుకున్నాడు. అప్పుడామె, తన భర్త ముఖంలోకి చూసిన చూపు రామ్మూర్తి హృదయాన్ని కలచివేసింది. మాలతి తన టికెట్ వేరే తీసుకుంది. ఆమె ముఖం వాడిపోయిఉంది. పక్క వరుసలో రెండు సీట్లు ముందుకు కూర్చున్న రామ్మూర్తిని చూసి తల దించుకుంది. జేబురుమాలుతో కళ్లు తుడుచుకోవడం చూసేడు రామ్మూర్తి. ఆమె భర్త అలాగే బయటకు చూస్తున్నాడు.

రామ్మూర్తికి అతనిపై ఎంతో కోపం వచ్చింది. సున్నితమైన మనస్సుకల మాలతిని అర్థం చేసుకోకుండా కష్టపెడుతూన్న కఠినుడని అసహ్యించుకున్నాడతన్ని.

ఆ మర్నాడు తిరిగి నవ్వుతూ బస్సెక్కిన ఇద్దరినీ చూసేసరికి రామ్మూర్తి మనస్సు కాస్త కుదుటబడింది.

ఇలాగే ఆమెను మామూలుకంటె భిన్నంగా చూస్తే రామ్మూర్తి మనస్సు గిలగిలలాడేది. ఎప్పుడైనా ఒక్కరోజు ఆమె కనబడక పోయినా ఏ జ్వరమయినా వచ్చిందేమోనని అతని మనస్సు పరిపరివిధాల పోయేది.

ఒక సంవత్సరం ఇలాగే గడచిపోతుంది. ఏడాది గడచిన తరువాత రామ్మూర్తి శలవు పెట్టి సంసారంతో వాళ్ళ ఊరు వెళ్ళి ఓ నెలఉండి వస్తాడు. వాళ్ళ ఊరువెళ్ళిన తరువాత రామ్మూర్తికి మొదటి నాలు గైదు రోజులూ ఏమీ అనిపించదు కాని తరువాత అస్తమానూ మాలతే గుర్తుకు వస్తూంటుంది. శలవు చివరి రెండు మూడు రోజులూ మరీ ముళ్ళమీద ఉన్నట్లుంటుం దతనికి. చివరకు ఎలాగైతేనేం మళ్ళీవచ్చి రామ్మూర్తి ఆఫీసులో చేరతాడు. ఆమెను చూసేవరకూ క్షణమొక యుగంలా గడుస్తుం దతనికి ఇన్నాళ్ళ ఆలోచనలో ఆమె ముఖమే పూర్తిగా మరచిపోయినట్లని పిస్తుం దతనికి.

చివరకు కనబడింది మాలతి మళ్ళీ భర్తతో. ఆమెభర్తలో రామ్మూర్తికి ఏ మార్పూ కనబడదు కాని మాలతిని చూస్తుంటే ఎవరో కొత్త స్త్రీని చూస్తు న్నట్టనిపిస్తుంది...'

'అలా ఎలా అనిపిస్తుందండి?' జయలక్ష్మి ప్రశ్నించింది.

'నువ్వు నోరుమూసుకొని నేను చెప్పేది విను..' సోమయాజులు ఉద్వేగం చూస్తే ఆశ్చర్యం కలిగింది జయలక్ష్మికి.

'.. ఈ నెలరోజుల్లోనూ మాలతి బాగా ఒళ్ళుచేసి నట్లుంది కళ్ళకింద ఎముకలు కొంచెం తేలినట్లున్నాయి. చెక్కిళ్ళు కొద్దిగా లోపలకు పోయాయి. నడకలో శ్రమ కన బడుతూంది.

మరో పదిహేను ఇరవై రోజులకు మాలతి గర్భవతి అయినట్లు స్పష్టంగా తెలుస్తూంటుంది.

నాలుగైదు నెలలు, అనుదినం గుర్తు పట్టలేని మార్పును మాలతిలో చూస్తాడు రామ్మూర్తి.

తరువాత రామ్మూర్తి ఆఫీను షిఫ్టు చేశారు అతని ఆఫీసుదారి మాలతి దారికి పూర్తిగా వేరయింది అయినా ఒకరోజు ఏదో పనిమీద శలవుపెట్టి మామూలు టైముకువచ్చి ఆ బస్సులో ప్రయాణం చేశాడు రామ్మూర్తి మాలతి భర్త కన బడ్డాడు కాని మాలతి లేదు. పురిటిరోజు లన్న సంగతి గుర్తుకు వచ్చింది రామ్మూర్తికి.

రెండేళ్ళు గడచిపోయాయి. రామ్మూర్తి సంసారంలో జనసంఖ్య ఒకటి పెరిగింది అతను మళ్ళీ మాలతిని కాని ఆమె భర్తను కాని చూడడం తటస్థించలేదు. ఈమధ్యలో పది పన్నెండు సార్లు ఆరూట్లో వెళ్ళేడు రామ్మూర్తి. అయినా వాళ్ళు కనబడలేదు కాలంతో మాసిపోక మాలతి స్మృతి అతన్ని ఏకాంతంలో కలవర పెట్టేది,

రామ్మూర్తి స్నేహితు డొకడు బెంగ ళూరునుంచి ఏదో పనిమీదవచ్చి హోటల్లో దిగేడు అఫీసుకు టైమయ్యేక రామ్మూర్తి దగ్గర కొచ్చేడు. రామ్మూర్తి ఓగంట పెర్మి షను తీసుకొని స్నేహితుడితో బయట కొచ్చేడు ఓ అరగంట అవీ ఇవీ మాట్లాడి స్నేహితుణ్ణి మ్యూజియం చూడ్డానికి పంపి తాను అఫీసు కొద్దామనే ఉద్దేశ్యంతో రామ్మూర్తి మ్యూజియంకు వెళ్ళేడు.


మ్యూజియం దగ్గర టిక్కెట్లు కొంటూన్న మాలతి భర్తను చూసి రామ్మూర్తి నిర్ఘాంతపోయాడు అతనిపక్క ఇరవైఏళ్ళ అమ్మాయి నిల్చొని అతని కళ్ళ ల్లోకి ఎంతో సన్నిహితంగా చూస్తూ ఇంగ్లీషులో మాట్లాడుతూంది పైట మీద వేలాడుతూన్న మంగళసూత్రం చూడగానే రామ్మూర్తి గుండె కలుక్కుమంది అది అతను తనచేత్తో కట్టిన లైసెన్సు విళ్ళ కాగుకదా!...వాళ్ళు పకపక లాడుకుంటూ చేతులు కలుపుకొని పిల్లల వస్తుప్రద ర్శన శాలలోకి వెళ్ళేరు. రామ్మూర్తి స్నేహి తుణ్ణి లోపలకు పంపి తాను వెనక్కు వచ్చేడు,

రామ్మూర్తి హృదయంలో ఏదో బాధ గట్లు తెంచుకుంది. అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు నిండేయి. తిరిగి ఆఫీసుకు పోబుద్ధి కాలేదు ఓ షాపులోంచి ఆఫీసుకు రావటం లేదని ఫోనుచేసి వెళ్ళి పక్కనేఉన్న ఓ కొండ ఎక్కి ఓ చెట్టునీడను కూర్చున్నాడు.

అతని మనస్సులో పెనుతుపాను లేచింది. మాలతి ఏమయింది? ఉందా? భర్త విడాకులిచ్చేడా? అంతఅన్యాయం చేశాడా?... లేకపోతే కనలేక ... సోమయాజులు గొంతు పూడిపోయింది.

మళ్ళీ పాప దగ్గడతో జయలక్ష్మి మంచందిగి వెళ్ళింది వెంటనే అతను రెండోపక్కకు తిప్పుకున్నాడు అతని కళ్ళ ల్లోకి ఉబికివచ్చిన కన్నీళ్ళు తలగడమీదకు జారిపోయాయి. రహస్యంగా 'మాలతీ!' అని నిశ్శబ్దంగా ఆక్రోశించిందతని మనస్సు

ఊపిరి సలపని దగ్గుతో పాప పెద్దగా ఏడ్వడం మొదలుపెట్టింది ●



జీవన రాగం

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ఇద్దరు అన్నయ్యలకి, ఇద్దరు అక్కయ్యలకి ముద్దుల తమ్ముడు నిరంజనం. అందరిలోకి పచ్చగావున్నవాడు అతను. అతనికి భార్య పోవడంతో అత్తగారు సీతమ్మగారిదే యజమాయిషీ. వసంత నిరంజనం కూతురు. పెద్ద కొడుకు మధు. పట్టభద్రురాలయిన అమ్మాయి సుధతో అతనికి పెళ్ళవుతుంది. సీతమ్మగారి జ్వరం ఆమె ప్రాణాన్ని తీసుకుంది. వసంతా సుధ నెత్తిమీద పడుతుంది. ఒకరోజు సుధవాళ్ళ మామయ్య వస్తాడు తర్వాత, సుధలో కొంత మార్పు వస్తుంది. మధుని లెక్చరరు ఉద్యోగం విడిచిపెట్టి ఇతర ప్రయత్నాలు చెయ్యమంటుంది. ఆమె మాటల్ని మధు లెక్క చెయ్యలేదు. సుధ మామగార్ని సూటిపోటి మాటలనడం ప్రారంభిస్తుంది నిరంజనం కృంగిపోయి గతాన్ని గుర్తుచేసుకుంటాడు కొత్త యిల్లు కట్టించి దాన్లోకి మరితేగానీ తన జబ్బు తగ్గదని ప్రాధేయపడుతుంది మీనాక్షి

14

మర్నాడు రాత్రి పడుకోబోయే ముందు మీనాక్షికి మందుఇస్తూ 'నిన్న నేను హడావిడిలో మర్చిపోయాను. మాత్ర వేసుకున్నావా' అని అడిగాడు.

అతని చేతిలో మాత్ర మంచినీళ్లగ్లాసు అందుకుని టీపాయిమీద పెట్టేసి.........

'వెధవ మాత్రలు, ఇప్పటికి ఎన్ని వందలు మింగానో, ఏమీ ప్రయోజనం లేదు. వట్టి డబ్బు దండగ అందుకే ఇంకే మందులూ పుచ్చుకోదల్చుకోలేదు —' అంటూంటే మీనాక్షి కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

నిరంజనానికి ఏమనాలో తెలియలేదు భార్య ఆవేదన, మానసిక స్థితి అతను అర్థం చేసుకోగలడు—కాని ఏమని ఓదారుస్తాడు.

'ఇలా జీవచ్ఛవంలా బ్రతికే శిక్ష భగవంతుడు నాకెందుకు విధించాడో తెలియటం లేదు—ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఈ నరకం కంటె ఒక్కసారి ప్రాణం పోతే బాగుండు ననిపిస్తోంది...'

'ఛ, ఏం మాటలివి. ఇప్పుడేమయిందని — అదివరకటి కంటె నయమేకదా. ఏదయినా వచ్చినంత త్వరగా తగ్గదు కదా మరి, ఈ లోగా యిలా నిరాశ పడితే ఎలా, నువ్విలా మాట్లాడితే నాకెంత కష్టంగావుంటుందో ఆలోచించు.' మంచం మీద కూర్చుని మీనాక్షి వెన్ను నిమురుతూ మరో చేత్తో అనునయంగా ఆమె తడి చెంపలు ఒత్తాడు.

'నిరాశ కాక ఇంకేముంది? మూడేళ్ల నుండి మంచం మీద వుంటూ, మీ చేత కూడ సంరక్షణ చేయించుకుంటున్నందుకు నేనెంత కుమిలి పోతున్నానో ఆ భగవంతుడికి తెలుసు — ఈ జీవితంలో మళ్లా నేను లేచి తిరగటం అనేది వుండదు — నా వల్ల మీకు ఏ సుఖం లేదు...' చెపుతున్న మీనాక్షి రెండుకళ్లూ మళ్లీ నీళ్లతో నిండిపోయాయి.

'నువ్వు అలా ఆలోచిస్తూ మనస్సు పాడు చేసుకుంటే ఎప్పటికీ ఆరోగ్యం బాగవదు. మరి ఇది కేవలం నరాలకి సంబంధించిన జబ్బు, నువ్వు సంతోషంగా ఉల్లాసంగా వుంటేనే త్వరగా కోలుకుంటావు తీసుకుంటున్న మందులయినా పని చేస్తాయి. ఎప్పుడూ దిగులుగా వుంటుంటే మందుల దారి మందులదీ వ్యాధి దారి వ్యాధిదీ అవుతుంది.'

'నేను మొదట్లో అలాగే అనుకున్నాను. ఎంత సంతోషంగా వుంటే అంత త్వరగా బలం పడుతుందన్నట్లు. మనస్సులో ఏవేవో వూహించుకుంటూ ఎంతో ప్రశాంత వాతావరణం సృష్టించుకున్నాను, శక్తి లేకపోయినా లేచి తిరగాలని పసిపిల్లని చేతిలోకి తీసుకుని ఆడించాలని ఎన్నోవిధాల ప్రయత్నించాను. అందరు పిల్లలూ తల్లిదండ్రులతో సరదాగా తిరుతూంటే చూసి, తనకా అదృష్టం లేదు అని తెలుసుకోలేక చిన్నతనంవల్ల మారాం చేసే బాబుని సంతోషపెట్టాలని సినిమాకి షికారుకి వచ్చాను. కాని ఏంలాభం. నన్ను వెంట పెట్టుకు వెళ్తే మీ సంతోషం కూడ పాడయిపోయేది—నాకు తెలుసు ఇంక ఈ జీవితం ఇంతే! బ్రతికివున్నన్నాళ్లు ఇలా మంచంమీద పడుకుని ఇంట్లో అందరిచేత చాకిరీ చేయించుకుంటూ ప్రాణం నిలుపుకోవాలి...' ఉద్రేకంతో మాట్లాడటంవల్ల ఆయాసం వచ్చింది మీనాక్షికి.

'చూడు ఎంత హైరానపడుతున్నావో ఎందుకవన్నీ ఆలోచిస్తావు—నీకేం భయం లేదు నేను చెప్తున్నాను. నా మాట విను. —మాత్ర వేసుకుని హాయిగా కళ్ళు మూసుకుని పడుకో.'

'ఇంక నన్ను మభ్యపెట్టలేరు లెండి—నేను ఒక్కటి అడుగుతాను తీరుస్తారా...' అర్థిస్తున్నట్లు భర్త కళ్లల్లోకిచూసింది.

తన చేతిలో వున్న మీనాక్షి చేతిని అభిమానపూర్వకంగా నొక్కి. 'ఇంతవరకూ ఎప్పుడూ నువ్వు అడిగింది కాదన్న గుర్తు లేదు నాకు.' నవ్వుతూ అన్నాడు నిరంజనం.

'నిజమే.' పెదవులమీదికి చిరునవ్వు తెచ్చుకోబోయింది. కాని గుండెల్లో గూడు కట్టుకున్న దుఃఖం ఆమె అధరాలమీద దరహాసానికి బదులు విషాదాన్నే ప్రతిబింబింపజేసింది.

'చెప్పు ఏం కావాలి' కలవరాన్ని దాచుకుంటూ అనునయంగా అడిగాడు.

'మీరు—మీరు...'

'ఊ -నేను...'

'నేనేం బాధపడను—మీరు మరో వివాహం...'

'మీనాక్షి—' తన గొంతు తనకే వికృతంగా అనిపించే వెర్రికేక పెట్టాడు—ఊహలలో అయినా తన కలాంటి ఆలోచన ఎన్నడూ రాలేదు—భరించలేని దుఃఖం,

విరాళి మీనాక్షిని అలా కోరేలా చేశాయి అందుకు తను సంతోషిస్తాడని సమ్మతిస్తాడని ఆమె నిజంగా అనుకొనివుంటే అది ఆమె పొరపాటే ఆ మాటలే తన హృదయాన్ని కార్చిచ్చులా రగిల్చేస్తున్నాయి—

ఆ బాధని అలా తను ఒక్కడూ భరించలేనట్లు, తనకే మరోమనిషి సహాయం అవసరం అయినట్లు మీనాక్షి భుజాలచుట్టూ వేసిన చేతిని ఇంకా దగ్గరికి తీసుకున్నాడు వాత్సల్య పూరితమైన ఆ పరిష్వంగంలో ఉద్వేగాన్ని అణచుకునే ప్రయత్నంలో ఇద్దరు మౌనంగా వుండిపోయారు కొద్దిక్షణాలు

'ఇదా నువ్వు చెప్పదలుచుకున్నది—నీకు మతిపోయినట్లుంది—' అన్నాడు నిరంజనం చివరికి

'లేదు, నాకు మతిపోలేదు కనకనే మీకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించగలిగాను—మీరు సుఖంగా సంతోషంగా వుండగలమార్గం నాచేతిలోనే వుంది .'

'చాలు ఇంకేం చెప్పకు నేనంతా అర్థం చేసుకోగలను—విన్న నేను చిరాకు పడ్డానని విసుక్కున్నానని బాధపడుతున్నావుకదూ—విన్నంతా ఏవోగొడవలు పార్టీలు కేసులు మనస్సంతా చిరాగ్గావుంది—ఇంటికొచ్చేసరికి బాబు ఏడుపు, అత్యవసరమైన పనిమీద వెళ్ళాల్సి వచ్చేసరికి సమయానికి వంట కాలేదు ఏమిటో నన్ను నేను అదుపులో పెట్టుకోలేక అందర్నీ కలిపి కేకలేసేశాను తలుచుకుంటే నాప్రవర్తన నాకే ఎంతో సిగ్గేస్తోంది—ఇంకెప్పుడూ అలా జరగనివ్వను నీమనస్సు ప్రశాంతంగా వుంచడానికే ప్రయత్నిస్తాను '

'ఇందులో మీ పొరపాటు ఏంలేదు, మీ మాటలుకాని ప్రవర్తనకాని నాకెప్పుడూ ఎలాంటి కష్టం కలిగించలేదు నిజం చెప్పాలంటే మీ శాంతం సహనం నాకెంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంటాయి — మరొకరయితే నాలాంటి దీర్ఘరోగిని, అందులోనూ ఏ డాక్టరూ కనిపెటలేని వూరూ పేరూలేని జబ్బుమనిషిని ఇలా ఏళ్ళతరబడి ఇంట్లో పెట్టుకుని వేలకివేలు ఖర్చుచేసి మందులు ఇప్పిస్తూ ఇంత అపురూపంగా చూసుకోరు,'


'మరేం చేస్తారు మందూ మాకూ లేకుండా వదిలేస్తారా ?'

'అంత పనిచేసే రాక్షసులుకూడ ఉంటారేమో, కాని సామాన్యమైన మనిషి చేసేది ఒకటే—ఏ ఆస్పత్రిలోనో చేర్పించి ఏవారం పదిరోజులకో ఓసారి మొహం చూపించి తన అభిమానాన్ని మంచితనాన్ని వెల్లడించుకుంటారు—అది వీలుకాకపోతే ఇంట్లోనే ఓమూలగదిలో పడేసి రోజూ ఇన్నిమందునీళ్ళు వాళ్ళమొహాన్న పోస్తారు—ఆతరువాత తనసుఖానికి కావలసిన మార్గాలన్నీ వెతుక్కుంటారు. మిమ్మల్ని చూస్తుంటే నాకెంతబాధగా వుందో మీరు గ్రహించుకోలేరు నా మాట కాదనకండి '

'నన్ను కేవలం విషయలోలుడుగా నువ్వు వూహించుకోటం నాకూ బాధగానేవుంది—'

'నా ఉద్దేశ్యం అదికాదు—అనేకమైన పనులతో అలసిపోయి ఇంటికి వచ్చిన మొగవాడిని చిరునవ్వుతో పలకరించి, ఆప్యాయంగా తినిపించి తన ఆదరణతోనే భర్త అలసటని పోగొట్టగలిగే స్త్రీ ఇంట్లోవుండాలి ఎంత సంపాదించినా, ఎంత ఐశ్వర్యంవున్నా ఆ కనీస సౌకర్యాలు కూడ అందుబాటులో లేకపోవటం నిజంగా దురదృష్టకరమే—ఇంక ఆతరువాత మనిషి మనిషిగా బ్రతకాలనుకోటంలో తప్పులేదు. భర్త భార్యవల్ల సుఖం పొందాలనుకోటంలో దోషంలేదు—'

'నువ్వు చెప్పింది నిజమే అయినా



నన్నుగురించి అలా ఆలోచించటం మాత్రం నేను భరించలేను—భార్యా భర్తలమధ్య కేవలం నువ్వుచెప్పే సంబంధం తప్ప మరే అనుబంధమూ లేదా—మమతా మానవత్వం, అభిమానం అనురాగం ఇవన్నీ అర్థంలేని మాటలేనా ?'

'కాదు—ఇంకా మానవత్వం అనేది వున్నది కనకనే, మమతా బంధనాలు పవిత్రమైనవి కనకనే నేను ఇంత నిశ్చింతగా హాయిగా బ్రతకగలుగుతున్నాను—ఇంకా తగ్గుతుంది తగ్గుతుంది అనే ఆశతో ఇన్నాళ్లు మీ విషయం ఆలోచించలేదు. ఇంక ఆ ఆశ చచ్చిపోయింది. అందుకే నావల్ల మీ జీవితం కూడ నాశనం కావటం...'

ఇంక ఆ ధోరణిని భరించలేనట్లు ఆమెమాటలు పూర్తికాకుండానే మొదలుపెట్టాడు.

'నన్నుగురించి నీకెలా చెప్పాలో నాకు తెలియటంలేదు—పురుషుల్ని కేవలం భోగలాలసులుగానే నువ్వు వూహించుకుంటున్నావు నీ దృష్టిలో స్త్రీకి ఉన్న పవిత్రత ఆత్మనిగ్రహాను మగవాడికిలేవు! అందుకే ఇంతసులభంగా అలాంటికోరిక కోరగలిగావు- నేనొక్కటడుగుతాను చెప్పు. నాకే ఇలాంటి జబ్బేదయినా చేసి నేను ఇలాగే నిన్ను...'

'ఛీ' వేటగాని బాణానికి గురిఅయిన పక్షిలా ఆర్తనాదంచేసి భర్తవడిలో వాలిపోయింది మీనాక్షి.

మెల్లిగా లేవదీసి అనురాగంతో ఆమె కళ్ళల్లోకి చూస్తూ, 'నువ్వు అన్న

జీవనరాగం

మాటలు నాకూడ ఇంత బాధ కలిగించాయి—మరి ఇంకెప్పుడూ అలా మాట్లాడకు,' అన్నాడు లాలనగా.

మీనాక్షి నోటమాటరాలేదు. భర్త కళ్ళల్లోకి ఆరాధనగా చూస్తూ కూర్చుండిపోయింది వాలిపోయిన ఆమె చెక్కిళ్ళ మీదనుండి కన్నీళ్ళు జారిపోతున్నాయి. నిరంజనం చటుక్కున మీనాక్షిని దగ్గరగా తీసుకుని అధరాలతోనే మీనాక్షి చెంపల మీది కన్నీటి చారికలని మృదువుగా ఒత్తాడు. 'ఇంక అవేమీ ఆలోచించక నిశ్చింతగా నిద్రపో,' అంటూ తలగడ సరిచేసి ఆమెని పడుకోపెట్టాడు—తన మంచం దగ్గరికి వెళ్ళబోతూ గుర్తు వచ్చి మాత్రతీసి అందించాడు, కలలోంచి మేల్కొన్నట్లు అలా చూస్తూనే నోరు తెరిచింది. మాత్ర నోటిలోవేసి, 'రోజూ కూడ ఇలాగే పొయ్యమంటావా—కొంచెం లేచి కూర్చుంటే బాగుంటుంది,' అన్నాడు చిన్నగా నవ్వుతూ.

మాట్లాడకుండ లేచింది మీనాక్షి. గ్లాసు అందిస్తూ. 'చాలా అలసటగా వున్నట్లుంది. కాసిని పాలు తెమ్మని చెప్తానుండు' అన్నారు.

'ఊహూ. వద్దు వద్దు—అమ్మ సవాలక్ష ప్రశ్నలు వేస్తుంది — అయినా నాకేం హైరానగా లేదు.' బంగారుగా అని గ్లాసు మంచం క్రింద పెట్టేసి మళ్ళీ పడుకుంది.

నిరంజనం మనస్సులో మీనాక్షి చెప్పిన మాటలే గింగురు మంటున్నాయి.

'అది అసంభవం. నీకు నేను అన్యాయం చెయ్యను' దృఢంగా అనుకున్నాడు మరోసారి.

రోజులు గడుస్తున్న కొలదీ మీనాక్షి స్థితి దిగజారిపోతుందే కాని మెరుగు ఏమీ లేదు—శ్రమ చంపుకోలేక ప్రకృతి వైద్యం కూడ చేయించాడు. అదీ వృథయే అయింది—

మందు ఇవ్వటానికి వచ్చిన భర్త చెయ్యిపట్టుకుని, కూర్చోమన్నట్లు మంచంమీద కొద్దిగా జరిగింది ఆమె ఉద్దేశ్యం గ్రహించిన నిరంజనం 'ఇది తాగేయి ముందు అంటూ మందు నోటిలో పోశాడు


భర్త వడిలో చేయివేసి ఏదో చెప్పబోతున్నదానిలా అతని కళ్ళల్లోకి చూసింది. కాని మాటరాలేదు. దుఃఖం ఆపుకోలేక కళ్ళుమూసుకుని వహానంగా కన్నీరు కారుస్తూ వుండిపోయింది.

భార్యని ఆ స్థితిలో చూసిన నిరంజనం ధైర్యం కూడ నిలవలేదు—చిక్కి శల్యమైపోయిన చేతులకి వదులయిపోయి సీల మండలని దాటుతున్న గాజులని ఇటూ అటూ కదిలిస్తూ తలవంచుకుని కూర్చున్నాడు కొద్ది క్షణాలు. తరువాత చీర కొంగుతో కన్నీళ్ళు తుడుస్తూ, 'ఛ, ఎందుకంత బాధపడతావు' అన్నాడు మెల్లిగా.

'అప్పటికీ ఇప్పటికీ నా స్థితిలో వచ్చిన మార్పు మీకు కనిపిస్తూనే వుందనుకుంటాను నాకు ధైర్యం చెప్పటానికి లేదని మీరన్నా నేను నమ్మేస్థితి దాటిపోయింది ఈ మాత్రంగా నాలుగు మాటలు మాట్లాడే శక్తి వుండగానే నేను చెప్పదలచుకున్నది చెప్పనివ్వండి—


'నేను వుండగా మరోలా చెయ్యటానికి మీ మనస్సు అంగీకరించలేదు కాని తరువాతయినా మీరు సుఖంగావుంటె ఏలోకంలో వున్నా నేను చూసి సంతోషిస్తాను — ఉండండి నన్ను చెప్పనివ్వండి ఇవాళ మిమ్మల్ని ఒక్కటి అడగాలనివుంది మీ సంగతి తెలిసినా మీలో ఎంతనమ్మకం వున్నా చెప్పకుంటేనే కాని మనస్సు వుండబట్టటం లేదు—'

'ఏమిటది చెప్పు—' అనునయంగా అడిగాడు నిరంజనం. అలసిగొంతు బరువుగా వుంది.



వీరు బంగారములా చూసుకోతగినవి





Villiers విల్లియర్

పంప్-సెట్స్

హెచ్చు నీరు
సమృద్ధిగా పంటలు
ఎక్కువ సుఖమైన జీవితము

- తేలికైనవి మరియు తీసుకుపోగలిగేవి...ట్రోలీ మీద అమర్చవచ్చును, పొలములో ఏ చోటులోనైనా ఉపయోగించవచ్చును లేక నూతి నూతికి, కాలవ కాలవకీ తీసుకుపోవచ్చును.
- విడి భాగములు యిప్పుడు విరివిగా లభిస్తున్నాయి. మరామత్తులు అవసరమైతే, విల్లియర్స్ ఇంజనులను దగ్గరలోనున్న డీలరు వద్దకు తేలికగా తీసుకువెళ్లవచ్చును.
- ఇంజను కిరసనాయిలుతో (లేక పెట్రోలుతో) పని చేస్తుంది... కిరసనాయిలు ఎక్కువ చవక మరియు మీ యింటివద్ద లభిస్తుంది.
- 4-స్ట్రోక్ యింజను దిట్టమైనది మరియు చాల కాలము సర్వీసు యిస్తుంది.
- గ్రీవ్స్ వారి విస్తారమైన అమ్మకము తరువాత సర్వీసు ఏర్పాటు కలదు.

ఎమ్‌కె. 12 హెచ్ ఎస్-పెట్రోల్/కెరోసిన్: 1·65 హెచ్‌పి
వంపుల సైజులు: 3·75 సెం.మీ X 3·75 సెం.మీ (1½" X 1½")

ఎమ్/కె. 25 హెచ్ ఎస్-పెట్రోల్/కిరోసిన్: 3·4 బిహెచ్‌పి
వంపుల సైజులు: 5 సెం.మీ X 5 సెం మీ (2" X 2")
6·25 సెం.మీ X 5 సెం మీ (2½" X 2")

అమ్మకము మరియు సర్వీసు చేయువారు:

గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్

19, సెకెండ్ లైన్ బీచ్ పి.బి. నెం. 207 మద్రాసు
'ఇండియా హౌస్' ట్రిచి రోడ్, కోయంబత్తూరు-18
78/1, జయచామరాజేంద్ర 'రోడ్, బెంగుళూరు-2
సకార్ భవన్ ఫతెమైదాన్, హైదరాబాద్-4

GREAVES
Integrity in Industry

GC/67.29 TEL

'ఎలాంటి పరిస్థితులలోనూ పిల్లలకి మాత్రం దూరం కాకండి — పుడుతూనే తల్లి లాలనా పాలనా ఏమీ నోచుకోని అభాగ్యులు వాళ్ళు. కాస్త పెరిగేసరికి తల్లిరూపం కూడ కరువయిపోతోంది — వాళ్ళకి తండ్రి ప్రేమని కూడ కరువు చేయకండి. వాళ్ళంటే మీకెంత అభిమానమో తెలిసికూడ నేనిలా అడగటం ఉచితం కాకపోవచ్చు. అయినా నా తృప్తి కోసం చెప్తున్నాను...' మీనాక్షి గొంతు జీరబోయింది. ఇద్దరి కళ్ళూ ఆగకుండా స్రవిస్తున్నాయి. కాస్సేపటి తరువాత దుఃఖాన్ని దిగమింగి మెల్లిగా అన్నాడు నిరంజనం—

జీవనరాగం

'వాళ్ళని గురించి నీకెలాంటి చింత అవసరంలేదు. నేను వాళ్ళకి ఎప్పుడూ దూరంకాను — అయినా నీకిప్పుడలాంటి భయం ఎందుకు, మన ఇద్దరి నీడనీ వాళ్ళు చల్లగా పెరిగి పెద్దవాళ్ళవుతారు.'

మీనాక్షి శుష్కించి పోయిన పెదవుల మీద బాధతో కూడిన చిరునవ్వు తొణికిసలాడింది. 'నాకింక ఏ భయమూ లేదు. మీరు మాట ఇచ్చారు. నేను నిశ్చింతగా కళ్ళు మూస్తాను.'

'నువ్వు అనవసరంగా భయపడుతున్నావు.'

'భయం ఎందుకు? ఇలా లేవలేకుండా వుండేకంటే ఒక్కసారి ప్రాణం పోవటమే నాకెంతో హాయిగా వుంటుంది.' చెప్తూనే అశ్రుతప్తమైన కళ్ళని గట్టిగా మూసేసుకుంది.'

ఎలాంటి స్థితిలో వున్న మనిషికయినాసరే 'చావు' అనేది భయంకరమైన దుఃఖాన్ని కలిగిస్తుంది — పుట్టిన ప్రతి ప్రాణికీ మృత్యువు 'అనివార్యమని అందరికీ తెలుసు—కాని దాన్ని గురించే అస్తమానూ ఆలోచించటానికి మాట్లాడటానికి ఎవ్వరూ ఇష్టపడరు. అంతవరకూ జీవితంలో ఆనందం అనుభవించాలనే అందరికీ వుంటుంది—జీవితం మీద అంతులేని మమకారాన్ని ఆశలన్నీ పెంచుకున్న వ్యక్తికి తన ఆశలన్నీ అడియాశలనీ, గడుస్తున్న ప్రతిరోజూ తనని మృత్యువుకి కొన్ని యోజనాల దగ్గరికి తీసుకు వెళ్తోందని తెలిసినప్పుడు, ఇంక ఆ వ్యక్తికి కలిగే బాధ వర్ణనాతీతం — అందుకే నిరంజనం ఓదార్చటం కూడ తన శక్తికి మించినపని అన్నట్టు మౌనంగా ఆమె కన్నీరు తుడుస్తూ కూర్చున్నాడు.

తరువాత ఓ ఉదయం శారీరకమైన బాధలనుంచీ, ఇహ లోకబంధనాలనుంచీ విముక్తి పొంది వెళ్ళిపోయింది మీనాక్షి— ఏడ్పులు మొత్తుకోళ్ళు అన్నీ యథావిధిగా జరిగిపోయాయి.

కొద్ది రోజులు గడిచిపోయిన దగ్గర నుంచీ బంధువులూ పరిచయస్థులూ ఎవరు చెప్పినా ఒక్కటే మాట.

'ఆవిడికి ఋణం ఉన్నంత వరకూ అనుభవించి వెళ్ళిపోయింది—ఇక ఎన్నాళ్ళు ఆ దుఃఖాన్ని జ్ఞాపకం పెట్టుకుని బాధపడినా లాభంలేదు—నీకయినా ఎన్నేళ్ళున్నాయని, ముప్ఫైనిండాయంటే — మనస్సు రాయిచేసుకోవాలి మరి.' అంటూ సలహా చెప్పబోయేవారు.

'అదేం మాయ రోగమో—ఏ జన్మలోనో చేసుకున్న పాపం ఈ జన్మలో ఇద్దర్నీ ఇలా పీడించింది—పెళ్ళి అయింతరువాత ఓ నాలుగేళ్ళపాటు సుఖంగా వున్నారేమో, ఇక ఆ తరువాత కాలం అంతా పీడ కల లాగే గడిచిపోయింది,' అంటూ వాపోయేవారు అక్కగారు.

(ఇంకా ఉంది)



వైద్యం




మల్లన్నమంత్రి * కౌశల్యం

ఒకసారి రాజసభలోనికి కొంత మంది పగటివేషగాళ్ళు వచ్చారు. రకరకాల వేషాలను వారు సభలో ప్రదర్శించారు. వారి హాస్యచేష్టలకు సభ్యులు నవ్వడం ప్రారంభించారు. అందులో ఒక సైన్యాధిపతి విశేషంగా నవ్వుతూ, నోరు తెరచుకొని అలాగే ఉండిపోయాడు.

ఆ నోరును మూయించడానికి రాజవైద్యులు యెన్నో చికిత్సలను చేశారు కాని ప్రయోజనం యేమీలేకపోయింది. తరువాత భూతవైద్యులుకూడా యెంతో ప్రయత్నించారు కాని ఫలితం యేమీ కన్పించలేదు.

ఈ విషయంలో యేదో ఒక ఉపాయాన్ని ఆలోచించమని రాజు అప్పుడు మల్లన్న మంత్రిని కోరాడు. ఆ సైన్యాధిపతిని కమ్మరిసాలలోనికి తీసికొని రావలసినదని మల్లన్న మంత్రి సైనికులకు ఆజ్ఞాపించి, తానుకూడా అక్కడకు వెళ్ళాడు. రాజభటులు సైన్యాధిపతిని అక్కడకు తీసికొని వచ్చారు.

మల్లన్న మంత్రి అక్కడ ఒక యినుపముక్కను సైన్యాధిపతి యెదురుగానే కొలిమిలో ఉంచి యెర్రగా కాల్పించాడు. తరువాత మల్లన్నమంత్రి ఒక పట్టకారుతో కాలిన యినుప ముక్కను పట్టుకొని దానిని సైన్యాధిపతి నోట్లో ఉంచబోయాడు. సైన్యాధిపతి దానినిచూసి, భయపడి, హఠాత్తుగా తనంతట తానే నోరుమూసికొన్నాడు. రాజసభలోని వారందరూ మల్లన్నమంత్రి వైద్యాన్ని మెచ్చుకున్నారు.



అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్

మీ బిడ్డకు ఉత్తమమైనదే ఇవ్వండి
అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్
మీ బిడ్డపాలిటి రక్షణవేల్పు

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు-4.



DSAGM 834 TEB

నిషక్

ఔషధయుక్తమైన చెవిపోటు మందు

శాస్త్రరీత్యా
తయారైన ఒక
క్రొత్త ఫార్ములా

నిరపాయమైనది మరియు సౌమ్యమైనది
క్రమముగా వాడదగినది



- గులిమిని కరగించును
- రోగములను నివారించును
- బాధను పోగొట్టును
- బాగుగా వినపడేలా చేయును

ఎండిన గులిమిని ముళ్ళ పనిముట్లతో తీయుట ప్రమాదకరము. నిషక్ చెవిపోటు మందు శాస్త్రరీత్యా తయారుచేయబడినది. ఇది గులిమితో కలిగే రోగములను, బాధను, సూక్ష్మ క్రిములను పోగొట్టి వినపడే శక్తిని బాగు చేయును.

ధర రు. 2.90 + స్థానిక పన్నులు అదనము

3 Brothers 778

కొచ్చిన్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 26 – కొచ్చిన్ 2.

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు గణపతి & కంపెనీ, 103/104, లింగిచెట్టి వీధి, పి. బి. నం 1986, మద్రాస్-1.

వారఫలం

2-2-68 శుక్రవారం మొదలు
8-2-68 గురువారం వరకు

మేషం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తలాకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు వారాంతంలో బాగా ఉంటాయి. పైటవారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించగలవు సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారల్లో అధికవ్యయం జరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు

మిధునం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

కర్కాటకం ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. విద్యావిజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది. మిత్రులెక్కు సహాయం చేస్తారు

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు

సింహం కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడనికి ప్రయత్నిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారల్లో జోక్యం చేసికోవడం తగదు వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. పైటవారిలో గౌరవం బగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. అలంకార వస్తువులు కొంటారు.

కన్య ఫలితం మాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

తుల: వ్యాపారంలో పోటీదారితో పోటీ పెరుగుతుంది. వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగ ఉంటుంది. వారాంతంలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగ ఉండదు పైటవారితో మాటపట్టింపులు తగివు.

వృశ్చికం మీకు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపారంలో పోటీదారితో పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

ధనుస్సు సామాన్యమైన పనులకుకూడా విశేషమైన ప్రయత్నం చేయువలసి వస్తుంది వృత్తిలో వారంమధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు శ్రమ మీద ఫలించాలవు పోటీ వారితో వాద ప్రతివాదాలు తగివు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మకరం. వృత్తిలో పోటీదారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. ఆర్థిక వ్యవహారల్లో మొగమాటాలు తగివు. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.


కుంభం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన చికాకులు తొలగిపోతాయి వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు వారం మధ్యలో బాగ ఉంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

స్త్రీలకు— కుటుంబ వ్యవహారలు బాగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్



పైరుగాలి



యం. నరసింహారావు

చుక్కంటే చుక్కే. దాని చూపులే చురకత్తులు, మొగిలిరేకులు. దాని మాటలే మాటలు. ఒకోసారి వెన్న ముద్దలు. ఇంకోసారి వడిసెలరాళ్ళు. దాని మైచాయే చాయ. ఒకసారి వెన్నెల పండుగ. వేరోసారి తంగేటి పుప్పొడి.

దాని వంశం నిప్పు. దాని గుణం నిప్పు.

అలాటి చుక్క చెంద్రయ్యని వలచిందంటే వాడి కాళ్ళకి సిరి చుట్టుకుందన్న మాట. వాడి వేళ్ళకు పరుసవేది పట్టిందన్నమాట.

చెంద్రయ్య ఉత్తరాదినించి బతుకుని వెతుక్కుంటూ వచ్చిన బరిసెలాంటి పడుచువాడు.

సముద్రాన్ని వెదుక్కుంటూ వొచ్చిన నదిలాగా 'నెమలి'కి వచ్చినదాకా వాడి కెవరూ ఆసరా యివ్వలేదు.

ఆకుచుట్ట కాల్చుకుంటూ రచ్చబండ దగ్గర దుర్గానాయకుడు కూర్చుంటే నాగుమీసాల యీ చెంద్రయ్య అక్కడి కొచ్చి

'ఈ వూళ్లో కవతగాళ్లనుంచుకునే ముతిరాసు ఆసావులున్నారా?' అనడిగితే,

పరకాయించి చూశాడు దుర్గానాయకుడు. ఈడొచ్చిన యీగెలాంటి కుర్రాడు. కండబలం గల కత్తిలాంటి కుర్రాడు. ముక్కూమొగం చక్కనైన కుర్రాడు.

'ఏ వూరు?'

'ఉత్తరాది. యనవదురు.'

'ఆపట్టున కవతగాళ్ల నుంచుకునే కోడే లేడా?'

'లేకేం? — కులం పట్టింపు లేకుంటే కువ్వలు—'

మాటలు సూటిగానే అన్పించినయి దుర్గానాయకుడికి. చుట్ట పక్కల్ని గురించి మాటా మాటా అడిగి.

'కావందుల్ని రేపెతుక్కుందుగాని— ఈ మాపుకి మా యింటికి పోదాయి రా' అన్నాడు.

* * *

కామందుని వెదుక్కోవలసిన అవసరమే లేకపోయింది—చెంద్రయ్యకి.

చెట్టుకొమ్మలో చిలకలా చెంద్రయ్య దుర్గానాయకుడింటో కలసి పొయినాడు. కవతం చేయసాగేడు. నిగా చూడసాగేడు. ఒళ్ళూ దాచుకోలేదు. వాళ్ళూ కడుపు దాచుకోనీనూ లేదు.

మళ్ళీ ఆషాఢమాసం వొచ్చి వరికి చుక్క — దుర్గానాయకుడు కూతురు యీడు కొచ్చింది. దానిమ్మ మొక్కలా పెరుగుతున్న ఆ పైడిముద్ద నలుగు రన్నుల అల్లారు చెల్లెలు.

చుక్కపైన చెంద్రయ్యకి మనసు. కానీ తగిలినంత చెలకా, కలిసొస్తున్న అయిశ్వర్యం, కలిగినంత బలగం, అగ్గిలాంటి వంశం—ఆ దుర్గయ్య తనకిస్తాడా ఒక్క పిల్లను.

జ్వరాలు తగిలినయ్ చెంద్రయ్యకి. మనసు జోరాలు. పందిట్లో పడుకున్నా, చూరుమోపున పడుకున్నా కలత నిదుర లేస్తే కళ్లముందు చుక్కే వెలిగేది.

'ఆ దీపం నా యింటో యెలుగుద్దా— అంతదుష్టవా?' అనుకునేవాడు చెంద్రయ్య.

కారుజొన్న పొలాలపైన కావలా తిరిగే రోజుల్లో గడ్డికోసం వొచ్చేది చుక్క. చుక్క వొచ్చిందంటే చూడక్కర్నేలేదు చెంద్రయ్యకి. జొన్న కర్రలు నవ్వుతయి.

గొలుసు పాటలు పాడుతాయి. అప్పుడు పొలంలో ఆ వాసనే వేరు.

ఆ పిల్లతో మాట్లాడాలని యెంతో ఆదుర్దా.

గంపనిండా గడ్డికోసుకుని 'గంపెత్తిపో చెంద్రయ్య మావా' అని వో రోజు చుక్క అంటే వాళ్ళోణికి మంచె రెండోమెట్టు మంచి జారి కింద పడ్డాడు చెంద్రయ్య.

గంపెత్తినాక మోమయినా మూప కుండా చూడకుండా చుక్క పతే 'నా కళ్లల్లో వేము కనబట్నం లేదో దానికి! వాసోప యెచ్చగా తగల్లేదో దాని చెంపలకి' అనుకుని కలత బడేవాడు చెంద్రయ్య

ఓ రోజు చుక్క గంపెత్తమనే వేళకి నాలుగు బీరకాయలు, నాలుగు దోసకాయలు, పచ్చిమిరపకాయలు తన కండవాలో మూట గట్టి యిచ్చేడు.

'కొంచెం నాకేసి సూసినట్టే ఉంది' అనుకున్నాడు చెంద్రయ్య.

మర్నాటిదాకా ఆ కండువా వాడడమూ లేదు. చుక్క యివ్వనూలేదు.

మాట కలపడానికి పనికొచ్చిందా కండువా.

'వాకండవా తెచ్చివావా సుక్కా.'

'ఉహూ' అన్నది చుక్క.

అట్టాగే ఉండిపోయింది చుక్కదగ్గిర కండువా. కండువాతోటి కలసిన మాటలు కాలంతోపాటు పెరిగినయి. 'మంచి పప్పు దోసకాయలెతికీవా చెంద్రమ్మావా,' అనో కూనురాగం పాటలు పాడుతో 'నీకూ పాటలు వొచ్చా' అనో మాటలు సాగదీసేది చుక్క.

చెంద్రయ్యకి తెలిసింది చుక్క తనకి చిక్కనట్టేనని. కాని వాడికేదో చెప్పలేని భయం. మనసు జోరం ఓ పట్టాన తగ్గ లేదు.

* * *

చెంద్రయ్యకింకా చుక్కదగ్గరికి చేరి నప్పుడల్లా — యిప్పటికీ — గుర్తొస్తుంది ఆరోజు. గుర్తుకు రాగానే వాడికి నవ్వొస్తుంది. ఒళ్ళు గగుర్పొడుస్తుంది.

చుక్కా తానూ మంచెకింద కూచుని మాట్లాడుకుంటున్నప్పుడు చెలవయ్య — చుక్క చిన్నన్న వొచ్చేడు. వీళ్లిద్దర్నీ ఒక చోట—చూడగానే భగ్గుమన్నాడు. కళ్ళు చింతనిప్పులైనాయి.

చెంద్రయ్యకి కాళ్ళు వొణికినయ్.

'నా దయిర్నం, నా కండబలము యేటయిపోయినాయో ఆయాల — పిల్లినై పోయినాను—తప్పుచేసినోడి మణుసలాగవుద్ది గావాలు' అనుకుంటాడు చెంద్రయ్య గుర్తుచేసుకుంటూ.

'నాయాల—చేరదీసింత కూడేత్తంటే— తిన్నింటివాసాలే లెక్కెడతన్నావురా — నీయవులోడిరోజొచ్చినాద' — చేతికొద్ది ముల్లుగర్రయెత్తి బాదనే బాదేడు.

తననికాదు.

చుక్కని.

అడ్డొచ్చిన చుక్క నుదుటిమీద గాయం పడ్డది.

'చెంద్రం మావ వొంటిమీద దెబ్బడితే నన్ను సంపినట్టే' అంటూ నెత్తురైనా చూసుకోకండా చెంద్రయ్యని వాటేస్కుంది చుక్క.

చెలవయ్య నిర్ఘాంతపోయినాడు.

'సరే—యింటికి రా ముందు'—విసావిసా నడిచేడు వాడు.

'నా దారి నేను సూసుకుంటా—యీ మొగం దుర్గయ్య మావకి సూపలేనే సుక్కా' అంటూ కన్నీళ్ళు పెట్టుకుని వెళ్లబొయినాడు చెంద్రయ్య.

నెత్తురు తుడుచుకుంటూన్నదల్లా చెంద్రయ్య చేతి నొడిసి పట్టుకున్నది చుక్క—'ఇంటికి రామావా! ఇట్టాంటి రోజు కోసం కాదా యిన్నాళ్ళు సూసిందీ— మా బాబు నా మాట కాదనడు. రామావా'

ధైర్యం చెప్పి యింటికి తీసుకుపోయింది చుక్క. వాడంతా పొక్కిపోయి ఉంటుందను కున్నాడు చెంద్రయ్య. కానీ యేవీ లేనట్టే ఉంది.

లోని మండువాలో కూచోబెట్టి దుర్గా వాయకుడడిగేడు చుక్కని 'చుక్కా — చెంద్రయ్యని చేసుకుంటావా? ' అని.

సిగ్గుతో దాచకుండా చేసుకుంటానని తలూపింది చుక్క.

అన్నల్లో చిన్నలిద్దరూ చెల్లెలిపైన పళ్ళు గొరికేరు. పెద్దాళ్లిద్దరూ యిష్ట పడ్డారు.

'ఒడికేరా—రవ్వలాటోడు. వాలుగెకరాల కొండయిస్తే ఆడే ఆసామి అయిపోతాడు.'

అయ్యమాటని కాదనే ధైర్యం యెవరికీ లేదు.

చుక్క నుదుటి మీద గాయం మచ్చై నిల్చిపోయింది.

* * *

'చుక్కా—పుట్టు మచ్చేనా లేని నీ వొంటి మీద కాణీ అంత మచ్చ నా గురించి కాదే — నేనుత్త మొదనష్ట పోణ్ణి'—చుక్క తనదై పోయినాక ఓరోజు చెంద్రయ్యంటే.

'వాదు మావా' పుట్టుమచ్చ లేని బొగ్గం తెచ్చిన మచ్చ—ముకం మీద మచ్చ అందం మావా—మణుసు మచ్చుండొద్దు గాని' అన్నది చుక్క.

అరమరక లేని మనస్సుతో చుక్క చెంద్రయ్యలో కలసిపోయింది ఎప్పుడెనా ఒక్కరోజేనా వాడు ముభవంగా ఉంటే చుక్క మనసు విలవిల్లాడేది. అన్నం తినేదికాదు. మళ్లీ వాడు చిరునవ్వు నవ్విందాకా వాడిన పూవులా ఉండేది.

'నువ్వట్టా యెడమొగంగా ఉంటే నా గుండెల్లో సొయ్యెగదోసినట్టుంటది మావా' భోరుమనేది చుక్క.

మనసు నిండా స్నేహం, ప్రేమా వెల్లువలై పోయేవి చెంద్రయ్యకి. పాదివి పట్టుకునీవాడు చుక్కని. తనివిదీరని ప్రేమ.

'సుక్కా — నాలోకి రాయే — యిడిగా నువ్వుంటె నేను లేనే సుక్కా'

'అదినిసాకాదు — నిసాలాటి మణుసూ కాదు. అదేటో మచ్చలేని మణుసు జోరం—తపన—చుక్కలేని నే నొంటోణ్నే. చుక్క గుండెలో తలెట్టుకు తొంగుంటే లెక్కేటి కట్టాలెన్నేనా!' అన్పించేది చెంద్రయ్యకి.

బ్రతుకు వెతుక్కుంటూ వొచ్చిన చెంద్రయ్యకి తన బ్రతుకర్ధమూ పరమార్ధమూ చుక్కలో కన్పించినయ్. తల్లి దండ్రుల ప్రేమకి నోచుకోని చెంద్రయ్యకి అన్నీ చుక్కే అయింది.

* * *

దుర్గయ్య మావ యిచ్చిన నాలుగెక రాల కొండ్రా, రెండు నిట్టాళ్ల యిల్లూ అన్నింటి కన్నా — తనకన్నా — మిన్నయిన చుక్కతో రోజులు జీవనదిలో మెత్తగా అలలై సాగిపోసాగినయి

చుక్క, కన్నెదనం మొగ్గ తొడిగింది.

18 క్లూలకు తెలుగు అనువాదం

1. మన ఋషులు మరియు జ్ఞానుల సిద్ధాంతం ప్రకారం సుందరత / వాస్తవత అనుసరణం శ్రేయోసిద్ధికి మార్గదర్శకం.

2. ధార్మిక అనుశాసన వల్ల మానవుడు వాస్తవంగాను శాశ్వతంగాను ఇప్పుడున్న స్థితిని పొందవలెను / వీక్షించవలెను.

3 మానవ జన్మ/శ్రద్ధ నిజంగా అపురూప కానుక.

4. మానవునికి తన అత్యధిక సాధ్యతా శక్తిని అనుభవనీయ మొనరింప సహకరించేది సభ్యత / శిక్ష యొక్క తుది చర్యయే.

5 సాంస్కృతిక / భావ కల్పిత విభిన్నతలు సహింపబడుటయే గాక మన పూర్వక నమ్రతతో అంగీకరించబడవలెను. మరియు ప్రోత్సహింపబడవలెను.

6 ఆర్థిక / వైజ్ఞానిక అనుసరణ మానవ శక్తులను మూలాధారములను వ్యర్థపరచేయడం పరిజ్ఞానంగాని శ్రేయోవృద్ధి గాని వర్ధిల్ల నేరదు.

7 లోకమును మిధ్య / నీరస పరచుట ఈశ్వర యోజన కాదు.

8. రాష్ట్రం యొక్క కళ దాని ఇతిహాసానికి / ఐశ్వర్య సమృద్ధికి ప్రత్యక్ష అనురూపం.

9 నైతిక భావం మరియు ఆదర్శవాదం మానవతకు / నైతికతకు బద్ధ విరుద్ధం

10. ధనికుడు మరియు శక్తిశాలి వినమ్రుడు / బాధ్యుడు అయివుండవలెను.

11. ఆనందదాయక / ఉద్దేశ్యపూర్ణ చర్యలేని ఆనందం మనకు అనాలోచనీయం

12. మన వ్యవహారంలో ఉదాసీనతా, శిష్టతా సెంపు మర్యాద మరియు న్యాయ / సేవ భావనకు భయానకలోపం గలవు.

13. చాలా ఎక్కువగా భౌతిక / సామాజిక సంపర్కం వల్ల మానవులు తమ అత్యుచ్చ వ్యక్తిత్వమును కోల్పోవుదురు.

14. నైతిక / వివేక జీవి ముఖ్యంగా శ్రేయః ప్రియుడై యుండును.

15. ఆత్మసంయం పట్ల అశ్రద్ధ వహించేయుడల రాష్ట్ర / ధర్మ జీవితం వర్ధిల్ల నేరదు.

16. వ్యక్తిగత / సామాజిక భావన, నేను మరియు నీవు అనే బేదం ఉన్నంతవరకు నిలిచియుండును.

17. త్యాగం / ఇంగితజ్ఞానం లేనిదే మానవ జాతి జీవించి వర్ధిల్ల నేరదు.

18. భారతీయులు కష్టించి శ్రమ పడగలరు కాని వారికి సంకల్పం / ఉత్సాహం లోపించి యున్నవి.

18 CLUES

1. The pursuit of **Beauty / Reality**, according to our sages and men of enlightment, leads to **Goodness.**
2. By means of religious discipline a man has to **Become / Behold** what he really and eternally is.
3. Human **Birth / Faith** is a rare gift indeed.
4. It is the ultimate role of **Civilization / Education** to aid man to realize his highest potentialities.
5. **The Cultural / Ideological** difference have not only to be tolerated but accepted in humility of spirit and fostered
6. If the **Economic Scientific** pursuit drains most of human energies and resources, neither knowledge nor goodness can thrive
7. It is perhaps not in God's plan to make the world **Fallacious / Monotonuous.**
8. A nation's art is a visible representation of its **History / Prosperity.**
9. Moral ease and corrosion of idealism are the deadly enemies of **Humanity / Morality.**
10. The rich and the powerful should be **Humble / Responsible.**
11. Joy without **Joyful / Purposeful** activity is unthinkable to us.
12. In our behaviour, there is an increased insensibility and a frightening decrease of civility, decency and sense of **Justice / Service**
13. With too much of **Material / Social** contact men lose their higher self.
14. Man as a **Moral Rational** being is essentially a votary of Good.
15. No **Nation / Religion** can survive if it neglects the discipline of the spirit.
16. **Personal / Social** consciousness remains so long as the I and the Thou last
17. Humanity cannot survive without **Sacrifice / Sanity.**
18. Indians c n work hard but they often lack the **Will / Zeal**

గమనిక : పై క్లూలు భారతీయ గ్రంథకర్తల, పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తివాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంధకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిటర్కీజ్ సీక్లీలో ప్రచురించబడును. రు. 5,46,000 లకు పైగా పంచి పెట్టబడినది.

పైరుగాలి

పువ్వు బూసింది. పిందెవేసింది.

ఆరోనెలకి చుక్క తల్లిగారింటికి పోయింది.

పొద్దూ మాపూ తనే వంట వండుకునేవాడు చెంద్రయ్య. పనిరోజులు సాయంకాలం ఉడుకునీళ్లు పోసుకుని అన్నం తినగానే నిద్రముంచుకు వచ్చేది.

అప్పుడప్పుడు పక్కింటి రంగమ్మ కూర తెచ్చిపెడుతూండేది కోడిని కోసిన రోజు నరేసరి. పకోడీలు తెచ్చేది

బండమీదుగా పరిగెత్తి సెలయేరు మైదానంలోకి వొచ్చినట్లు కొంత నెమ్మది. బ్రతుకులో 'యేటో' తెలువని నిదానం తోచింది చెంద్రయ్యకి. అన్నంతిని, బైట మంచం వేసుకుని వెల్లకింతలా పడుకుని ఆకాశంలోకి చూస్తూండిపోయేవాడు నిద్ర పట్టనిరోజున.

వాడికి తన బ్రతుకే చిత్రమన్పించేది. ఎక్కడ పుట్టేడు—ఎవరు తాను?

'మా అయ్యా — అమ్మల మవకారం యెరగనుగదా! ఇక్కడకొచ్చి నిలబడిపోయినాను. బతుకే ఓటి సేయిస్తాది—యేటేటి నేర్పుతాది!' అనుకునేవాడు.

చుక్కతో తన పరిచయం గుర్తు చేసుకుంటే చెంద్రయ్య అనుకుంటాడు. 'ఏటో—యిచ్చింతరం—కొమ్మమీది రాసిలక చెయ్యిగానే దొరికిపొయినాది. పెంచకుండానే మచ్చికైనాది. గూడులేనివాణ్ణి—వాగూడ వొదిలి పోదే'

వాడికాశ్చర్యం అన్పించేది. సంతలో కొనుక్కున్న అద్దం తీసుకుని కిటికీడగ్గర నించుని మీసాలు మెలేస్తూ చూసుకునేవాడు. నవ్వి తనబొమ్మ చూసుకునేవాడు, తన మగసిరి వలచివచ్చింది చుక్క అన్పించేది వాడికి. సంతోషం గర్వం కలిగేది.

సందున నీళ్లు బోసుకుంటూంటే రంగమ్మ చాటుగా చూస్తున్నట్లు అనుమానం వేసేది వాడికి. చెంద్రయ్య మరీ గర్వంగా చేతులు మెలిదిప్పుతో కండలు కనబరుస్తూ విసావిసా రుద్దుకునేవాడు.

రైలుస్టేషనుకి షావుకారుకి పెసలబాడుగబండి కట్టినరోజు. చలువచేసిన

శ్రీ ఓ. వి. ఆర్, మీనన్, ఓడక్ హౌస్, తిరువాంబాడి, తిరుచూరు-1 (కేరళ) లిట్‌క్విజ్ నెం. 26 లో రు. 15000 గెలుపొందెను

Litquiz No 28 Rs. 32,500

First Prize	RUNNERS-UP (UPTO 4 ERRORS)	MINIQUIZ (UPTO 2 ERRORS)	PRIZES IN BOOKS (A.C +1 ERROR, + MINIQUIZ A C)
Rs. 16,000	Rs 10,000	Rs 5,000	Rs 500
	RELIEF FUND Rs 1,000		

ఆఖరు ముగింపు తేది: 8—2—68.
సొల్యూషన్ భారత్ జ్యోతిలో. 11-2 68
సొల్యూషన్ ఆంధ్రపత్రిక: 13 2 68.
ఫలితాలు భారత్ జ్యోతిలో 25-2-68.

సొల్యూషన్ వెంటనే పొందుటకు 6 పైసల స్టాంపు, స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను. * లిట్‌క్విజ్ వీక్లీ 10 సం. కలకు రు 2/- పంపవలెను * వీ ఎంట్రీలను ది 7-2-68 బుధవారమునాడు కూడా పంపవచ్చును కాని వాటిని ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పంపవలెను.

లిట్ క్విజ్ నెం. 28 అధికార ఎంట్రీ ఫారము

ADDRESS: LITQUIZ No 28 ALANKAR, BALARAM STREET, BOMBAY-7 (W B)

గమనిక: (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి (3) ఎంట్రీరుసుము M O. ద్వారా పంపినచో, పోస్టాఫీసున పొందిన M O రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M O రసీద లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 28, బొంబాయి-7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	Re 1	1		Re 1	2		Re 1	3		Re. 1	4
1	BEAUTY	REALITY	1	BEAUTY	REALITY	1	BEAUTY	REALITY	1	BEAUTY	REALITY
2	BECOME	BEHOLD	2	BECOME	BEHOLD	2	BECOME	BEHOLD	2	BECOME	BEHOLD
3	BIRTH	FAITH	3	BIRTH	FAITH	3	BIRTH	FAITH	3	BIRTH	FAITH
4	CIVILIZATION	EDUCATION	4	CIVILIZATION	EDUCATION	4	CIVILIZATION	EDUCATION	4	CIVILIZATION	EDUCATION
5	CULTURAL	IDEOLOGICAL	5	CULTURAL	IDEOLOGICAL	5	CULTURAL	IDEOLOGICAL	5	CULTURAL	IDEOLOGICAL
6	ECONOMIC	SCIENTIFIC	6	ECONOMIC	SCIENTIFIC	6	ECONOMIC	SCIENTIFIC	6	ECONOMIC	SCIENTIFIC
7	FALLACIOUS	MONOTONOUS	7	FALLACIOUS	MONOTONOUS	7	FALLACIOUS	MONOTONOUS	7	FALLACIOUS	MONOTONOUS
8	HISTORY	PROSPERITY	8	HISTORY	PROSPERITY	8	HISTORY	PROSPERITY	8	HISTORY	PROSPERITY
9	HUMANITY	MORALITY	9	HUMANITY	MORALITY	9	HUMANITY	MORALITY	9	HUMANITY	MORALITY
10	HUMBLE	RESPONSIBLE	10	HUMBLE	RESPONSIBLE	10	HUMBLE	RESPONSIBLE	10	HUMBLE	RESPONSIBLE
11	JOYFUL	PURPOSEFUL	11	JOYFUL	PURPOSEFUL	11	JOYFUL	PURPOSEFUL	11	JOYFUL	PURPOSEFUL
12	JUSTICE	SERVICE	12	JUSTICE	SERVICE	12	JUSTICE	SERVICE	12	JUSTICE	SERVICE
13	MATERIAL	SOCIAL	13	MATERIAL	SOCIAL	13	MATERIAL	SOCIAL	13	MATERIAL	SOCIAL
14	MORAL	RATIONAL	14	MORAL	RATIONAL	14	MORAL	RATIONAL	14	MORAL	RATIONAL
15	NATION	RELIGION	15	NATION	RELIGION	15	NATION	RELIGION	15	NATION	RELIGION
16	PERSONAL	SOCIAL	16	PERSONAL	SOCIAL	16	PERSONAL	SOCIAL	16	PERSONAL	SOCIAL
17	SACRIFICE	SANITY	17	SACRIFICE	SANITY	17	SACRIFICE	SANITY	17	SACRIFICE	SANITY
18	WILL	ZEAL	18	WILL	ZEAL	18	WILL	ZEAL	18	WILL	ZEAL

SEND THESE 2 COUPONS & ENTER MINIQUIZ FREE | 28 | SEND THESE 2 COUPONS & ENTER MINIQUIZ FREE

12 CLUES COUPON FREE — A

BEAUTY	REALITY	JUSTICE	SERVICE
BECOME	BEHOLD	MATERIAL	SOCIAL
BIRTH	FAITH	MORAL	RATIONAL
CIVILIZATION	EDUCATION	NATION	RELIGION
CULTURAL	IDEOLOGICAL	PERSONAL	SOCIAL
ECONOMIC	SCIENTIFIC	SACRIFICE	SANITY

12 CLUES COUPON FREE — B

BEAUTY	REALITY	JUSTICE	SERVICE
BECOME	BEHOLD	MATERIAL	SOCIAL
BIRTH	FAITH	MORAL	RATIONAL
CIVILIZATION	EDUCATION	NATION	RELIGION
CULTURAL	IDEOLOGICAL	PERSONAL	SOCIAL
ECONOMIC	SCIENTIFIC	SACRIFICE	SANITY

28 (ASVP)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపను) ఫీజు రు. 4/- M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం............

CAPITAL LETTERS

NAME ....

ADDRESS ....

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

ముఖ్య అంశము · లిట్‌క్విజ్ పోటీలు నిస్సందేహముగా వేర్పును, సంస్కృతిని పరీక్షించే పోటీలు లిట్‌క్విజ్ జవాబులు నికరమైనవి. మా కంపైలర్ వానిని నిర్ణయించును. అతను వానిని మార్చలేరు. అడ్జుడికేషన్ కమిటీలేదు. ప్రతిక్లూకు రచయితలవాసిన పదమే సరియైన జవాబుకాబట్టి లిట్‌క్విజ్‌లో గెలుపు అదృష్టం ఆవకాశంపై లేదు. మీ నేర్పు వివేకము, అనుభవం, సమయస్ఫూర్తి, ఉపయోగించిన గెలువగలరు.

పైరుగాలి

చొక్కా — తొడిగి, కొబ్బరినూనె రాసి ఉంగరాలజుట్టు దువ్వి, మీసాలకి వల్చగా రాసి చంద్రకోల చేతబట్టుకుని బైటకి రాగానే కన్పించి,

రంగమ్మనవ్వుతూ అన్నది 'చెంద్రయ్య బావో—తోటరావుడికి మళ్లీ ఉన్నావు. బస్తీలో దిష్టి తగులుతేకట్టం. అగరు బొట్టెట్టుకో'

'పోవే పోకిరిదానా' పెనగాడి దగ్గర తోసి పోతూ అన్నాడు చెంద్రయ్య 'మా కొంప కాత్త కనిపెట్టుండవే'

'ఏటికాత్తావు బాబూ — నిగా సూసి నందుకు—ఎట్టేపనిగా నిగా యెవురు సూత్తారు'

'రంగమ్మకిడొచ్చింది మాటలు కొంటె గాడైన పడ్డాయి' అనుకున్నాడు చెంద్రయ్య, 'వత్తన్నా' అని మారుకేక వేస్తూ బజార్నపడుతూ.

'నిజంగావే దిష్టి తగిలిందేటి కొంప దీసి!' అనుకున్నాడు మర్నాడు పొద్దు పొద్దున నెపులికివస్తూ చెంద్రయ్య.

ఒళ్లంతా నొప్పులు నొప్పులుగా అన్పించింది చెంద్రయ్యకి. ఎడ్డకి కుడితిపెట్టి మంచంలో ఒరిగేడు. అంతే

కళ్లు తెరిచేసరికి వొళ్లంతా నొప్పులు.

మంచందగ్గర యేదో మాట్లాడుతూ రంగమ్మ.

దిష్టితీస్తూ సీతమ్మ—రంగమ్మ తల్లి.

విస్తుబోయి లేచి కూర్చున్నాడు చెంద్రయ్య 'ఏటత్తా! యేటి సంగతి?' అంటూ.

'ఏమెటి పొద్దున్నుంచి మదియాన్నం దాక అట్టాపడుకునే ఉండి పోయినావు. మాపుడు తగిలిందో యేటో'

'మాపుల్లేదు—యేవీలేదు. రేయంత నిదర్లేదు. సిణేవాకిపోయినా — ఆసొక్కే'

'బొమ్మేనా బెట్టుకోకుండా బోయి వాడు. సుక్కక్క ఉంటే అట్టాబోనిచ్చే దేనా!' రంగమ్మ అన్నది.

సాయంత్రం చెలవయ్యొచ్చి తమ యింటికి తీసుకు పోయినాడు.

రెండ్రోజులక్కడే ఉన్నాడు చెంద్రయ్య.

ఆన్నందిన్నాక చుక్కవచ్చి కాసేపు మాట్లాడింది.

అక్కణ్ణించి యింటికి వొచ్చేటప్పుడన్పించింది చెంద్రయ్యకి. చుక్క యెంత మారిపోయింది. ఒళ్లంతా నూనెగా — ఓచాయ తగ్గినట్టుంది కూడా.'

చెంద్రయ్య కేదో తెలిని కష్టంవేసింది మనస్సులో.

మళ్లీ పొలంపనుల్లోపడ్డాడు. పగలల్లా కష్టపడి పనిచేసేవాడు. రాత్రి అన్నం సరిగా తినబుద్ధయేదికాదు. కంచం గెలికి ఆకాశంలోకి చూస్తూ పడుకునేవాడు.

రంగమ్మ పాటలు వినబడుతాండేవి.

సీతమ్మ అప్పుడప్పుడు పలుకరించేది.

అట్లా రోజులుగడచి పోతూంటే ఒక పగలు.

ఇంటిదగ్గిర్నే ఉన్నాడు వాడు.

గదిలో పాలదుత్తలో తోడేస్తుంటే తోసుకుని జల్లు కొట్టినట్లు లోనికి వచ్చి పడ్డది రంగమ్మ.

'చెంద్రయ్యబావా—ఓ బావా'

ఉలికిపడ్డాడు చెంద్రయ్య

రంగమ్మ

చూస్తుండి పోయినాడలాగే ఎంత మారిపోయింది చింపితల రంగమ్మ,

'ఏటలా సూత్తావయ్యా — మగపిల్లోడుట్టేడు.'

'నిజవేనా — రంగమ్మా — వొట్టు — వొట్టు?' చేయిజాపి అన్న చెంద్రయ్య చేతిలో చేయివేసి.

'నిజం వొట్టు—' అన్నది రంగమ్మ.

'నిజం. రంగమ్మా'—చేయి వొదల్లేదు చెంద్రయ్య.

'అబ్బ — నిజవే — యేటిది చెంద్రం బావా — యిడుయిడు' చెంగున గడప దాటింది రంగమ్మ.

వొణుకుతూనే కండువా వేసుకుని గొళ్లెం తగిలించి గోళ్లు కొరుక్కుంటూ మామ యింటివేపు నడిచేడు చెంద్రయ్య.

* * *

గుమ్మడిపండు లాగున్నాడు కొడుకు.

వినోదాలు వేడుకలు జరిగినయ్.

'ఎలాగున్నాడు మావా?' నవ్వుతూ అడిగింది చుక్క. ఆ నవ్వులో యేదో తృప్తి, అలసటా గోచరించినయి చెంద్రయ్యకి.

సన్నగా నవ్వేడు చెంద్రయ్య.

'అంతా—అచ్చు నీ పోలికే నంటన్నారు'

రోజూ పలచబారిన చుక్క నవ్వూ — పండులాంటి పిల్లాణ్ని చూసి వొచ్చేవాడు.

'ఏం బావో. పిల్లాణ్నెప్పుడు తీసుకొత్తావింటికి'—రంగమ్మ.

'నువ్వు కాపరానికెళ్లేలోపున తీసుకు వత్తారే'

'ఓలబ్బో— నేనే సూళ్లేదనుకుంటివా యేటి' నవ్వుతూ రంగమ్మ అంటే

కళ్లల్లో సూటిగా చూసేడు చెంద్రయ్య.

* * *

మూడునెలలు గడచి పోయినయి.

జొన్నచేలు ఊచ బియ్యం పట్టేనయి. మంచె మీద కూనుంటే చెంద్రయ్యకి పాతపాత జ్ఞాపకాలు వచ్చేవి.

చుక్కని తీసుకుపొమ్మని దుర్గాలు కుడింకా కబురు చెయ్యలేదు. తీసుకు పోలానని అల్లుడింకా అనలేదు.

జొన్నచేలో మంచె మీద కూచునే వాడు చెంద్రయ్య. ప్రక్కన చేలో మంచె పైన రంగమ్మ— పాటలు పాడుతూ వొడిసెల విసురుతూ—అట్టే చూస్తూ కూర్చునే వాడు చెంద్రయ్య, జొన్న కంకులపడి విసుగుపుట్టేదాంటే.

వాలిక కొట్టుకు పోయిందాక పచ్చి దోసకాయలు తినేవాడు. వాటిధ్యాసే పోయింది.

'ఏటి చెంద్రయ్య బావా యిలా వచ్చి నావు?' తమ చేలోకివచ్చిన చెంద్రయ్యను చూసి మంచె దిగింది రంగమ్మ.

'ఏటో—యినుగా ఉన్నాది.' మంచె కింద కూచున్నాడు చెంద్రయ్య.

'కూకో—దోసపళ్లు తెత్తా'

'ఇద్దే—రంగమ్మ'

ఆ పిల్ల విన్పించుకోలేదు.

రెండేళ్లక్రితం నల్లగా చింతపండులా ఉండేది రంగమ్మ. ఎంతమారింది !

దోసముక్క నవులుత్తా నవ్వుతూ 'కాపరాని కెప్పుడెళ్తన్నా' అన్నాడు చెంద్రయ్య.

'ఏటయ్యో!' చిరునవ్వుతో ఆశ్చర్యంగా చూసింది రంగమ్మ.

'నిజవే—ఎప్పుడూ?'

రంగమ్మ మాట్లాడ్లేదు. మెమ్మదిగా లేవబోతూంది.

'ఏటి చెప్పవేటే — మందిన్తైతే యెక్క

సత్యం పడత' అంటూ జడబట్టుకుని లాగేడు చెంద్రయ్య వొళ్లోవొచ్చి పడ్డది.

నరాలనిండా వెత్తురు వెచ్చగా ప్రవహిస్తోంది. ప్రపంచంలో యెక్కడ - యెవరు యేధ్యాసా లేదు.

నవ్వుతూ తప్పించుకుని మంచెకిందికి రంగమ్మ. అపిల్లా వొణికిపోతోంది

'ఏటి-మంచెక్రింద యేటీ - దోసపండు కోసేనా?' దగ్గరువోయిన గొంతు.

మంచెమీద పాటలు పెద్దగా పాడుతోంది రంగమ్మ.

'ఏహె-దిగు మంచె-ఇదిగో'

*   *   *

సాయంత్రం భయపడుతూ యింటికి పోయినాడు చెంద్రయ్య. కానీ యేవీ వాడా వుడే జరగలేదు. రోజు గడచింది.

సహా రోజువారీ- ఆకలివెయ్యడం లేదు. ఏవేవో ఆలోచనలు. నిద్రలేదు. మళ్లీ 'జొరం' 'మణుసు జొరం'-ఆకుపచ్చచీర ఎర్రనిరైక-రంగమ్మ-దాని చిరునవ్వులు.

'ఇదీ మణుసు జొరవే — మచ్చలేని మణుసు జొలవేనా? సుక్క గుండెల్లో దాక్కున్నప్పటి జొలవేనా-ప్చ్ — ఇదే సో మాయిదారి మణుసు జొరం. పేణం తియ్యని, బతకనియ్యని మాయదారి జొరం' తనలో తానే తర్కించుకుంటుంటే అన్పించింది చెంద్రయ్యకి.

తరువాత రెండ్రోజులు రంగమ్మ పొలానికి రాలేదు. కట్టుదడి మీదుగా కన్పించినా కళ్ళు వాల్చుకు నవుతూన్నట్లు కన్పించేది వాడికి.

అన్నం అంటే విసుగేస్తోంది. పక్కంటే భయివేస్తోంది.

'అంత మిడిసిపడి కావిలించుకునే నిద్దరేటయి పోయినాడో!'

రెండ్రోజుల్లో రంగమ్మ కాపరానికి పోతుంది — క్రొత్త కాపురానికి. గోళ్ళు కొరుక్కుంటాడు చెంద్రయ్య.

మధ్యాహ్నం యింట్లో పడుకున్నాడు.

'పొలం యెల్తున్నానమ్మోయ్ —రంగమ్మ గొంతు.

'దోసకాయలూ, పచ్చిమిరపకాయలూ యెత్తుకరాయే'— సీతమ్మ అంటూన్నది.

మంచంలో చెంద్రయ్య వెర్రిచూపు పడ్డది. వాడి ఆలోచనల్లో గతం స్మరణ లేదు. భవిష్యదూహలేదు. ఒకటే ఒక్క నరాల్లో జొరం! కొత్తనీటి దాహం.

పంటి కింద చిటికెన వ్రేలి గోరు చిగురు తెగింది నిట్టూర్చి లేచేడు. రెండు సార్లు తలుపు గొళ్ళెం తగిలించి తీసి మళ్లీ తగిలించేడు. పొలం వైపు సాగేడు జొరంతో.

తలలు ముదిరిన కారు జొన్నచేల మధ్య సన్నని కాలిబాటలో—కన్పిస్తూ — సగం దాగుతూ, వడిసెలరాయి దూరంలో వయస్సు నడుస్తూంది. వెనుక వేగం తగ్గుతూ హెచ్చుతూ తడబడుతూ 'జొరం' వెంబడిస్తోంది.

కాలం సాగుతోంది. గాలి వీస్తోంది.

పొలంలోకి—కర్రల్ని తప్పదీసుకుంటూ మంచె క్రిందికి — నిలువెత్తు కారుజొన్న చేల మధ్య నీడలో కూర్చున్నది వయస్సు. మధ్య మధ్య నున్న లేతకర్రల సుంకూ రంగూ ముఖాన్నుంచి దులుపుకుంటూ వస్తూన్నది 'జొరం.'

జొన్నకర్రలు బిర్ర బిగుసుకున్నయి. గాలి ఆగింది.

'రంగమ్మా—' జొరంగొంతు.

ఇటు తిరగని ఆకుపచ్చని చీర, యెర్రటి—

'రంగమ్మా—రంగీ—ర్—ర్—రంగీ'

సొదివి పట్టుకున్న జొరాన్ని విడిలించని వయసు—కాదు—మనసు.

మచ్చలేని మనసు.

'రంగి' ఇటు తిప్పుకున్నాడు చెంద్రయ్య.

'మావా!'

నిర్ఘాంతపోయినాడు వాడు. దిగాలు పోయినాడు. బిక్కపోయినాడు.

'మా—వా' — భోరుమన్నది చుక్క. కళ్లకి కాటుక, తల్లో పైడితంగేడు పూలు, పలుచ యెర్రదనం పెదాలు—నిండుపెన్నెల ముఖం, స్వచ్ఛమైన కన్నీరు! 'మావా! నేనేట్టి పాపం జేసినాను?—నన్ను సంపెయ్ మావా—సంపెయ్ ఇంక బతకలేను మావా — ముల్లుగర్ర దీసుకో — ఒక్క ఓదెబ్బ. సిదారి కడ్డం తీసేసుకో మావా'

'ఏటి — నేను యింకా సచ్చిపోలేదా— బతికున్నావా'—చెంద్రయ్య.


గంగమ్మ ధారలా చుక్క కన్నీళ్లు.

'సుక్కా' చల్లగాలి తగిలి కొండంత మేఘం కురిసింది. 'నేను బతికినానే— యాడవమాక — నేను మల్లా బతికినానే సుక్కా'

'నాను తెల్లారగట్టల్లి పోతన్నాను సుక్కమ్మకో'

కౌగిలి వొదలని చుక్క, జొరం విడుస్తూన్న చెంద్రయ్యా అటు తిరిగేరు. గుండెలకిసొదివి చుక్కని పట్టుకుని బరువుగా శ్వాస విడిచేడు చెంద్రయ్య.

దాటి వెడుతూ వెడుతూన్నది రంగమ్మ— కాదు—వయసు. ●



ఈవారం విపరీతం

గుటకాయస్వాహా!

ఉత్తర గ్రీసులో సలోనికా అనేచోట ఒక ఆసుపత్రిలో వున్న ఓ ముసలి రోగి నోట్లో థర్మామీటరు పెట్టేసరికావిడ ఆ థర్మామీటర్ని గుటుక్కుని మింగేసిందట. అదేమంటే "మందనుకున్నాను"



అందట. మూడంగుళాల యీ థర్మామీటరును తీయడానికి ఆపరేషన్ చేయవలసి వచ్చిందట. జనవరి 10న జరిగిందీ విడ్డూరం.

వెల్లుల్లి మేలు

ఫ్రాన్స్‌లో మదాంమారీ ఫ్లోరా అనే ఆవిడ తన నూరవ జన్మదినోత్సవం జరుపుకున్నాక, 'నేను నిత్యం వుదయం వెల్లుల్లిపాయలో ఓపాయని తింటాను. నా ఆరోగ్యం బ్రహ్మాండం. ఎన్నడూ డాక్టర్ని ఎరుగను' అందట. భళి మనమూ యీ వ్రతం పడితే!

తల, గుండె

అలనాడు శివుడు కోపంతో ఓ కుర్రాడి తల నరికి, ఆనక ఓ ఏనుగు తలను ఆ కుర్రాడి శరీరానికి అతికాడట. ఈనాడు 'ఇల' జనవరి 11వ తేదీన సోవియట్ వైద్యశాస్త్ర నిపుణులు రెండునెలల కుక్కపిల్ల తలను, ముందు కాలి మడమను నాలుగు సంవత్సరాల కుక్కకు అమర్చారట. ఇతర కణాలతో సంబంధంలేని శిరస్సు జీవంతో వుంటే, అది వదులుకున్న శరీర భాగాలలో కొత్తవాటిని అమర్చవచ్చుని డాక్టర్ డిమెఖోవ్ వుద్ఘాటించారట.

ఢాం!


యునైటెడ్‌స్టేట్స్ నుంచి యీనెల 9న హవానాకి చేరిన పార్సెలొకటి క్యూబా సమాచార శాఖలో ధామ్మని ప్రేలిందట దానివల్ల ఓ అయిదుగురు గాయపడ్డారట. ఈ పార్సెల్‌లో వున్నది టైమ్‌బాంబట. ఏ కర్తవ్యం తెలపడానికొచ్చిందో అది అక్కడకు.


ఆహుతి

తిరువేంద్రంలో శబరిమలై (కొండ) అయ్యప్పన్ వుత్సవాల సందర్భంలో శాస్తగుడి వద్ద జరుగుతున్న హోమంలో పడి ఓ 35 ఏళ్ళ వ్యక్తి ఆత్మత్యాగం చేసుకున్నాడు. రెప్పపాటులో జరిగిన యీ సంఘటన అక్కడ చేరిన 5 లక్షల మంది జనాన్ని గగ్గోలు పరిచిందట బయటకి తీసిన అతని దేహం గుర్తుపట్టడానికి వీల్లేని స్థితిలో వుందట అసలతనెవరో, ఎందుకలా గుండంలో దూకాడో తెలియలేదు.

డ్రయివర్ల మాటేమిటి?

మాస్కోలో—మాస్కో మోటార్ అండ్ హైవేస్ ఇన్‌స్టిట్యూట్ వారు డ్రయివరు లేకుండా నడిచే కారును కనిపెట్టారు. ఎలక్ట్రానిక్ పరికరాలు అమర్చిన యీకారు డ్రయివరు లేకుంటేనే, రోడ్డు మీద వెళ్ళిపోగలదట. ఇది వ్యాపార నిమిత్తం వుత్పత్తి చేయాలని వారు సంకల్పించారట. మరి డ్రయివర్లేమవుతారు? ఏమో?





కూలినగోడ...

వంట వండుకుంటున్న 18 ఏళ్ళ రాజంబాళ్ అనే అమ్మాయి మీద గోడ కూలిపడి, ఆమె చనిపోయిందట. కాట్టుమన్నార్‌కోవెల్ అనేచోట. ఆమెకు వివాహమయి ఆరు నెలలే అయ్యిందట పాపం. గోడ పడుతుండడం చూసి, లేచి పారిపోతుండగా విరిగి మీద పడిందట ఆర్తనాదం విని వచ్చినవారు ఏమీ చెయ్యలేకపోయారు.

ఓసూరి తాలూకా ఎడప్పళ్ళి అనేచోట గడ్డి తగాదాల్లో, "మా చేలో గడ్డి మువ్వేలా కోస్తావ్" అనే వాక్యంతో ప్రారంభమయ్యి, కోపం పెచ్చి, కింపయ్య అనే అతన్ని నారాయణన్, లక్ష్మణన్ అనే అన్నదమ్ములు కర్రలతో కొట్టిపారిపోయారట కింపయ్య ఆసుపత్రికి తీసుకువెళ్ళాక చనిపోయాడు.

పాతహాబీ

పూనాలో బి యస్సీ చదివిన ముప్పయ్యేళ్ళ కుర్రాడొకడు అక్కడా, అక్కడా దొంగతనాలు చేస్తూ 67 జూన్‌లో మద్రాసులో కూడా కొన్ని దొంగతనాలు చేశాడట. అయితే అతని ఆచూకీ కనిపెట్ట మద్రాసులో అతన్ని మొన్న 12వ తేదీన తిరువళ్ళూరులో పట్టుకుని, చితకతన్ని, కాళ్ళూ చేతులూ కట్టి గడ్డివాము మీదపడేసి, వాముకు నిప్పెట్టారట చావుబ్రతుకుల మధ్య ఆసుపత్రికి చేరిస్తే అక్కడ చనిపోయాడట. అతని వద్ద దొరికిన ఖరీదైన బట్టలు, నగానట్రా కలిపి ముప్పయి వేల కిమ్మత్తట. దొంగతనం హాబీగా కొందరు చేస్తున్నారనీ, పార్ట్ టైముగా కొందరు చేస్తే, ఏం చెయ్యాలో తెలీని వాళ్ళు కొందరీ పని చేస్తున్నారనీ అంటున్నారు.

* * *

మద్రాసు ప్రభుత్వం కొత్త పంథాలో ప్రపంచ తమిళమహాసభలు జరుపుతోంది నేలయీనినట్టు మద్రాసంతా జనమే. నిద్రపోతున్న "తమిళం" మేల్కొందా అన్నట్టుంది సంరంభం అయ్యా! అదీ కథ

• • •

ఈ భాషా సమస్య—పరిస్థితుల స్థితిగతులు తనకిష్టం లేదని దక్షిణ భారత హిందీ ప్రచారసభ చైర్మన్ అమీరుద్దీన్ అహ్మద్ తన పదవికి రాజీనామా చేశారట.

అవీ-ఇవీ


నెఫ్కా నాటక పరిషత్తులో శ్రీ నాగేశ్వరరావు సూచన!

సమస్య!

ట్యూటికోరిన్ ఎక్స్‌ప్రెస్ విల్లుపురం చేరేలోగా పేలిపోతుందని, ఆ రైలులో టైమ్‌బాంబు ఎవరో పెట్టారని ఓ అగంతకుడు ఎగ్మూరు అసిస్టెంట్ స్టేషన్‌మాస్టరుకు (జనవరి 14న) ఫోనుచేసి చెప్పాడు. తత్ఫలితంగా ఆ బండిని తాంబరం స్టేషన్‌లో ఆపి శల్య పరీక్ష చేశారట. కానీ ఏమీ దొరకలేదట. ఫోనుచేసిన అగంతుకుడు శ్రేయోభిలాషి లేక హాస్యాభిలాషి!!

దిగంబరాగ్రహం

పాలస్తీనా (బ్రెజిల్)లో 50 ఏళ్ళ మునిసిపల్ కౌన్సిలర్ ఒకాయన ఇన్‌కమ్‌టాక్స్ (ఆదాయపు పన్ను) ఆఫీసుకు వెళ్ళి, అధికంగా పన్నులు వసూలు చేస్తున్న



ఆ టాక్స్‌కు నిరసనగా తన బట్టలు విప్పి యిచ్చి దిగంబరుడై నిలబడ్డాడట. తన స్థితిలో తను చూడనికో ఫోటోగ్రాఫర్ని కూడా పట్టుకెళ్ళాడటాయన. ప్రభుత్వాన్ని అవమానించిన నేరానికి ఆయన్ని అరెస్టు చేశారట — జనవరి 14న.

* * *

ఇండొనేషియాలోని దక్షిణసుమత్రా ప్రాంతంలో ఆకలికి మాలమలమాడి జనం రోడ్ల మీద చనిపోతున్నారట. ఆ ప్రాంతంలో బియ్యం అసలు దొరకటం లేదనీ, దాని ఫలితమే యీ దారుణమైన చావులనీ అన్నారు.

—ఫాలాక్షుడు

మద్రాసు శ్రీ క్రిష్ణ గానసభలో నెల్లూరు ఫిలిం క్రిటిక్స్ అకాడెమీ నిర్వహించిన నాటక కళాపరిషత్తును శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

అసభ్యకరంగా పచ్చిశృంగారం పోలిక పోస్తూ విడుదలవుతున్న చిత్రాలు ప్రజలలో అలజడి రేపుతున్నాయని ఆయన సూచించారు.

'ఇప్పుడిప్పుడు వస్తున్న సినిమాలు చాలా అసభ్యకరంగా వుంటున్నాయి మా అమ్మాయిల్ని బట్టలు విప్పుకు తిరగమని సినిమాలద్వారా ప్రబోధిస్తున్నారా? మన దేశం భవిష్యత్తును ఆలోచిస్తున్నారా?' అని రాయలసీమ పర్యటిస్తున్నప్పుడు ఒక లేడీ ప్రిన్సిపాల్ వేసిన ప్రశ్నకి శ్రీ నాగేశ్వరరావు సిగ్గుపడ్డట్టు తెలియపరిచారు

'మరి అసభ్యకరమైన చిత్రాల గురించి అందరూ ఏకీభవించి ఒక అంగీకారానికి వచ్చి 'పికెటింగ్' చెయ్యండి. దేశంలో అనేకమైన అనవసరాలకి సమ్మెలు జరుగుతున్నాయి. ఇందులో తప్పులేదు. అసభ్యకరమైన చిత్రాలు చూడము అని, విడుదల చేయవద్దని ముఖ్యమంత్రికి, సెన్సారు బోర్డు ఆఫీసరుకి అర్జీలు పంపండి' అంటూ తాము ఆ లేడీ ప్రిన్సిపాల్‌కి ఇచ్చిన సలహాని విశదీకరిస్తూ ఒక సరికొత్త ఉద్యమానికి శ్రీ నాగేశ్వరరావు నాందీ వాచకం పలికారు!

చిత్రపరిశ్రమని దిగజార్చ వలసిన అవసరం లేదు. అసభ్యంగా కాకుండా, మామూలుగా తీసినా ఆ చిత్రాలని ప్రజలు బాగానే ఆదరిస్తున్నారు. అంటూ—'రంగుల రాట్నం' 'లేతమనసులు', ఉమ్మడి కుటుంబం', 'పూలరంగడు' చిత్రాలని సాక్ష్యం చూపించారు.

నాటక కళాపరిషత్తుల ఆధారంగా చలన చిత్ర పరిశ్రమలో 'కొత్త మాణిక్యాలు' అడుగు పెట్టాలని ఆశీర్వదిస్తూ మద్రాసులో నాటక కళాపరిషత్తును ఏర్పరచిన 'నెఫ్కా' సంస్థని అభినందించారు.

సభకి అధ్యక్షత వహించిన శ్రీ యస్. వి. రంగరావు కూడా అసభ్యకరమైన చిత్రాల మీద తమ విచారాన్ని వెలిబుచ్చారు.

బహుమతుల వివరాలు :

'నెఫ్కా' నాటక పరిషత్తులో పాల్గొన్న నాటకాలన్నింటిలోకి ఉత్తమశ్రేణి ప్రదర్శన కళారాధన, హైదరాబాదువారి 'వలయం' ను ఉత్తమ ప్రదర్శనగా ఎన్నిక చేసిన న్యాయనిర్ణేతలు అభినందనీయులు 'వలయం' రచయిత శ్రీ ఆర్. వి. యస్. రామస్వామి ఉత్తమ నాటక రచయితగా ఎన్నికయ్యారు దీని దర్శకుడు శ్రీ బొల్లంపల్లి భాను ప్రకాశరావు ఉత్తమ దర్శకుడుగా రావడం, అందులో పాల్గొన్న శ్రీ కె. శ్రీనివాసమూర్తికి ఉత్తమ విలన్ బహుమతి రావడం నాటకానికి వన్నె తీసుకు వచ్చాయి. బళ్ళారి రాఘవ కళానిలయం చిలకలూరిపేట వారి 'శిక్షార్హులు' నాటకం ద్వితీయంగా వచ్చింది ఉత్తమ నటుడుగా 'విరజాజి'లో శ్రీ వై. రఘునాథరావు ఎన్నికయ్యారు. ద్వి నటుడు 'దైవశాసనం'లో శ్రీ రామప్రసాద్ ఉ. నటి 'నిర్మల'లో ఎ. అనూరాధ. ద్వి నటి 'దైవశాసనం'లో శ్రీమతి సీత లక్ష్మి. ఉ. హాస్యనటుడుగా 'మారని మనిషి'లో శ్రీ కె. శ్రీనివాసమూర్తి వచ్చారు.

'గెలిచి ఓడి' లో యస్. గోపాలకృష్ణ, కుమారి ఆదిలక్ష్మి, 'సప్తపది'లో ఎస్. బి. కామేశ్వరరావు, 'వలయం'లో కుమారి లక్ష్మీదేవి, 'శిక్షార్హులు'లో శ్రీమతి ఇందిరాచౌదరి కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారు.

పాటిబండ్లలో విడుదలైన, రాఘవ కళానిలయం వారి 'నాటవదహాఱ' ఉత్తమంగా వచ్చింది. హైదరాబాదు కళారాధన వారి 'ప్రతిధ్వనులు' ద్వితీయంగా ఎన్నికయింది ఉ నటుడు 'ప్రతిధ్వనులు'లో భానుప్రకాశరావు. ది నటుడు: 'లాకెట'లో బి. వి. సుబ్బరాజు ఉ.నటి: 'పుణ్యస్థలి'లో శ్రీమతి కె. యన్. వనజ ద్వి.నటి: 'పరాజిత'లో శ్రీమతి సీతాలత. ఉ హాస్యనటుడు: 'దేవాంగ పిల్లలు'లో వై. ఏకాంబరం. ఉ. విలన్: 'లోగుట్టు'లో జి. యస్. మూర్తి ఉ దర్శకుడు: 'నాటవదహాఱ' దర్శకుడు శ్రీ జవ్వాది. ఉ రచన: 'పెండింగ్ ఫైలు' రచయిత శ్రీ కె. గంగాధరరావు.

'సమిథ'లో డి. ఆర్. మోహన్, 'మానవుడు'లో యమ్. పూర్ణచంద్రరావు, 'పెండింగ్ ఫైలు'లో కె. వి. కోటయ్య, 'దేవాంగపిల్లలు'లో యం. వి. శేషయ్య కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారు.

ఏకపాత్రాభినయాల్లో డి. రామచంద్రశర్మ, యం. రాఘవేంద్రరావు ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. బహుపాత్రాభినయాల్లో యస్. శేషసాయి, వై. ఏకాంబరం ప్రథమ ద్వితీయ బహుమతుల్ని అందుకున్నారు. —సితారాజు

సినిమా

హృషికేష్ పిక్చర్స్ నిర్మిస్తున్న జానపద చిత్రం యొక్క షూటింగు మరలా వాహిని స్టుడియోలో ప్రారంభించబడిందని తెలిసి వెళ్ళాను. రెండవ ఫ్లోర్‌లో దర్శకుడు ఆమంచర్ల, నటుడు కాంతారావు, హాస్యనటుడు బాలకృష్ణ లోకాభిరామాయణం మాట్లాడడం విని నేను కూడ అందులో పాల్గొన్నాను.

'సాంఘికమా-జానపదమా?'

ఆమంచర్ల, శ్రీ కాంతారావు నిర్మించబోయే చిత్రాల వివరాలను చెప్పమని అడిగారు. దానికి 'ఇంకా యేమీ తేల్చలేదండీ', అన్నారు కాంతారావు. మధ్యలో వున్న నేను అందుకుని 'అదేమిటండీ' గతవారమేగదా మీ పిక్చర్‌ను గూర్చి నాతో చెప్పారు' అన్నాను. 'అదేనయ్యా, సాంఘికమా, జానపదమా అని తేల్చలేదు అంటున్నా' అన్నారు.

'సాంఘికాలలో మంచి పాత్రను చేపట్టి నటించాలని లేదా?' అని ప్రశ్నించాను. 'నాకేమో ఆ ఆశ లేకపోలేదు. కానీ, ఫైటింగ్ హీరో'గా నాపై ప్రేక్షకులు చూపుతున్న అభిమానానికి ఒక ఉదాహరణ చెప్తా వినండి'... అంటూ ఇటీవల తను ఏలూరు వెళ్ళినప్పుడు జరిగిన ఒక సంఘటనను వివరించారు—

* * *

ఏలూరు రైల్వేస్టేషన్‌లో నయితేనేమి, విశాఖపట్నం హార్బరులోనయితేనేమి ప్రేక్షకులు గుంపులు, గుంపులుగా చేరి 'హీపా, హిప్, హుర్రే' 'అగ్గిదొరా! నమస్కారం' అని వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వుంటే నా హృదయం యెంత పొంగి పోయిందనుకున్నారు', అన్నాడు కాంతారావు. 'అందుకే జానపద నాయకుడిగా నా మార్కెట్టు బాగా వుండేంత వరకు సాంఘికాల జోలికి పోదల్చుకోలేదు' అన్నారు.

తాళికట్టిన భార్య ఎవరు?

ప్రముఖ నటుడు శ్రీ జగ్గయ్య మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. ఇదేమి విడ్డూరం అని ఆశ్చర్యపడేరు సుమా! అవును ఇది నిజంగా జనవరి మాసంలో జరిగింది. ముహూర్తం యెప్పుడో తెలుసా? జనవరి 14న సాయంకాలం సరిగ్గా ఆరు గంటల



'సతీ అరుంధతి'లో గీతాంజలి.

నలభై నిమిషాలకు వేద పఠనం మధ్య జగ్గయ్య తాళికట్టారు. భార్య ఎవరో తెలుసా? 'చీకటి లోంచి' అనెడి కావ్య కన్య. ఈ పద్యకావ్యాన్ని వ్రాసినవారు నూతలపాటి గంగాధరంగారు. వీరు రచించిన యీ గ్రంధాన్ని శ్రీ ఆరుద్ర చేతిమీదుగా జగ్గయ్యకు కృతి యివ్వడం, యీ సాహితీ సదస్సుకు విజ్ఞులందరూ విచ్చేయడం, ముఖ్యంగా సంక్రాంతి శుభ సమయంలో యీ పండుగ జరగడం యితని రచనా సౌందర్యానికి నిదర్శనం. ఈ గ్రంథాన్ని గూర్చి పల్వురు ప్రముఖులు ప్రశంసా వాక్కులు పల్కించారు. హీరోహిత పీఠాన్ని అలంకరించిన 'పద్మశ్రీ' నాగయ్య, శ్రీ ముదిగొండ లింగమూర్తి వేదోక్తులను ఉచ్ఛరించి సభను సరస్వతీమయం చేసారు.

'చీకటిలోంచి' గ్రంథంలో నేటి మానవుని దృక్పథం, లేమి, చీకటి లాంటి సమస్యలను ఆత్మవిశ్వాసంతోనూ, దృఢసంకల్పంతోనూ యెలా పరిష్కరించడం అనెడి విషయాన్ని సూక్ష్మంగానూ, సులభంగానూ తన రచనలో చిత్రించినట్లు 'సాహితీ సదస్సు'లో పాల్గొన్న పెద్దలు వ్యక్తపర్చారు.

లావుతగ్గడానికి ఫార్ములా!

'లావు' తగ్గడానికి జయంతి ఏం చేస్తుందో, తెలుసా? ప్రతిరోజూ ఉపయం



'శ్రీరామాంజనేయ'లో శాంభవి,

వ్యాయామం చేస్తుంది. మధ్యాహ్నం భోజనానికి బదులు గోధుమ రవ్వను ఉపాహారంగా చేసికొని తింటుంది. రాత్రుల్లో భోజనమే మానేసింది. గత మాసం రోజులుగ యీ ఫార్ముల్యాను అనుసరించడం వల్ల జయంతి 'లావు సగం పైగా తగ్గింది. ఇంకొన్ని రోజుల్లో అజంతా శిల్ప సుందరిలాగా తయారవుతుంది.

'సబ్జక్టు బాగుంటేనే'

'బొంబాయి, హైద్రాబాదులకే నా టైం సరిపోతుందండీ' అన్నారు ఆదుర్తి సుబ్బారావు యిటీవల మద్రాసులో కలిసినప్పుడు. 'మిలన్' హింది చిత్రం ఆర్థిక విజయాన్ని పురస్కరించుకొని పది హింది చిత్రాలను డైరెక్టు చెయ్యమని పెద్ద నిర్మాతలు చాలా మంది కోరారు. కానీ, సబ్జెక్టు బాగా వుంటేనే అంగీకరిస్తున్నాను. ప్రస్తుతం మూడు హింది చిత్రాలను ఒప్పుకున్నాను. తేనె మనసులు' చిత్రాన్నే 'ముహూర్త్' పేరుతో నిర్మించబడ్తాంది. 'కుమరిపెణ్' చిత్రాన్ని ఆల్మోస్ట్ పూర్తి చేశాను. ఇకపోతే ఎ. ఎ. నాడియావాలా నిర్మించబోయే చిత్రానికి మంచి కథను వెతుకున్నాను', అన్నారు. 'ఇక తెలుగు—చిత్రాల సంగతంటారా, 'సుడిగుండాలు' సెన్సారయింది మలయాళ భాషలో బహుళప్రజాదరణ పొందిన 'అగ్నిపుత్రి చిత్రం హక్కులను కొన్నాను. దీన్ని హిందిలోనూ, తెలుగులోనూ నిర్మించడానికి నిశ్చయించాను బహుశా ఏప్రిల్ నుండి 'అగ్నిపుత్రి' షూటింగు వుంటుంది. నాగేశ్వరరావు నాయకుడు ఆ తర్వాద 'విశాల నేత్రాలు' ప్రారంభించాలి. క్షణం తీరిక వుండడం లేదు. పండుగకని రెండు రోజులు యింటి పట్టున వుందామనుకుంటే ఆ గ్యాప్‌లో అభిమానులు, బంధువులు, పాత్రికేయులు వచ్చిపోవడాలతో సరిపోయింది. ఈ రోజు సాయంకాలం బొంబాయి వెళ్లాలి కాస్త 'షాపింగ్'కు వెళ్లిరావాలి; వస్తారా, మీరు అని అడిగారు. 'నో, సార్ అని టా ... టా' చెప్పి వచ్చేసాను.

'గొడుగు తీసుకుపోవాలంటే సిగ్గు'

'నాకు వానలో తడవడమంటే చెడ్డ యిష్టం' అంది విజయనిర్మల, 'నేను చదువుకునే రోజుల్లో వర్షంలో తడిస్తే, మా అమ్మ నన్ను చీవాట్లు పెట్టేది. అయినా నేను ఖాతరు చేసేదాన్ని కాదు. అదెందుకో గొడుగు తీసుకుపోవాలంటే సిగ్గేసేది' అన్నది జయంతి ఈ తమాషా కాలక్షేపం కల్పనా చిత్రవారి 'అత్తగారు కొత్తకోడలు' చిత్రం షూటింగు విరామ సమయంలో జరిగింది.

* * *

జనవరి 17న వేకువజామున 2గం. 25నిమిషాలకు కల్పనా చిత్ర 'అత్తగారు—కొత్త కోడలు' చిత్రనికి ప్రారంభ పూజ జరుపబడింది. ముహూర్తానికి శ్రీ కామరాజు, ఆనందబాబు, వై. వి రావ్, ఆత్రేయలుగాక చిత్రంలోని నటీనటులందరూ హాజరయ్యారు. శ్రీ ఆత్రేయ 'క్లాప్' కొట్టారు. 'పూర్ణా' శ్రీ కామరాజు స్విచ్ ఆన్ చేసారు. మొదటి



'ఉమ చండి గౌరీ శంకరుల కథ'లో బి. సరోజాదేవి.

షాట్ విజయనిర్మలపై దర్శకులు సంజీవరావు చిత్రించారు

కల్పనా చిత్ర నిర్మిస్తున్న 'అత్తగారు—కొత్త కోడలు' చిత్ర కథను శ్రీ పినిశెట్టి వ్రాసారు. ఆత్రేయ సంభాషణలు రచించారు శ్రీ కె. ఎస్. ప్రసాద్ ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. జి. కె. వెంకటేష్ సంగీత పారధ్యంలో శ్రీ పి బి. శ్రీనివాస్, జానకి, ఎ ఎం. రాజా, ఈశ్వరి పాడిన పాటలు రికార్డు చేశారు.

అత్తగారు తన కోడళ్లను హింసించడం, ఆమె ఆజ్ఞలకు దాసోహం అంటూ యింటి చాకిరీ చెయ్యడం యీ కథ యొక్క సారాంశం. ఈ అత్తగారికి మొండిఘటం లాంటి కోడలు రావడం, 'నీవెంతంటే నేనంత' అని అత్తగారిచేత వంటచాకిరీ చెయ్యించి, ఆమెకు జ్ఞానోదయం తెప్పించడం యీ కథలో మీరు చూడగలరు.

అత్తగారుగా సూర్యకాంతం, సాధుశీలగా జయంతి, మొండి ఘటంగా విజయనిర్మల మొదటిరోజు షూటింగులో పాల్గొన్నారు. ఈ చిత్రంలో హరనాథ్,

సినిమా

కృష్ణ, సత్యనారాయణ, విజయనిర్మల జయంతి, సూర్యకాంతం, రాజ్ బాబు, రమాప్రభ, 'సాక్షి' రంగారావు ప్రధాన భూమికల్ని ధరిస్తున్నట్లు, షూటింగ మేకు పూర్తిచేసుకొని, 'జూన్'లో విడుదల చేయదల్చుకున్నట్లు నిర్మాత బాబూరావు వెల్లడించారు

* *

'కృష్ణావతారం' పౌరాణిక చిత్రాన్ని నిర్మించిన శ్రీ తారకరామా పిక్చర్స్ యీ సారి ఒక చక్కటి యితివృత్తం గల సాంఘిక చిత్రాన్ని నిర్మించ నిర్ణయించినట్లు, రెండు మూడు కథలు తమ వద్ద వున్నట్లు, శ్రీ ఎన్. టి ఆర్. కు ఏ కథ నచ్చుతుందో, వారి యిష్టాను సారంగా, ఆయనిచ్చే కాల్‌షీట్లను బట్టి షూటింగు ప్రారంభిస్తామన్నారు నిర్మాత శ్రీ పుండరీకాక్షయ్య. 'శ్రీకృష్ణావతారం' నిర్మాతలకు ఆశించిన దానికన్నా యెక్కువ లాభాల్ని సంపాదించి పెట్టిందని కూడా వ్యక్తం చేశారు.



'పూలరంగడు'లో విజయనిర్మల.

ఎంతో వైవిధ్యం!

మంజుల సినీ సిండికేట్ నిర్మించిన 'నిలువు దోపిడి', విజయ — సురేష్ కంబైన్స్ నిర్మించే 'పాపకోసం' చిత్రాల్లో కుమారి దేవిక వున్నత నటనను ప్రదర్శించారు 'నిలువుదోపిడి' పాత్రకు 'పాపకోసం' పాత్రకు వేష, భాషల్లోగానీ, ఆహార విహారాల్లోగానీ ఎంతో తేడ వుంది. ఆ పాత్రలకున్న వైశిష్ట్యాన్ని వైవిధ్యాన్ని, తన సహజ నటనా వైదుష్యంతో బాగా పోషించింది. ఈ నిజం 'రషెస్' చూచిన తర్వాత యేర్పడ్డ అభిప్రాయం.

సటిల్ పెర్‌ఫార్మెన్స్

మనకున్న కథానాయికల్లో దేవికకు ఒక ప్రత్యేకస్థానం వుంది. ఉదాత్తమయిన పాత్రలకు 'సటిల్' పెర్ఫార్మెన్స్ యివ్వడంలో దిట్ట. డైలాగులను స్పష్టంగా చెప్పగల ప్రతిభావంతురాలు 'ఓవర్ యాక్టింగ్' అనే పదం యీమె 'నటనా నిఘంటువు'లో లేనేలేదు. కానీ కొంతకాలం క్రింద యీమెను తెలుగు నిర్మాతలు వుచిత రీతిలో ప్రోత్సహించలేదు. పద్మశ్రీ శివాజితో సరితూగ తమిళ చిత్రాల్లో చక్కటి నటిగ గుర్తింపబడ్డ దేవికను యిప్పుడిప్పుడే మన తెలుగువాళ్ళు ఆదరిస్తున్నారు.

సినిమా డైరీ

● ప్రముఖ హాస్యనటి మాలాసిన్హా వివాహం జనవరి 17న జరుగవల్సింది కానీ, యిప్పుడు ఆ శుభకార్యం ఫిబ్రవరి 16కు వాయిదా పడింది.

● "పూపుస్—సొట్టుపీసు" చిత్రంలో ప్రముఖహాస్యనటుడు నాగేష్ 'త్రాగుబోతుగా' నటించాడు. ఈ చిత్రాన్ని వాసువిహానస్ తమిళంలో నిర్మించారు.

● బాబా మూవీస్ నిర్మించే సాంఘిక చిత్రాన్ని శ్రీ కె విశ్వనాథ్ డైరెక్టుచేస్తారు

● విశ్వశాంతి వారి మూడవ చిత్రం "ఇంటిదేవత"కు డిసెంబరు 23వ తేదీన విజయాగార్డెన్ లో ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ కె. వి. మహాదేవన్ సంగీత దర్శకత్వంలో శ్రీమతి పి. లీల పాడిన శ్లోకం ఆహ్వాన రికార్డు చేశారు.

● మధు పిక్చర్స్ నిర్మించే జానపదచిత్రానికి పింగళి కథ, మాటలు వ్రాసారు. శ్రీవిఠలాచార్య దర్శకత్వం వహిస్తారు.

● ప్రముఖ కథారచయిత శ్రీ సదాశివబ్రహ్మం స్వర్గస్థులైనారని తెలుపుటకు విచారిస్తున్నాము.

● మంజులా సినీ సిండికేట్‌వారి "నిలువుదోపిడి" జనవరి 25న విడుదలయింది

● తెలుగువారు "రవీంద్రభారతి"లో ప్రముఖనటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు జనవరి 16న సన్మానం జరిగింది.

● యడవల్లి స్వర్ణ (గాన సహోదరి) కుమార్ సంగీతదర్శకత్వంలో ప్రముఖ నేపథ్యగాయకులు శ్రీ టి. ఎం. సౌందరరాజన్, పి. బి. శ్రీనివాస్‌లతో కలిసిపాడిన రెండు యుగళ గీతాల్ని 'బంధిశాలి' చిత్రానికిగాను సౌండుఇంజనీరు రామనాథన్ గోల్డెన్‌స్టూడియోలో జనవరి 18న రికార్డు చేసారు.

● జనరంజని పిక్చర్స్ నిర్మించే సాంఘికంలో జమున కథానాయికగా నటించేందుకు అంగీకరించారు

● నవజ్యోతి ఫిలింస్ నిర్మించే సాంఘిక చిత్రాన్ని శ్రీవి. రామచంద్రరావు డైరెక్టుచెయ్యగలరని లోగడ ప్రకటించాము. నిర్మాతలు అనివార్య కారణములవల్ల దర్శకుణ్ణి మార్చవలసి వచ్చింది. ఇప్పుడు తాతినేని రామారావు యీ చిత్రానికి దర్శకులు.

పెద్ద బడ్జెట్ చిత్రనిర్మాణం

పద్మశ్రీ పిక్చర్స్ 'వింత కాపురం' షూటింగు జనవరి 16 నుండి 22 వరకు హైదరాబాదు సారధి స్టుడియోలో ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని శ్రీ అబ్బి డైరెక్టు చేస్తున్నారు. శ్రీ సెల్వరాజ కెమెరాను నిర్వహిస్తున్నారు. శ్రీ వేణు సంగీత సారధిగా పనిచేస్తున్నారు. మొదటి షెడ్యూలులో శ్రీ పద్మనాభం, రమాప్రభ, కృష్ణ, కాంచనలు పాల్గొన్నారు. శ్రీ వి. వెంకటేశ్వర్లు నిర్మిస్తున్న యీ వింతయిన చింతలేని హాస్యకథలో కాంచన, కృష్ణ; పద్మనాభం, రేలంగి, సూర్యకాంతం, రమాప్రభ, ప్రభాకరరెడ్డి, జయంతి, నాగభూషణం గాక యింకా చాలమంది ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. శ్రీ పి. పుల్లయ్య పర్యవేక్షణలో యీ చిత్రం శరవేగంతో తయారు కాగలదని, దీని షూటింగు పూర్తి కాగానే శ్రీ నాగేశ్వరరావుతో ఒక పెద్ద బడ్జెట్ 'చిత్రాన్ని నిర్మించదలచినట్లు శ్రీ వెంకటేశ్వర్లు వెల్లడించారు.



'పాపకోసం'లో దేవిక.

భార్యగా మారిన విడాకులు!

కౌముదీ ఫిలింస్ 'భవానీ' తమిళ చిత్రపు హక్కులను కొని 'విడాకులు' పేరుతో తెలుగులో నిర్మించారు గదా! ఇప్పుడు 'విడాకులు' పేరు బాగాలేదని 'భార్య' అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు. ఈ చిత్రంలో కృష్ణకుమారి మరోసారి ప్రేక్షకుల సానుభూతి నందుకునే సాధుస్వభావిగా నటించింది! శ్రీ నాగభూషణం నటనలో 'పావర్టీ'ని, వాణిశ్రీలోని 'గ్రేస్'ని, రాజబాబులోని 'బ్యూటీఫుల్ కామెడీ'ని ప్రేక్షకులయిన మీరే చూచి ఆనందించాల్సిందే. ఇతర ముఖ్య భూమికల్ని రమణారెడ్డి; విజయలలిత ధరించారు. వాణిశ్రీని అదుపులో పెట్టిన యువకుడిగా శోభన్‌బాబు నటించారు. శ్రీ ఎం. ఎస్. రెడ్డి నిర్మించిన మొదటి 'డైరెక్టు టేక్' చిత్రం యిది. అయినా, పరిశ్రమలో మంచి పలుకుబడిని సంపాదించగల్గారంటే, వారి ప్రవర్తనమే కారణమని యిక్కడివారు అభిప్రాయపడుతున్నారు. తమిళచిత్రానికి, తెలుగుచిత్రానికి చాలా వ్యత్యాసం వుంటుంది. దర్శకులు ప్రకాశరావు యీ చిత్రాన్ని జనరంజకంగా చిత్రీకరించారు.

'అంతరాత్మ పురికొల్పింది'

'1967 నాకు లక్కీయస్ట్ యియర్' అన్నాడు విలన్ సత్యనారాయణ. 'ఏమో! విశేషం' అన్నా 'ఏముందీ మీకు తెలియంది, ఎన్. ఏ. టి. సంస్థ నిర్మించిన ఉమ్మడి కుటుంబంలో శ్రీ త్రివిక్రమరావు, రామారావులు నాకు 'సాఫ్ట్' రోల్ నిచ్చి, నాలోని నటనాశక్తిని ప్రేక్షకుల ఆసక్తికి గురిచేసారు. ప్రారంభంలో ఆ వేషాన్ని నాకు యిచ్చినప్పుడు న్యాయం చెయ్యగలనా అనిపించింది. ఆ పాత్రను నేను చాలా బాగా మెప్పించినట్లు అసంఖ్యాక ప్రేక్షకుల వద్దనుండి వుత్తరాలు వచ్చాయండీ' అన్నారు. 'దాని తర్వాత 'కృష్ణావతారం'లో దుర్యోధనుని భూమిక నాకు యిచ్చినప్పుడు మొదట్లో కొన్ని జంకినమాట వాస్తవమే. హేమా, హేమీలు ధరించిన దుర్యోధనుడి పాత్రను నేను నిర్వహించటమా! అని భయపడ్డాను. కానీ, ఎందుకో నా అంత



'బ్రహ్మచారి'లో నాగేశ్వరరావు, జయలలిత,

రాత్మ ఆ పాత్రను పోషించమని పురి కొల్పింది. ప్రతిరోజూ రాత్రి ఒంటిగంట వరకు పుండరీకాక్షయ్యతో దుర్యోధన భూమికా నిర్వహణని గూర్చి చర్చించే వాడ్ని, పిక్చర్ రిలీజు అయింది. దాని 'రిజల్టు' మీకు తెలుసుగా!!' అన్నాడు సత్యనారాయణ.

*   *   *

దుర్యోధనుడి పాత్రను ప్రతిభావంతంగా పోషించిన సత్యనారాయణ యిప్పుడు నిర్మాణంలో వున్న తెలుగు చిత్రాల్లో ముప్పాతిక పైభాగం విలన్‌గా నటిస్తున్నారు. శ్రీ డి. ఎల్. నారాయణద్వారా కథానాయకుడిగా రంగప్రవేశం చేసిన యితడు నేటి మేటి దుష్టనాయకుల్లో ఒకడుగా పరిగణింపబడుతున్నాడు.

*   *   *

సువర్ణా ఫిలింస్‌లో పార్టనరుగా వున్న శ్రీ టి. నరసింహారెడ్డి యిప్పుడు శ్రీ నందమూరి తారక రామారావుతో ఒక సాహసోపేతమయిన జానపదచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూనియర్ సముద్రాల సంభాషణలను వ్రాసారు. శ్రీ కమలాకర కామేశ్వరరావు డైరెక్టుచేసే యీ చిత్రం ఒక తమిళ చిత్రం ఆధారంగా నిర్మింపబడుంతుది. హైద్రాబాదు స్టుడియోలో నిర్మాణ కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నులైవున్న శ్రీ ఎన్. టి. ఆర్. మార్చినుండి కాల్‌షీట్లు యిచ్చేటట్లు వెల్లడించారు. తమిళంలో పద్మశ్రీ శివాజి గణేశన్ ధరించిన పాత్రను తెలుగులో శ్రీ రామారావు ధరిస్తున్నారు.

'ఫక్తు హిందీతార సంభాషణల్లా ఉన్నాయి'

'కుమారి కాంచన హిందీభాషను యింత అనర్గళంగా మాట్లాడుతుందని అనుకోలేదు సుమా!' హింది 'భలే కోడళ్ళు' చిత్రంలో ఆమెకు భర్తగా నటించే రమేష్ వెలిబుచ్చిన అభిప్రాయం యిది 'ఆమె 'డిక్షన్' 'ట్రెమెండస్'గా వుంది ఫక్తు హిందీ తారలాగా ఆమె డైలాగులను అరమరిక లేకుండా 'పర్ఫెక్టు'గా



'నిలువుదోపిడీ'లో దేవిక.

వల్లించడం నాకు ఆశ్చర్యం వేసింది సుమండీ' అన్నారు రమేష్ యిటీవల సెట్టులో కలిసినప్పుడు.

*   *   *

శ్రీమతి సావిత్రిగణేష్ దర్శకత్వంలో మాతా ఫిలింస్ 'చిన్నారి మనసులు' షూటింగు దాదాపు పూర్తయినట్లే. ఈమె చూపిన ద్విగుణీకృతోత్సాహం, చిత్రకథను యీమె మలచినవైనం, సన్నివేశాల కనుగుణ్యమయిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌ను సమర్పించిన పి. లీల ప్రతిభ, జగ్గయ్య, జమున, జానకి, రంగారావు, బేబి రోజారమణిల నటనా కౌశలం



'కాంభోజరాజుకథ'లో వాణిశ్రీ, యల్. విజయలక్ష్మి, రాజశ్రీ.



'తిక్కశంకరయ్య'లో కృష్ణకుమారి.

యీ చిత్రాన్ని విజయవంతం చెయ్యక మానవని పరిశ్రమలోని ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

నిల్వచేసే ఓపిక ఎక్కడ?

రాజనాల షుమారు 200 చిత్రాల్లో వివిధ భూమికల్ని ధరించారు గదా! ఇన్ని పిక్చర్లలో నటించి యింత డబ్బు గడించినా తనకంటూ ఒక యిల్లు కూడ కట్టుకోలేదేనని, యిటీవల సరోజినీ స్ట్రీట్‌లో గల ఆయిన యింటికెళ్ళాను. ఆ యింట్లో అడుగు పెట్టగానే డ్రాయింగ్ రూంలో కూర్చొని వున్న రాజనాలతో 20 మంది దాకా పిచ్చాపాటీ మాట్లాడుతూ వుంటే, వంటింట్లో ఆయన సతీమణి చుట్టూ 30మంది దాకా కాలక్షేపం చేస్తూ వుండడం చూచి ఆశ్చర్యపోయాము.

PHONE 440603

VENUS TUTORIAL COLLEGE

53-A, USMAN ROAD T, NAGAR, MADRAS-17.

ఆంధ్రా మెట్రిక్యులేషన్, మద్రాసు, ఆంధ్రా,

శ్రీ వెంకటేశ్వర పి. యు. సి. తరగతులు

దిగ్విజయముగా జరుగుచున్నవి

ఆంధ్రా మెట్రిక్ (సెప్టెంబరు 1968), } తరగతులు
మద్రాసు పి యు. సి (మార్చి 1968) } ప్రారంభించబడినవి.

లేబరేటరీ వసతులు కలవు. వెంటనే వివరములకు వ్రాయండి

Y. RAMOJI RAO, M.Ed., Principal.

లాభదాయకం, అధునాతనం అయిన చిన్నతరహా
కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగా కాని, సహాయ పరిశ్రమగా కాని లఘు పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు 'అధునాతన కుటీరపరిశ్రమలు' అన్న తెలుగు గ్రంధాన్ని (రెండవ ముద్రణ) చదవాలి లాభదాయకమైన లఘుపరిశ్రమ, ముడిపదార్థాలు దొరుకు చోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా యెన్నో విషయాలు దీనో వున్నాయి. 960 పుటలు. 350 బొమ్మలు, గుడ్డ బైండ్ ప్రతిధర రూ. 15-50, తపాల ఖర్చు రూ 2.00 ఇతర ప్రతులు ఇంగ్లీష్, మరాఠీ రూ. 15-50, హింది రూ 16-00 గుజరాతీ, మళయాళం, తమిళం, కన్నడం రూ 13.

COTTAGE INDUSTRY (AWJ-78) P B 1262 Behind Recruiting office
Near Red Fort Jamuna Road, Delhi-6 Telephone 262835

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులను, వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
చుండూరు	...	గుంటూరు
చిన్నగంజాం	...	,,
చెరుకుపల్లి	...	,,
కొత్తపట్నం	....	,,
కొండపి	...	,,

మేనేజరు.
ఆంధ్రపత్రిక

ఉండబట్టలేక 'ఎవరండీ. వీళ్ళు?' అని ప్రశ్నించాను. 'అంతా మా అతిథులు ప్రతి దినం యిలా 20 తగ్గకుండా నా తరపున వాళ్ళుగానీ, నా భార్య తరపు వాళ్ళు గానీ వస్తూ వుంటారండీ. నా కంటే నా భార్య హస్తం చాలా ధారాళం. ఇంక నాకు నిల్వచేసే ఓపిక ఎక్కడుంది చెప్పండి' అన్నారు రాజనాల. కానీ తనదంతా తినేసి పోతున్నారే అని యెప్పుడూ వాపోయింది లేదు.

'ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్స్ నిర్మించిన

భారత చలనచిత్ర పరిశ్రమ ఎంత పెద్దది?

ఇటీవలే (జనవరి 15) సుప్రసిద్ధ ఆర్థిక దినపత్రిక 'ఎకనామిక్ టయిమ్స్' భారతదేశ చలనచిత్ర పరిశ్రమకి సంబంధించిన లెక్కలు కొన్నిటిని ప్రచురించింది. వాటి సారాంశం ఇంచుమించు ఈ విధంగా ఉంది—(అన్ని లెక్కలూ 1967 కి సంబంధించినవి).

(అ) 1. మొత్తం పెట్టుబడి... 90 కోట్ల రూపాయలు. 2. మొత్తం రాబడి...95 కోట్ల రూపాయలు. 3. ఎగుమతి రాబడి... 01.36 కోట్ల రూపాయలు 4. దిగుమతులు ..5 28 కోట్ల రూ.లు.

రాబడిలో ఎంటర్టెయిన్మెంట్ టాక్స్ 35 కోట్లు. అంటే మిగిలిన 60 కోట్ల రూపాయలు రాబడీ ఒక్క టాటా ఉక్కు కంపెనీలో సగం కూడా లేదన్న మాట! ఇంపీరియల్ టొబాకో, బ్రూక్ బాండ్, బర్మాషెల్, ఇండియన్ అయిరన్ అండ్ స్టీల్. టెల్కో, హిందుస్థాన్ లీవర్ కంపెనీలు కూడ ఒక్కొక్కటీ మొత్తం చలనచిత్ర పరిశ్రమకన్నా అధిక ఆదాయాలు కల కంపెనీలు!! పెట్టుబడి సంఖ్యలు కూడా చిన్నవిగానే ఉంటాయి, సినిమా పరిశ్రమకి...

ఇక ఎగుమతి తీసుకుంటే: మొత్తం దేశపు ఎగుమతులలో ఈ పరిశ్రమ ఎగుమతుల విలువ 1.0 కీ 0.1 కీ మధ్య ఎక్కడో ఉండవచ్చు 1965–66 కి పుగాకు ఎగుమతులు 21.6 కోట్లు, పత్తి వస్త్రాలవి 63.3కోట్లు, టీవి 114.8కోట్లు, తోళ్లవి 28.2 కోట్లు, జనపవి 181.6 కోట్లు ఉన్నాయి.

ఆ) ఇక ఉద్యోగాల లెక్కలు: ఈ పరిశ్రమలో మొత్తం 125,000 మంది ఉన్నారట (దీనికి సంబంధించిన వ్యాపారాలలో — పబ్లిసిటీ, సప్లయిలు వగయిరా — మరొక 10 000మంది ఉన్నారని అంచనా.)

1. ఒక్క జనప పరిశ్రమలోనే 2.5 లక్షలమందికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి.

2 పుగాకు పరిశ్రమ లెక్కలు ఊహకి అందవు!

3. వస్త్రపరిశ్రమలో చేనేతవారి కోటిమంది పోగా మిల్లులలోమాత్రం 8 లక్షలమంది పనిచేస్తున్నారు.

ఇ) ఇదే పట్టికలో ఇచ్చిన లెక్కలని పట్టిచూస్తే చిత్రనిర్మాణంమీద మొత్తం కర్చు సుమారు 25 కోట్లు వినోదపు పన్నుపోగా భారతీయ చిత్రాలమీదమాత్రం 50 కోట్లు ఆదాయం వస్తోందిట. మిగులు 25 కోట్లు అన్నమాట...

తరచు (?) ఎవరో పారిశ్రామిక వేత్త సుంకాలు ఎగ్గొట్టాడని హెచ్చరికలు వినిపిస్తూనే ఉంటాయి. వెంటనే వారికి సంబంధించిన పరిశోధనా సంఘాలు ఏర్పాటు చేస్తూనే ఉంటారు. లేదా చేస్తామంటూ ఉంటారు. చలనచిత్ర పరిశ్రమ విషయంలోమాత్రం ప్రభుత్వం అంత స్ట్రిక్ట్‌గా ఉన్నట్లు తోచదు! బహుశ, ఈ పరిశ్రమ అంత ముఖ్యమయినదికాదని వారి అభిప్రాయమేమో... (ఒవి)



లక్ష్మీనివాసం'లో పద్మనాభం.

'బ్రహ్మచారి' రీ-రికార్డింగ్ పూర్తయి హైదరాబాదులో ప్రింటులు 'రెడీ' అవుతున్నాయండీ' అన్నారు అనుమోలు వెంకట సుబ్బారావు, 'బ్రహ్మచారి'లో నాగేశ్వరరావు పెండ్లంటే భయపడే కళాశాల విద్యార్థిగా అమాయకపు నటనను చాల చక్కగా ప్రదర్శించినట్లు నిర్మాత వెల్లడించారు. 'జయలలిత చేసిన నృత్యాలు నయనానందకరంగా వున్నాయి. ఈ చిత్రంలో తాతినేని చలపతిరావు మంచి పాటలను విన్పించారు. శ్రీ తాతినేని రామారావు దర్శకత్వంలో యీ చిత్రం సర్వాంగ సుందరంగా నిర్మించబడింది. ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదలవుతుంది. ఏప్రిల్ లో మరొక సాంఘిక చిత్రాన్నీ నిర్మిస్తాను' అన్నారు శ్రీ సుబ్బారావు. ఒక తమిళ చిత్రాన్ని కూడ 'ప్రాజెక్టు' చేస్తున్నామన్నారాయన.

—శ్రీనివాస్

పుస్తకాలు

సాక్షి

సినిమా కథ స్క్రిప్టు. ప్రచురణ: యం. శేషాచలం అండ్ కో. సికిందరాబాదు. 183 పుటలు. వెల: రెండు రూపాయలు

'అదికాదయ్యా! సవిత్తల్లి బిడ్డ సేత పనిజేయించిందంటది లోకం' అంటుంది ఒక సందర్భంలో మహాలక్ష్మి.

'పని జేయకపోయినా ఓక్కసత్తు చూశావా — సవిత్తల్లి అసలొక్కపనికూడా సేప్పలేదు అంటది లోకం—'

— ఇది మహాలక్ష్మికి కిష్టయ్య ఇచ్చిన సమాధానం లోకంతీరు తెలిసిన కిష్టయ్యగా, తెలివైన కిష్టయ్యగా ఇక్కడ మనకి అగపడతాడు

కాని, అతను అమాయకుడు అంటుంది లోకం వెర్రోణ్ణిచేసి ఆడిస్తుంది

'సెర్లో ఒక్క సిన్న రాయేస్తే అలపుట్టి సెరువు సివరికంటా పోతుంది. సూడు మావా! మనందరం సెర్లో సిగంటోళ్లం ..... మంచి మనిసిని కొడితే ఊరంతా తగులుద్ది ..... మంచోళ్ళు సెడ్డోళ్ళు అంతా ఒకడిగ వుండరు మావా. మంచీ సెడ్డా కలిస్తేనే మనిసి.' అంటూ కిష్టయ్యని ఓదార్చుతుంది చుక్క.

చుక్క కిష్టయ్యకి చక్కనితోడు

'చిత్తం ... మొత్తం బ్రాకెటేశానండి. మూడూ రెండూ ఏస్తే వచ్చిందండీ రెండూ మూడూ.' అంటాడు పకీరు.

'ఆ ... ఆ నాటపాతిక రూపాయలూ జూదమాడేశావా?' అడుగుతాడు మునసబు

'మీకోసమే గదండీ—' పాతబాకీ కూడా తీర్చేద్దామని— సూద్దారి ......'

— ఇది పకీరు సమాధానం. ఈ సమాధానంతో పకీరు ఎలాంటివాడో తెలుస్తూనే వుంది'

పకీరు ఆ ఊరికి రాక్షసుడిలాంటివాడు. మునసబు కరణాల దగ్గర్నుంచీ ఊరంతా వాడంటే హడలిపోతారు. అతనికో చెల్లెలుంది 'చుక్క.' చుక్కకి కిష్టయ్యమీద మోజు. గవరయ్య మరో మోతుబరి. అతని కూతురు సర్పి. పకీరు సర్పిని పలకరిస్తుంటే, సర్పి పకీరుతో కులకాలనిచూస్తుంది. గవరయ్యకి పకీరుకి ద్వేషం రగిల్చారు గుంటనక్కల్లాంటి మునసబు కరణాలు దానితో పకీరు గవరయ్యని హత్యచేస్తాడు హత్యని చూసినవాళ్లలో కిష్టయ్య ఒక్కడే మిగిలాడు అతడు సాక్షి ఊరి పెద్దలంతా కిష్టయ్యతో కోర్టులో సాక్ష్యం చెప్పిస్తారు. కోర్టువారు పకీరుకి జైలుమాత్రమే వేశారు మరణశిక్ష పడలేదు. పకీరు తిరిగివస్తాడు. వస్తూవస్తూ కిష్టయ్యనే స్మరిస్తాడు అంటే, కిష్టయ్యకి అంత్యకాలం అన్నమాట! 'నన్ను సంపేత్తాడు నాన్నగారోయ్ నన్ను దాచేయండి..... అని మునసబు దగ్గర మొత్తుకుంటాడు కిష్టయ్య' అతను పొమ్మంటే 'నే నెళ్లను బాబుండోయ్' అని భోరుమంటాడు అతని కెవరూ శరణివ్వలేదు. అనవయంగా కూర్చుండిపోతాడు ఒకచోట. పకీరు అతన్ని సమీపించాడు కిష్టయ్యకి ఎప్పుడూ లేని సత్తువ వచ్చింది. ఆత్మరక్షణకోసం అతన్నెదుర్కొన్నాడు విజృంభించాడు అంతను విజయాన్ని సాధించాడు.

'పక్కింటికి నిప్పు అంటుకుంటే తలుపులు మూసుకు కూర్చోగలిగే నరవానరులు', కథ ఇది.

ఇతివృత్తానికి 'హైనూన్' ఆంగ్లచిత్రం ఆధారం. అందులో గారీకూపర్ ప్రధాన పాత్ర ధరించాడు. ఈ కథ ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రచురితమై వుంది

'సాక్షి'గా చలనచిత్రమై ఆంధ్రప్రజల ముందు నడయాడింది.

రచనలో ఒక ప్రాంతీయ వాతావరణాన్ని దర్శింపచెయ్యాలని రచయిత సంకల్పించారు అందుకు సీమను ఎన్నుకున్నారు. (అనుకోవచ్చు?)

పూర్తిగా కోనసీమ పదాలనే ఆ కథ నడిపిందని చెబితే కొంతవరకూ ఒప్పుకోవచ్చునేమో కాని, 'గూటిపలుకు' ఉందంటే మాత్రం పూర్తిగా ఎవరూ ఏకీభవించలేరు!

భాషాభేదాన్ని చూపించడం రచనలో సిద్ధించాడనుకుంటే, చిత్రాన్ని చూసినవారు— ఆ భేదాన్ని నటులు అర్థం చేసుకోలేకపోయారు అని తప్పకుండా భావిస్తారు.

'వద్దా'నికి 'వద్దు' అని వాడడం జరిగింది. పోనీ కొన్ని యిళ్లలో అలా అంటారు అనుకుంటే 'నన్ను సంపేత్తాడు నాన్నగారోయ్ నన్ను దాచే యండి' అని కిష్టయ్యచేత అనిపిస్తారు రచయిత 'దాచేయండి' అనగల్గిన కిష్టయ్య 'సంపేస్తాడు' అని కూడా అనగల్గుతాడు అలాగే 'సంపేస్తాను' 'మట్లో కలిపేస్తాను' లాంటివి. సంపేత్తాను, మట్లో కలిపేత్తాను అంటే అంత యింపుగా వుండదని అల్లా అనిపించి వుంటారు రచయిత.

ఇవన్నీ కథా దృష్టితో చూస్తే చాలా స్వల్పమైన లోపాలు చిత్ర విజయానికి దీనికి సంబంధం లేకపోవచ్చు!

సాక్షిలో ఒక గ్రామ వాతావరణాన్ని, అక్కడి మంచి చెడ్డల్ని కళ్లకు కట్టినట్లు చిత్రించారు రచయిత సంభాషణలని యథాతథంగా పొందుపరచిన సంపూర్తి సినిమా స్క్రిప్టు చిత్రాన్ని చూసిన దానికంటే చక్కని అనుభూతిని కలిగిస్తుంది

చవకలో చదువదగిన సాహిత్యాన్ని అందిస్తున్న యం. శేషాచలం అండ్ కంపెనీ కృషి ప్రశంసనీయం. ఆ బృహత్తర పథకం ఫలాదిరాళ్లలో ఈ పుస్తకం ఒకటి

— సి.త. రాజు

మహీధరోక్తులు

మహీధర నళినీమోహన్‌రావు

శతకరచన పాత సంప్రదాయంబయ్యు
నిన్ను మనసులోన నిలిపి కూర్తు
దీని ప్రజలు మెచ్చ దీవించరా వేము!
హృదయవర్తి యీ మహీధరోక్తి.

ప్రజలకెల్ల శకునఫలము తెల్పెడి బల్లి
ఆత్మ పతనకాల మరయలేదు
తనకె బోధపడని తత్త్వబోధన మేల?
హృదయవర్తి యీ మహీధరోక్తి.



ఆటలు

23వ జాతీయ క్రీడా ప్రదర్శనలు!



[శ్రీ కె. ఎస్. నరసింహన్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హిందూ పత్రికలలో 42 సంవత్సరాలు పని చేశారు. ఆటలని గురించి రాయటం వీరి ప్రత్యేకత. నేటికీ స్పోర్ట్ ఎండ్ పాస్టయిమ్ పత్రికకి రాస్తున్నారు. కాంకరర్ పత్రికకి సహాయ సంపాదకులుగా ఉంటున్నారు. శ్రీ నరసింహన్ మదరాసులో టెన్నిస్ ఆట అభివృద్ధికి మొదట నుంచీ ఎంతో తోడ్పడుతూవచ్చిన వారిలో ఒకరు. 1959 లో దక్షిణభారత చాంపియన్ షిప్ వేటరన్ డబుల్స్ గెలిచిన వారిలో ఒకరు.]

దేశం మొత్తంమీదా పెద్దదయిన ఆటలసంరంభంతో ఆంధ్ర సచిత్ర వారపత్రిక వేలాది పాఠకులతో పరిచయం అవుతున్నందుకు సంతోషంగా ఉంది!

బుధవారం ముగిసిన 'జాతీయ క్రీడలు' నాలుగు దశాబ్దాలుగా క్రీడారంగాన్ని గురించి రాస్తున్న నాకే పెద్ద కార్యక్రమంగా తోచింది. మదరాసు నెహ్రూ స్టేడియం అంతకిముందే ఇంటర్ రయిల్వే, యూనివర్సిటీ చాంపియన్ షిప్‌లతో దద్దరిల్లిపోయింది కాని జాతీయ క్రీడలు వీటికన్నా పెద్ద ప్రదర్శన! ఎన్నో జాతీయ రికార్డులని అతిక్రమించారు. ఒక కొత్త ఆసియా రికార్డు నెలకొల్పారు. ఆడా, మగా తేడాలేకుండా పాల్గొన్నారు యువతీ యువకులు ఈ ఆటలలో. (నాకు మాత్రం కొందరు అబ్బాయిలూ, అమ్మాయిలూ కొంచెం పీలగా కనిపించారు. జాతీయ స్థాయికంటే తక్కువగా ఉన్నారేమో అనుకున్నాను. వారికి పాపం ఇదంతా అతి ప్రయాస...)

ఇప్పటికి 10 సంవత్సరాలుగా ఎలిజబెత్ డావెన్‌పోర్ట్ ఆడవారి ఆటల రాజ్యాన్ని నిర్విఘ్నంగా ఏలుతోంది. ఈసారి మూడు బహుమతులు తీసుకు వెళ్లిపోయింది. డిస్కస్ విసరటంలో కొత్త భారతీయ రికార్డ్‌ని స్థాపించింది. 22 ఏళ్ల ప్రవీణ్ కుమార్ (6 అడుగుల 7 అంగుళాల పొడగరి ఇతను, డిస్కస్ విసరటంలో కొత్త ఆసియా రికార్డ్ సృష్టించాడు!) తోబాటు ఈమె కూడా జాతీయ క్రీడలలో అతి ప్రముఖ వ్యక్తి అయిపోయిందనటం అతిశయోక్తి కాదు.

మయిసూరుకి చెందిన ఇ. పవెల్ 100, 200 మీటర్ల పరుగు పందాలు రెండిటినీ గెలిచాడు.

ఇక ఆడంబరాల సంగతంటారా! సయిదాపేటవద్ద కాగడాల కూటమి, ఆది వయ్. ఎమ్. సి. ఎ. దానితో కలవటం, అందులో ఆటగాడ—మేయర్ సంబందమ్ పాల్గొనటం, అందరూ స్టేడియమ్‌దాకా ఊరేగి వెళ్లటం, ఆటస్థలంలోకి భారత దేశానికి లండన్ ఒలింపియాడ్ (1948) లో ప్రాతినిధ్యం వహించిన ఎరిక్ ప్రభాకర్ స్వాగతం చెప్పి తీసుకుపోవటం, బడిపిల్లల వ్యాయామ ప్రదర్శనలు, సాంప్రదాయ సిద్ధమయిన 'కరగమ్' నృత్యప్రదర్శనలు, ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురయ్ ఊరేగింపు (ఈయనే క్రీడలని ఆవిష్కరించారు) ఇవన్నీ మరపురాని మహోజ్వల దృశ్యాలు!

ప్రవీణ్ కుమార్ సుత్తి విసిరి రెండవ జాతీయ రికార్డు స్థాపించాడు. ఇతను మెక్సికోలో అక్టోబర్‌లో జరగపోయే ఒలింపిక్స్‌లో తప్పకుండా తన పేరునిలపెట్టుకుంటాడు.

పంజాబు క్రిపాల్‌సింగ్ 5000, 10,000 మీటర్ల పరుగు పందాలని గెలిచాడు.

పంజాబ్ అందరికన్నా ఎక్కువ పతకాలని గెలుచుకుంది. తర్వాత మయిసూరు. ఆంధ్రప్రదేశ్‌ది అయిదవస్థానం, మదరాసుది తొమ్మిదవ స్థానం.

మదరాసుకి చెందిన మిస్‌గోమెజ్ ఆడవారి 'ఎత్తుగంతు'తో కొత్త జాతీయ రికార్డు నెలకొల్పింది.

బెంగుళూరులో పోయినవారం ఆసియా టెన్నిస్ పోటీలు జరిగాయి. ఈ మధ్య రష్యా ఈ ఆటలో బాగా పయికి వస్తోంది. ఈ పోటీని అ దేశపు శ్రీ మెట్రూవెలీ గెలిచాడు రుమేనియా దేశపు టిరియాక్‌ని ఫయినల్స్‌లో వోడించాడు

ఆర్. కృష్ణన్ ఇందులో పాల్గొనలేదు. పి. లాల్, జె ముఖర్జీలు మొదటి రవుండ్లలోనే వోడిపోయారు. డబుల్స్ మాత్రం భారతదేశం తరఫున వీరే గెలిచారు.

ఆడవారి కిరీటాన్ని రష్యా వనితే ధరించింది! ఆమె పేరు మిస్ ఇవనోవా.

మదరాసు అంతర్విశ్వవిద్యాలయ ట్రాఫీని పోగొట్టుకుంది (పోయినేడు అది మదరాసుదే) లక్నోతో 3 మాచ్‌లకి 1 చొప్పున వోడిపోయింది. గత సంవత్సరం భూపతి, ఆనంద్ ఆడారు. ఈసారి ఇద్దరూ ఆసియా, అఖిలభారత పోటీలలో పాల్గొని ఈ ఫయినల్స్‌లో ఆడలేదు.

మూడవసారి వరసగా, ఆంధ్రప్రదేశ్ బాల్ బాడ్మింటన్ పోటీ గెలుచుకుంది. రయిల్వేస్‌ని వోడించింది. ఈ పోటీ రాజమండ్రిలో జరిగింది.

బాడ్మింటన్ ఆట ఈ రాష్ట్రం ప్రత్యేకత! ఈసారి తమ రాష్ట్రం పేరు నిలపెట్టారు ఆంధ్ర క్రీడకారులు. -కె.ఎస్. నరసింహన్ ●

కొత్త శీర్షిక ప్రారంభం

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

